www.vishvambhara.com
తెలుగు దినపత్రిక
# విశ్వంభర
అక్షరం సాక్షిగా..
శుక్రవారం
06-12-2024
సంపుటి : 01 | సంచిక : 214 | పేజీలు : 12 | వెల : 5/- తెలంగాణ / ఆంధ్రప్రదేశ్



డా॥ కాచం సత్యనారాయణ
CMD



# అరెస్టులు హైటెన్షన్

బంజారాహిల్స్ పోలీసుల విధులకు ఆటంకం కలిగించారన్న కేసులో గురువారం బీఆర్ఎస్ ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డిని పోలీసులు అరెస్ట్ చేశారు. ప్రభుత్వాధికారి విధులకు ఆటంకం కలిగించడం.. ఉద్దేశపూర్వకంగా నిర్బంధించేందుకు యత్నించాడంటూ పోలీసులు కౌశిక్‌రెడ్డిపై కేసులు నమోదు చేశారు. కౌశిక్ రెడ్డి అరెస్టు సందర్భంగా ఆయన ఇంటిదగ్గర హైడ్రామా నెలకొంది.తీవ్ర ఉద్రిక్తత ఏర్పడింది. ఆయనను పరామర్శించడానికి వెళ్లిన బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావును పోలీసులు అడ్డుకున్నారు. నివాసంలోకి వెల్లడానికి అనుమతించలేదు. దీంతో పోలీసులు, బీఆర్ఎస్ నాయకులకు మధ్య వాగ్వాదం నెలకొన్నది. ఈక్రమంలో అప్పటికే అక్కడ భారీగా మోహరించిన గచ్చిబౌలి పోలీసులు.. కౌశిక్ ఇంట్లోకి వెళ్లేందుకు ప్రయత్నించిన హరీశ్ రావును అదుపులోకి తీసుకుని గచ్చిబౌలి పోలీస్టేషన్‌కు తరలించారు. హరీశ్‌రావును గచ్చిబౌలి పీఎస్‌కు తరలించడంతో బీఆర్ఎస్ నేతలు అక్కడికి క్యూ కట్టారు. నిరంజన్‌రెడ్డి, ఎమ్మెల్సీ కవిత హరీశ్‌రావును పరామర్శించారు. హరీశ్‌రావును విడదల చేయాలని డిమాండ్ చేస్తూ ఆందోళనకు దిగిన పల్లా రాజేశ్వర్‌రెడ్డి, ఒంటేరు ప్రతాప్‌రెడ్డిని అదుపులోకి తీసుకున్న పోలీసులు నార్సింగ్ పీఎస్‌కు తరలించారు. రాత్రి 8 గంటలకు హరీశ్‌రావును విడుదల చేశారు. ఫిర్యాదు చేయడానికి వచ్చిన కౌశిక్‌రెడ్డిని పోలీసులు అరెస్ట్ చేయడం అన్యాయమన్నారు ఎమ్మెల్సీ కవిత. బీఆర్ఎస్ నేతల అరెస్ట్‌ను ఖండించారు ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్. అరెస్టులకు భయపడేదిలేదన్నారాయన. మరోవైపు అరెస్టులకు నిరసనగా రాష్ట్రవ్యాప్తంగా గులాబీ నేతలు ఆందోళనకు దిగారు.

## కౌశిక్ రెడ్డి, హరీశ్ రావుల అరెస్టుకు నిరసనగా రాష్ట్ర వ్యాప్తంగా బీఆర్ఎస్ఆందోళనలు

- ఎమ్మెల్యేలు సహా నేతల అరెస్ట్
- ప్రభుత్వ తప్పులపై ప్రశ్నిస్తే కేసులు.. హామీలపై నిలదీస్తే అరెస్టులు: కేటీఆర్
- ఇది ప్రజాస్వామ్య పాలన కాదు.. రాక్షస పాలన!: హరీశ్‌రావు
- ప్రభుత్వంపై ప్రజలు తిరగబడే రోజు వస్తుంది: ఎమ్మెల్సీ కవిత

**విశ్వంభర, హైదరాబాద్:**

ఫోన్ ట్యాపింగ్ అంశంపై ఫిర్యాదు చేసేందుకు బుధవారం పాడి కౌశిక్‌రెడ్డి బంజారాహిల్స్ పోలీస్‌స్టేషన్‌కు వెళ్లారు. ఫిర్యాదు చేసేందుకు వస్తున్నానని ముందస్తుగా సమాచారం ఇచ్చినా ఏసీపీ వెళ్లిపోయారు. అయితే, ఫిర్యాదును తీసుకోవాలని సీఐని కోరగా.. ఆయన సైతం వెళ్లిపోయేందుకు ప్రయత్నించారు. ఈ క్రమంలో పోలీసులపై తీరుపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. తమ విధులకు ఆటంకం మిగతా3లో...









## నేను తెలంగాణ హ్యాండ్లూమ్ వీరాభిమానిని

- స్వయం ఉపాధి సంఘాలకు కూడా అభిమానినయ్యాను
- భారతదేశమంటే గ్రామాలే.. గ్రామాల్లో మహిళల అభివృద్ధే సమగ్రాభివృద్ధి
- శిల్పారామంలో ఇందిరా మహిళా శక్తి బజార్‌ను ప్రారంభించిన గవర్నర్, సీఎం



2

## పోషకాలతో కూడిన భోజనం వడ్డించాలి

- అస్వస్థతకు గురైన ఘటనల్లో నివేదికను సమర్పించాలలి
- ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజనంపై పిటిషన్..
- హైకోర్టు కీలక ఆదేశాలు..
- తదుపరి విచారణ 6వారాలకు వాయిదా



2

## పీఎస్ఎల్‌వీ-సీ59 ప్రయోగం విజయవంతం

- నిప్పులు చిమ్ముతూ కక్ష్యలోకి ప్రవేశించించిన వాహన నౌక
- శాస్త్రవేత్తల హర్షం
- ప్రోబా-3 ఉప గ్రహాలను విజయవంతంగా నిర్ణీత కక్ష్యలో ప్రవేశపెట్టగలిగాంః ఇస్రోఛైర్మన్ ఎస్. సోమ్‌నాథ్..

2



### సంధ్య థియేటర్ వద్ద తొక్కిసలాట

## 13 ఏళ్ల రేవతి మృతి

- అల్లు అర్జున్‌పై కేసు నమోదు
- బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటాం: డీసీపీ



**విశ్వంభర, హైదరాబాద్:** సంధ్య థియేటర్ ఘటనలో అల్లు అర్జున్‌పై కేసు నమోదు చేసినట్టు సెంట్రల్ జోన్ డీసీపీ అక్షాంశ్ యాదవ్ తెలిపారు. థియేటర్ యాజమాన్యం, సెక్యూరిటీ మేనేజరుపై కూడా కేసు నమోదైందని తెలిపారు. మిగతా2లో...

## అభ్యర్థుల్లో విశ్వాసం పెంచుతా



- మూడున్నరేళ్ల సర్వీస్‌ని వదులుకుని బాధ్యతలు తీసుకుంటున్నా
- జాబ్ నోటిఫికేషన్‌లు ఇవ్వడంతో పాటు భర్తీ ప్రక్రియను వేగంగా, పారదర్శకంగా చేపడతాం
- నూతన టీజీపీఎస్సీ ఛైర్మన్ బుర్రా వెంకటేశం

2

### ఆరు గ్యారంటీలకు బస్సు డ్రైవర్లు, కండక్టర్లు

## బ్రాండ్ అంబాసిడర్లు

- రెండేళ్లలో అందుబాటులోకి 3 వేల ఎలక్ట్రిక్ బస్సులు
- ఆర్టీసీ ఇప్పుడు లాభాల్లో నడుస్తోంది
- మూసీ ప్రక్షాళన జరగాలంటే ప్రజలు సహకరించాలి
- కోర్టు కేసుల చిక్కుముడులు విప్పి 55,143 ఉద్యోగాలు ఇచ్చాం
- హైదరాబాద్ అలా కాకూడదనే స్క్రాప్ పాలసీ తీసుకొచ్చాం: సీఎం రేవంత్‌రెడ్డి




**హైదరాబాద్:** రానున్న రెండేళ్లలో 3 వేల ఎలక్ట్రిక్ బస్సులను అందుబాటులోకి తీసుకొస్తామని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. ప్రజాపాలన విజయోత్సవాల్లో భాగంగా నగరంలోని ఎన్టీఆర్ మార్గ్‌లో నిర్వహించిన సభలో సీఎం ప్రసంగించారు. హైదరాబాద్ నిర్మానుష్యంగా మారకుండా ఉండేందుకే స్క్రాప్ పాలసీ తీసుకొచ్చినట్లు చెప్పారు. అందులో భాగంగానే ఈవీలకు రిజిస్ట్రేషన్, ట్యాక్స్ ఫ్రీ చేశామన్నారు. ఆరు గ్యారంటీలకు బస్సు డ్రైవర్లు, కండక్టర్లు బ్రాండ్ అంబాసిడర్లుగా ఉన్నారని.. నష్టాల్లో ఉన్న ఆర్టీసీ ఇప్పుడు లాభాల్లో నడుస్తోందన్నారు. మూసీ ప్రక్షాళన జరగాలంటే ప్రజలు సహకరించాలని కోరారు. కోర్టు కేసుల చిక్కుముడులు విప్పి 55,143 ఉద్యోగాలు ఇచ్చామని ఈ సందర్భంగా సీఎం వెల్లడించారు.

మరిన్ని తాజా వార్తల కోసం **స్కాన్** చేయండి



## నేటి చికెన్ ధరలు

| | |
|---|---|
| ఫామ్ ధర ₹ 90 | రిటైల్ ₹ 112 |
| స్కిన్ ₹ 162 | స్కిన్ లెస్ ₹ 185 |

## రివెంజ్ కాదు.. పొలిటికల్ ఛేంజ్ చూస్తారు

- ప్రజలకు స్థిరమైన పాలన అందిస్తాం
- సామాజిక, మౌలిక, పారిశ్రామిక రంగాల్లో ఇదే వేగంతో మహారాష్ట్రను అభివృద్ధి పథంలో తీసుకెళ్తాం
- మహా సీఎంగా ఫడ్నవీస్ ప్రమాణ స్వీకారం
- మీడియాతో మాట్లాడిన నూతన ముఖ్యమంత్రి
- కొలువుదీరిన 'మహాయుతి' ప్రభుత్వం

**ముంబయి:** మహారాష్ట్రలో 'మహాయుతి' ప్రభుత్వం కొలువుదీరింది. బీజేపీ అగ్రనేత దేవేంద్ర ఫడ్నవీస్ ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేశారు. శివసేన అధినేత ఏక్‌నాథ్ శిందే , ఎన్సీపీ అగ్రనాయకుడు అజిత్ పవార్ ఉప ముఖ్యమంత్రులుగా ప్రమాణస్వీకారం చేశారు. ఫడణవీస్ ముఖ్యమంత్రిగా ప్రమాణం చేయడం ఇది మూడోసారి. దక్షిణ ముంబయిలోని ఆజాద్ మైదాన్‌లో అట్టహాసంగా మిగతా2లో...



### 'ద్విదేశ' పరిష్కారానికి

## భారత్ మద్దతు

**గాజా విషయంలో భారత్ వైఖరి అదే**

**పార్లమెంట్‌లో జైశంకర్ వివరణ**



**దిల్లీః** గాజా సమస్యకు 'ద్విదేశ' పరిష్కారానికి భారత్ మద్దతు ఇస్తుందని విదేశాంగ మంత్రి జైశంకర్ స్పష్టంచేశారు. ఆయన పార్లమెంట్‌లో నేడు ప్రశ్నోత్తరాల సమయంలో మాట్లాడుతూ ఈవిషయాన్ని వెల్లడించారు. గాజాపై చేసే ఏ తీర్మానంలో అయినా మిగతా2లో...

# పోషకాలతో కూడిన భోజనం వడ్డించాలి

**విశ్వంభర, హైదరాబాద్:** ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజనంపై దాఖలైన పిటిషన్‌పై తెలంగాణ హైకోర్టులో విచారణ జరిగింది. ప్రభుత్వం నిర్దేశించిన విధంగా విద్యార్థులకు పోషకాలతో కూడిన భోజనం వడ్డించాలని ఉన్నత న్యాయస్థానం ఆదేశించింది. భోజనం వికటించి విద్యార్థులు అస్వస్థతకు గురైన ఘటనల్లో నివేదికను సమర్పించాలని స్పష్టం చేసింది. తదుపరి విచారణను 6 వారాలకు వాయిదా వేసింది. భోజనం వికటించిన ఘటనల్లో రెండు కమిటీలు ఏర్పాటు చేసినట్లు రాష్ట్ర ప్రభుత్వం తరపున కోర్టుకు ఏఏజీ తెలిపారు. బాధ్యులైన వాళ్లను ఇప్పటికే సస్పెండ్ చేసినట్లు న్యాయస్థానం దృష్టికి తీసుకువచ్చారు. నాణ్యమైన భోజనం అందించడానికి ఏజెన్సీలకు చెల్లించే డబ్బులను 40 శాతం పెంచినట్లు పేర్కొన్నారు. మరోవైపు పిటిషనర్ తరఫు న్యాయవాది చిక్కుడు ప్రభాకర్ వాదనలు వినిపిస్తూ.. పీఎం పోషణ్ పథకంలో భాగంగా గ్రామ, మండల, జిల్లా, రాష్ట్రస్థాయి కమిటీలుండాలని చెప్పారు. కమిటీల పర్యవేక్షణ సరిగ్గా లేకపోవడం వల్లే ఇలాంటి ఘటనలు చోటు చేసుకుంటున్నాయని పేర్కొన్నారు. కమిటీలు సరిగా పనిచేసేలా ఆదేశాలు జారీ చేయాలన్నారు. దీనికి బదులిస్తూ.. అన్ని కమిటీలు పని చేస్తున్నాయని ఏఏజీ తెలిపారు. దీంతో ఏఏజీ చెప్పిన వివరాలను హైకోర్టు నమోదు చేసింది.

**పురపాలికల్లో గ్రామ పంచాయతీల విలీనానికి మార్గం సుగమం**

గ్రామ పంచాయతీలను పురపాలికల్లో విలీనం చేయడాన్ని సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్లను తెలంగాణ హైకోర్టు కొట్టివేసింది. ప్రభుత్వం తీసుకొచ్చిన ఆర్డినెన్స్ ప్రకారం విలీనం జరిగిందని చెప్పింది. పాలనలో భాగంగా చట్టాలను తీసుకొచ్చే అధికారం అసెంబ్లీకి ఉందని పేర్కొంది. రంగారెడ్డి, మేడ్చల్, సంగారెడ్డి జిల్లాల్లోని 51 గ్రామపంచాయతీలను ఇటీవల పురపాలికల్లో విలీనం చేశారు. పంచాయతీల విలీనాన్ని వ్యతిరేకిస్తూ పలు పిటిషన్లు దాఖలయ్యాయి. వీటిపై విచారణ చేపట్టిన సీజే ధర్మాసనం గురువారం తీర్పు వెలువరించింది. దీంతో పురపాలికల్లో గ్రామ పంచాయతీల విలీనానికి మార్గం సుగమమైంది.

# అభ్యర్థుల్లో విశ్వాసం పెంచుతా

**విశ్వంభర, హైదరాబాద్:** తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ పై పూర్తి స్థాయిలో అభ్యర్థుల్లో తిరిగి విశ్వాసం పెంపొందించేందుకు కృషి చేస్తామని టీజీపీఎస్సీ ఛైర్మన్ బుర్రా వెంకటేశం తెలిపారు. నాంపల్లిలోని కమిషన్ కార్యాలయంలో ఆయన ఛైర్మన్‌గా పదవీ బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా మాట్లాడిన బుర్రా వెంకటేశం.. ఐఏఎస్ తన కల అన్నారు. కష్టపడి పబ్లిక్ సర్వెంట్‌గా మారిన తాను.. నిరుద్యోగ అభ్యర్థుల కోసం మూడున్నరేళ్ల సర్వీస్‌ని వదులుకుని టీజీపీఎస్సీ బాధ్యతలు తీసుకుంటున్నట్టు వివరించారు. ఎప్పటికప్పుడు జాబ్ నోటిఫికేషన్‌లు ఇవ్వడంతో పాటు భర్తీ ప్రక్రియను వేగంగా, పారదర్శకంగా చేపడతామని హామీ ఇచ్చారు. అభ్యర్థులు కమిషన్‌పై నమ్మకంతో పరీక్షలకు హాజరుకావాలని కోరారు.

**పేద కుటుంబం నుంచి ప్రస్థానం..**

జనగామ జిల్లా ఓబుల్ కేశవాపురం గ్రామానికి చెందిన బుర్రా వెంకటేశం నిరుపేద కుటుంబం నుంచి వచ్చారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లోని తొలి గురుకుల పాఠశాల సర్వేల్‌లో చదువుకున్నారు. 1989లో హైదరాబాద్‌లోని అంబేద్కర్ కళాశాల నుంచి బీఏ, 1992లో ఉస్మానియా విశ్వవిద్యాలయం నుంచి ఎల్ఎల్‌బీ పూర్తి చేశారు. 1995లో ఐఏఎస్‌కు ఎంపికై ఆంధ్రప్రదేశ్ కేడర్‌కు వచ్చారు. 2005 నుంచి 2008 వరకు మెదక్ కలెక్టర్‌గా పనిచేశారు. అక్కడ చేసిన సేవలకు అమెరికాకు చెందిన సోషల్ అకౌంటబులిటీ ఇంటర్నేషనల్ అనే సంస్థ నుంచి సోషల్ అకౌంటబులిటీ-8000 ధ్రువపత్రం పొందడం గమనార్హం. అనంతర కాలంలో వివిధ ప్రభుత్వ విభాగాల్లో సేవలు అందించారు. ముగ్గురు ఐఏఎస్‌లతో కూడిన ఏపీ పునర్విభజన కమిటీలో సభ్యుడిగానూ వ్యవహరించారు.

# పీఎస్ఎల్‌వీ-సీ59 ప్రయోగం విజయవంతం..

**విశ్వంభర, శ్రీహరికోట:** శ్రీహరికోటలోని సతీశ్ ధవన్ స్పేస్ సెంటర్ (షార్) నుంచి పీఎస్ఎల్‌వీ-సీ59 వాహక నౌక నింగిలోకి విజయవంతంగా దూసుకెళ్లింది. గురువారం సాయంత్రం 4.04 గంటలకు వాహకనౌక నిప్పులు చిమ్ముతూ కక్ష్యలోకి ప్రవేశించింది. ప్రయోగం విజయవంతం కావడం పట్ల ఇస్రో ఛైర్మన్ ఎస్. సోమ్‌నాథ్.. శాస్త్రవేత్తలకు అభినందనలు తెలిపారు. ప్రోబా-3 ఉప గ్రహాలను విజయవంతంగా నిర్ణీత కక్ష్యలో ప్రవేశపెట్టగలిగామన్నారు. ప్రోబా తదుపరి చేపట్టే ప్రయోగాలకు ఇస్రో ఛైర్మన్ శుభాకాంక్షలు తెలిపారు. ఎన్ఎస్ఐఎల్ భాగస్వామ్యంతో ఈ ప్రయోగం చేపట్టామని పేర్కొన్నారు. పీఎస్ఎల్‌వీకి మరిన్ని అవకాశాలు కల్పించిన ఎన్ఎస్ఐఎల్‌కు ధన్యవాదాలు తెలిపారు. తద్వారా మరిన్ని వైవిధ్యభరితమైన ప్రయోగాలకు వీలు కలుగుతుందన్నారు. డిసెంబరులో స్పేటెక్స్ పేరుతో పీఎస్ఎల్‌వీ-సీ60 ప్రయోగం ఉంటుందని ఇస్రో ఛైర్మన్ తెలిపారు. ఈ ఉపగ్రహంతోనే ఆదిత్య ఎల్-1 సోలార్ మిషన్ కొనసాగుతుందన్నారు. ఐరోపా అంతరిక్ష సంస్థ (ఈఎస్ఏ)కు చెందిన ప్రోబా-3తో పాటు మరికొన్ని చిన్న ఉపగ్రహాలను పీఎస్ఎల్‌వీ-సీ59 రాకెట్ ద్వారా భారత అంతరిక్ష పరిశోధన సంస్థ (ఇస్రో) ప్రయోగించింది. ప్రోబా-3లో రెండు ఉపగ్రహాలు ఉన్నాయి. వీటి బరువు 550 కిలోలు. సూర్యుడి బాహ్య వాతావరణమైన కరోనాపై పరిశోధనలు చేయడం ఈ ప్రాజెక్టు ఉద్దేశం. ఇందుకోసం అవి పరస్పరం సమన్వయంతో ఒక క్రమపద్ధతిలో భూకక్ష్యలో విహరిస్తాయి. ఈ తరహా ప్రయోగాన్ని చేపట్టడం ప్రపంచంలోనే ఇది మొదటిసారని ఈఎస్ఏ తెలిపింది.

# నేను తెలంగాణ హ్యాండ్లూమ్ వీరాభిమానిని

**విశ్వంభర, హైదరాబాద్:** గతంలో తాను తెలంగాణ హ్యాండ్లూమ్‌కి వీరాభిమానినని, ప్రస్తుతం తెలంగాణ స్వయం ఉపాధి సంఘాలకు కూడా అభిమానినయ్యానని గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ అన్నారు. శిల్పారామంలో ఏర్పాటు చేసిన ఇందిరా మహిళా శక్తి బజార్‌ను సీఎం రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కతో కలిసి గవర్నర్ ప్రారంభించారు. భారతదేశమంటే గ్రామాలేనని.. గ్రామాల్లో మహిళల అభివృద్ధే సమగ్రాభివృద్ధి అని గవర్నర్ పేర్కొన్నారు. సీఎం, డిప్యూటీ సీఎం, మంత్రి పొన్నం ప్రభాకర్‌తో కలిసి స్టాళ్లను పరిశీలించారు.రూ.వేలకోట్ల విలువ చేసే శిల్పారామంలో దాదాపు 3.5 ఎకరాల స్థలాన్ని తెలంగాణ మహిళలకు అప్పగించామని, తమ నైపుణ్యాలతో మహిళా శక్తి బజార్‌ని హైదరాబాద్‌కి తలమానికం చేయాలని సీఎం మహిళలకు సూచించారు. అదానీ, అంబానీలే కాదు.. తాము కూడా వ్యాపారవేత్తలుగా ఎదుగుతామని తెలంగాణ మహిళలు నిరూపిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు.మహిళల అభివృద్ధి కోసం ఆర్థిక భారమైనా.. భరించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని ఉపముఖ్యమంత్రి భట్టి స్పష్టం చేశారు.




# రివెంజ్ కాదు.. పొలిటికల్ ఛేంజ్ చూస్తారు

(మొదటి పేజీ తరువాయి)

జరిగిన ఈ కార్యక్రమంలో గవర్నర్ సీపీ రాధాకృష్ణన్ వీరితో ప్రమాణం చేయించారు. ప్రధాని మోదీ, కేంద్ర మంత్రులు అమిత్ షా, రాజ్‌నాథ్ సింగ్, జేపీ నడ్డా, నిర్మలా సీతారామన్, నితిన్ గడ్కరీ, ఆంధ్రప్రదేశ్, మధ్యప్రదేశ్, ఉత్తర్‌ప్రదేశ్, రాజస్థాన్ సీఎంలు చంద్రబాబు నాయుడు, మోహన్ యాదవ్, యోగి ఆదిత్యనాథ్, భజన్‌లాల్ శర్మ సహా ఎన్డీయే పాలిత రాష్ట్రాల నుంచి 19 మంది ముఖ్యమంత్రులు హాజరయ్యారు. ఎన్నికల ఫలితాల తర్వాత మహారాష్ట్ర ముఖ్యమంత్రి ఎవరన్న దానిపై తీవ్ర ప్రతిష్టంభన ఏర్పడింది. పలువురి పేర్లు తెరమీదకు రావడం ఉత్కంఠ రేపింది. ఈ నేపథ్యంలో ముంబయిలో బుధవారం నిర్వహించిన బీజేపీ కోర్‌కమిటీ సమావేశంలో ఫడణవీస్ పేరును ఖరారు చేయడంతో ఉత్కంఠకు తెరపడింది. మిత్ర ధర్మాన్ని పాటిస్తూ భాజపా అధిష్ఠానం శిందే, అజిత్ పవార్‌లకు ఉపముఖ్యమంత్రి బాధ్యతలు అప్పగించింది. అయితే, అజిత్ పవార్ బాధ్యతలపై బుధవారమే ఓ స్పష్టత వచ్చినప్పటికీ.. శిందే డిప్యూటీ సీఎం పదవికి అంగీకరిస్తారా? లేదా అన్న దానిపై చివరి వరకు ప్రతిష్టంభన కొనసాగింది. దీనిపై శివసేన అధికారిక ప్రకటన చేయడంతో ఉత్కంఠకు తెరపడింది.

నవంబర్‌లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో 'మహాయుతి' కూటమి ప్రభంజనం సృష్టించిన సంగతి తెలిసిందే. మొత్తం 288 అసెంబ్లీ స్థానాలకు గానూ... 233 స్థానాల్లో విజయం సాధించింది. ప్రతిపక్ష మహావికాస్ అఘాడీ కూటమి 51 చోట్ల గెలుపొందింది. బీజేపీ 132 స్థానాలను గెలుచుకొని అతిపెద్ద పార్టీగా అవతరించింది. శివసేన (శిందే) 57, ఎన్సీపీ (అజిత్ పవార్) 41 స్థానాల్లో జయకేతనం ఎగురవేశాయి. ఇకపోతే, శివసేన (ఉద్ధవ్) పార్టీ 20 చోట్ల విజయం సాధించగా.. కాంగ్రెస్ 16, ఎన్సీపీ (ఎస్పీ) 10 స్థానాలు గెలుచుకున్నాయి. సమాజ్‌వాదీ పార్టీ 2, జన్ సురాజ్య శక్తి 2, రాష్ట్రీయ యువత స్వాభిమాన్ పార్టీ, రాష్ట్రీయ సమాజ్ పక్ష, ఏఐఎంఐఎం, సీపీఎం, పీడబ్ల్యూపీఐ, ఆర్‌వీఏ చెరో ఒక స్థానం చొప్పున గెలుపొందగా, స్వతంత్ర అభ్యర్థులు రెండు స్థానాల్లో విజయం సాధించారు.

**గందరగోళం సృష్టించిన శిందే**

ముఖ్యమంత్రిగా దేవేంద్ర ఫడ్నవీస్ ప్రమాణం చేసిన తర్వాత.. చీఫ్ సెక్రెటరీ ఆహ్వానం మేరకు శిందే పోడియం వద్దకు చేరుకున్నారు. ప్రమాణాన్ని ప్రారంభిస్తూ గవర్నర్ రాధాకృష్ణన్.. '' ఐ'' అని చెప్పారు.. దానిని కొనసాగించాల్సిన శిందే.. ప్రమాణ పత్రాన్ని పక్కన పెట్టారు. ప్రధాని నరేంద్ర మోదీ, హోం మంత్రి అమిత్ షా, శివసేన వ్యవస్థాపకుడు బాలాసాహెబ్ ఠాక్రే లకు కృతజ్ఞతలు తెలుపుతూ ప్రసంగాన్ని కొనసాగించారు. దీంతో అక్కడున్న వారంతా ఒక్కసారిగా నివ్వెరపోయారు. దాదాపు 40 సెకెన్లపాటు శిందే ప్రసంగించిన తర్వాత.. గవర్నర్ జోక్యం చేసుకొని ఆపాలని చెబుతూ, ప్రమాణపత్రంపై ఉన్నదాన్ని చదవాలని సూచించగా.. ప్రమాణాన్ని కొనసాగించారు.

**సీఎంగా ఫడ్నవీస్..**
**తొలి సంతకం దేనిపైనంటే..?**

సీఎం బాధ్యతలు తీసుకున్న ఫడణవీస్.. తొలి సంతకం ఒక రోగికి ఆర్థిక సాయం అందించే దస్త్రంపై చేశారు. పుణెకు చెందిన చంద్రకాంత్ అనే వ్యక్తి బోన్‌మ్యారో మార్పిడి చికిత్స కోసం ఎదురుచూస్తున్నారు. అందుకు అతడి భార్య సీఎం సహాయ నిధుల నుంచి సహాయం కోసం ఎదురుచూస్తున్నారు. దీంతో బాధితుడికి రూ.ఐదు లక్షల ఆర్థిక సాయం అందించే దస్త్రంపై తొలి సంతకం చేశారు.

**రివెంజ్ కాదు.. పొలిటికల్ ఛేంజ్ చూస్తారు**

రానున్న ఐదేళ్లలో ప్రజలకు స్థిరమైన పాలన అందిస్తామని మహారాష్ట్ర సీఎం దేవేంద్ర ఫడ్నవీస్ అన్నారు. తన సారథ్యంలో కొలువుదీరిన ప్రభుత్వంలో ప్రజలు రాజకీయ మార్పును చూస్తారు తప్ప ప్రతీకారాన్ని కాదన్నారు. సీఎంగా బాధ్యతలు చేపట్టిన అనంతరం ఆయన తొలిసారి మీడియాతో మాట్లాడారు. ఈ ఎన్నికల్లో ప్రజల తీర్పు వారి ఆకాంక్షలు, ప్రేమకు అద్దంపడుతున్నాయన్నారు. సామాజిక, మౌలిక, పారిశ్రామిక రంగాల్లో ఇదే వేగంతో మహారాష్ట్రను అభివృద్ధి పథంలో తీసుకెళ్తామన్నారు.



**9న స్పీకర్ ఎన్నిక**

''డిసెంబర్ 7 నుంచి మూడు రోజుల పాటు ప్రత్యేక అసెంబ్లీ సమావేశాలు నిర్వహిస్తాం. 9న స్పీకర్ ఎన్నిక చేపడతాం. గత రెండున్నరేళ్లలో మహారాష్ట్ర అభివృద్ధి కోసం పనిచేశాం. ఇప్పుడూ అలాగే కృషిచేస్తాం. మా డైరెక్షన్, స్పీడ్ అలాగే ఉంటుంది. మ్యానిఫెస్టోలో ఇచ్చిన మేరకు హామీలు పూర్తి చేస్తాం. ప్రభుత్వ ఏర్పాటులో జాప్యం జరిగిందని నేను భావించడంలేదు. 2004లో కూడా 12 -13 రోజుల పాటు ఆలస్యం జరిగింది. 2009లో తొమ్మిది రోజులు ఆలస్యమైంది.

**ఆ ఇద్దరూ నాతో ఉన్నారు..**

సంకీర్ణ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసినప్పుడు అనేక నిర్ణయాలు తీసుకోవాల్సి ఉంటుందన్న విషయాన్ని అర్థం చేసుకోవాలి. ఇందుకోసం పెద్ద ఎత్తున సంప్రదింపులు జరగాల్సి ఉంటుంది కదా. మంత్రి పదవులను దాదాపు ఖరారు చేశాం. ఇంకా కొంత మిగిలి ఉంది. ఏక్‌నాథ్‌శిందే, అజిత్ పవార్ నాతో ఉన్నారు. క్యాబినెట్ విస్తరణ, శాఖల కేటాయింపుపై మేం చర్చించి నిర్ణయం తీసుకుంటాం. గత ప్రభుత్వంలో మంత్రుల పనితీరు ఆధారంగానే తదుపరి నిర్ణయం తీసుకుంటాం'' అని ఫడ్నవీస్ వివరించారు.

# 'ద్విదేశ' పరిష్కారానికి భారత్ మద్దతు

(మొదటి పేజీ తరువాయి)

ఉగ్రవాదం, హమాస్ బందీల అంశం ప్రస్తావించకపోతే.. అది వాస్తవిక పరిస్థితిని ప్రతిబింబించదు.. సమతౌల్యంగా ఉండదని చెప్పారు. ''భారత్ స్వయంగా ఉగ్రవాద బాధిత దేశం. అలాంటిది మనమే ఉగ్రవాదాన్ని విస్మరించడం, తక్కువగా చూపడం వంటివి మన ప్రయోజనాలకు విరుద్ధం. ఎటువంటి తీర్మానాన్ని అయినా.. అందులో వాడిన పదాలతో సహా పరిపక్వతతో భారత్ చూస్తుంది. ఉగ్రవాదాన్ని, ప్రజలను బంధించడాన్ని న్యూదిల్లీ ఖండిస్తుంది. ఇలాంటి పరిస్థితుల్లో ఏ దేశానికి అయినా ప్రతిస్పందించే హక్కు ఉంటుందని నమ్ముతాము. అదే సమయంలో ఆయా దేశాలు సాధారణ పౌరుల ప్రాణాలను కూడా దృష్టిలో ఉంచుకోవాలి. మానవీయ చట్టాలకు, కాల్పుల విరమణకు, హింస ముగింపునకు భారత్ మద్దతు ఇస్తుంది'' అని విదేశాంగ మంత్రి పేర్కొన్నారు.



ఇక ఇజ్రాయెల్‌లో రక్షణ సహకారంపై ఆయన మాట్లాడుతూ.. దీనికి సంబంధించిన నిర్ణయాలు జాతీయ భద్రతా ప్రయోజనాలను దృష్టిలోపెట్టుకొని తీసుకొంటామన్నారు. ''జాతీయ భద్రతా ప్రయోజనాల విషయంలో ఇజ్రాయెల్‌తో బలమైన బంధం ఉంది. మన భద్రత ప్రమాదంలో పడిన సందర్భాల్లో అండగా నిలిచిన దేశం అది. మనం జాతీయ భద్రతా ప్రయోజనాలను బట్టి ఓ నిర్ణయం తీసుకొంటాం'' అని పేర్కొన్నారు. ఇజ్రాయెల్‌లో యూఎన్‌ఆర్‌ఏడబ్ల్యూ సంస్థను బ్యాన్ చేయడంపై భారత్ వైఖరిని టీఎంసీ నేత సాకేత్ గోపాల్ ప్రశ్నించారు. ఆ సమయంలో వెస్ట్‌బ్యాంక్‌లో అక్రమ సెటిల్మెంట్లపైనా విదేశాంగ మంత్రి స్పందించాలని కోరారు. దీనికి జైశంకర్ సమాధానమిస్తూ ''యూఎన్‌ఆర్‌ఏడబ్ల్యూకు మద్దతు ఇవ్వడంతోపాటు సహకరించాలని భారత్ నిర్ణయించింది. దానికే కట్టుబడి ఉంటాము. తాజాగా ఆ సంస్థకు సాయం కూడా పంపించాము'' అని పేర్కొన్నారు. ఆ సంస్థకు ఏటా ఐదు మిలియన్ డాలర్ల సాయం పంపిస్తున్న విషయాన్ని గుర్తుచేశారు. పాలస్తీనా ప్రజలకు అవసరమైన సాయం భారత్ నుంచి అందుతోందన్నారు. 70 మెట్రిక్ టన్నుల సహాయ సామగ్రి, 16.5 మెట్రిక్ టన్నుల ఔషధాలను పంపించినట్లు చెప్పారు.

# సంధ్య థియేటర్ వద్ద తొక్కిసలాట

(మొదటి పేజీ తరువాయి)

సెక్షన్ 105, 118 బీఎన్ఎస్ యాక్ట్ ప్రకారం పోలీసులు కేసు నమోదు చేశారు. పుష్ప సినిమా ప్రీమియర్ షో సందర్భంగా అల్లు అర్జున్ సంధ్య థియేటర్‌కు వస్తున్న సందర్భంలో భద్రత విషయంలో నిర్లక్ష్యం వహించినందుకు సంధ్య థియేటర్ యాజమాన్యంపై కేసు నమోదు చేశారు. అల్లు అర్జున్ వస్తున్న సమాచారాన్ని పోలీసులకు సరైన సమయంలో చెప్పకుండా బాధ్యతారాహిత్యంగా వ్యవహరించిన అల్లు అర్జున్ టీమ్‌పై కూడా పోలీసులు కేసు నమోదు చేశారు.

**బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటాం: డీసీపీ**

ఈ కేసుకు సంబంధించిన వివరాలను సెంట్రల్ జోన్ డీసీపీ అక్షాంశ్ యాదవ్ వెల్లడించారు. ''బుధవారం రాత్రి 9.40 గంటలకు పుష్ప-2 ప్రీమియర్ షోను ఆర్టీసీ క్రాస్ రోడ్డులోని సంధ్య థియేటర్‌లో ఏర్పాటు చేశారు. దీనికి అధిక సంఖ్యలో అభిమానులు హాజరయ్యారు. అభిమానులతో పాటు సినిమాలో నటించిన కీలక నటులు థియేటర్‌కు వస్తారనే సమాచారం మాకు లేదు. కనీసం థియేటర్ యాజమాన్యం కూడా మాకు సమాచారం ఇవ్వలేదు. సమాచారం ఇవ్వకపోగా.. యాజమాన్యం కూడా ఎలాంటి ముందస్తు జాగ్రత్తలు తీసుకోలేదు. పబ్లిక్‌ను అదుపుచేసేందుకు థియేటర్ ఎంట్రీ, ఎగ్జిట్‌లో ఎలాంటి ప్రైవేటు సెక్యూరిటీని ఏర్పాటు చేయలేదు. రాత్రి 9.40 గంటలకు వ్యక్తిగత భద్రతా సిబ్బందితో సంధ్య థియేటర్ వద్దకు అల్లు అర్జున్ వచ్చారు. ఆ సమయంలో భద్రతా సిబ్బంది ప్రేక్షకులను అదుపుచేసే క్రమంలో నెట్టేయడం ప్రారంభించారు. అప్పటికే థియేటర్ లోపల, బయట ప్రేక్షకులతో కిక్కిరిసిపోయి ఉంది. ఈ క్రమంలో తోపులాట జరిగింది. దిల్‌సుఖ్‌నగర్‌కు చెందిన రేవతి కుటుంబం ఈ తొక్కిసలాటలో కిందపడిపోయారు. అధిక సంఖ్యలో అభిమానులు ఉండటంతో వారికి ఊపిరాడలేదు. వారిని గమనించిన పోలీసు సిబ్బంది వెంటనే బయటకు లాగారు. రేవతి కుమారుడు 13 ఏళ్ల శ్రీతేజకు సీపీఆర్ చేసి దుర్గాబాయి దేశ్‌ముఖ్ ఆసుపత్రికి తరలించారు. అప్పటికే రేవతి మృతి చెందినట్లు ఆసుపత్రి వైద్యులు



తెలిపారు. శ్రీతేజను మరో ఆసుపత్రికి తరలించాలని అక్కడి వైద్యులు సూచించారు. ఈ ఘటనపై బాధితురాలి కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నాం. బాధ్యులైన వారిపై కఠిన చర్యలు తీసుకుంటాం'' అని డీసీపీ తెలిపారు.

# శ్రీశైలం మల్లన్న ఆలయ ఈవోగా బాధ్యతలు స్వీకరించిన శ్రీనివాసరావు

**విశ్వంభర, శ్రీశైలం:** శ్రీశైలం దేవస్థానం కార్యనిర్వహణ అధికారిగా ఎం శ్రీనివాసరావు బాధ్యతలు స్వీకరించారు. ఆలయ ఈవోగా బుధవారం ఆయనను నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో ఆయనను గురువారం ఆలయానికి చేరుకొని.. బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయనకు సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు. ఆ తర్వాత దేవస్థానం అన్నప్రసాదవితరణ విభాగాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. అన్నప్రసాదవితరణ మందిరంలోని భోజనశాలలు, పాకశాల, కూరగాయలు నిల్వచేసే కోల్డ్ స్టోరేజ్ గది, అన్నప్రసాదాల నిల్వను పరిశీలించారు. ఈ సందర్భంగా అన్నప్రసాదాల వితరణలో వండుతున్న రోజువారి వంటలకు సంబంధించిన వివరాలను ఆరా తీశారు. వండిన వంటకాలను సైతం పరిశీలించారు.వంటకాలన్నింటిని రుచికరంగా తయారు చేయాలని పాకశాల సిబ్బందికి సూచించారు. ఈ విషయంలో అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని ఆదేశించారు. భక్తులతో మర్యాదపూర్వకంగా మెదలాలన్నారు. ముఖ్యంగా వంటశాలను, భోజనశాలను, అన్నదాన ప్రాంగణమంతా కూడా ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలని చెప్పారు. అధికారులతో మాట్లాడుతూ అన్నప్రసాద వితరణలో రోజువారీగా ఉపయోగించే కూరగాయలన్నీ తాజాగా ఉండేలా చూడాలన్నారు. అనంతరం పలువురు భక్తులతో మాట్లాడి.. అన్న ప్రసాదం నాణ్యతపై అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు. అలాగే, కమాండ్ కంట్రోల్ సెంటర్‌ను పరిశీలించగా.. క్షేత్రపరిధిలో వివిధ చోట్ల ఏర్పాటు చేసిన సీసీ కెమెరాల వివరాల వివరాలను ఇంజినీరింగ్ విభాగం అధికారులు వివరించారు.



# భారత్-చైనా దౌత్య చర్చలు..

- సరిహద్దుల్లో పరిస్థితిపై సమీక్ష
- భారత విదేశాంగ శాఖ వెల్లడి

**దిల్లీ:** భారత్- చైనా మధ్య దౌత్య సంబంధిత చర్చలు జరిగాయి. దిల్లీ వేదికగా జరిగిన ఈ భేటీలో ఇరు దేశాలకు చెందిన అధికారులు సరిహద్దుల్లో పరిస్థితులను సమీక్షించారు. వాస్తవాధీన రేఖ వెంబడి గస్తీ, బలగాల ఉపసంహరణకు సంబంధించి ఇటీవల కుదుర్చుకున్న ఒప్పందం అమలుపై సానుకూలంగా చర్చలు జరిగాయని భారత విదేశాంగ శాఖ వెల్లడించింది. ఈ దౌత్య చర్చల సందర్భంగా ప్రత్యేక ప్రతినిధుల తదుపరి భేటీకి భారత్, చైనా సంసిద్ధత వ్యక్తం చేశాయని తెలిపింది.2020లో సరిహద్దుల్లో చోటుచేసుకున్న ఘటనల నుంచి పాఠాలు నేర్చుకొని మళ్లీ అలాంటివి పునరావృతం కాకుండా నియంత్రించేలా చర్యలు చేపట్టడంపై చర్చించారు. ద్వైపాక్షిక ఒప్పందాలు, ప్రోటోకాల్‌లకు అనుగుణంగా సమర్థవంతమైన సరిహద్దు నిర్వహణ, శాంతి, ప్రశాంతతపై ఇరు దేశాలు అంగీకారానికి వచ్చాయని తెలిపింది.

# హరీశ్‌రావును అరెస్టు చేయవద్దు..

**పోలీసులకు హైకోర్టు ఆదేశం**



**విశ్వంభర, హైదరాబాద్:** పంజాగుట్ట పోలీస్ స్టేషన్‌లో నమోదైన కేసులో హరీశ్ రావును అరెస్టు చేయవద్దని హైకోర్టు ఆదేశించింది. అరెస్టు మినహా తదుపరి దర్యాప్తు చేపట్టవచ్చని స్పష్టం చేసింది. దర్యాప్తునకు సహకరించాలని హరీశ్‌రావుకు సూచించింది. హరీశ్‌పై ఫిర్యాదు చేసిన కాంగ్రెస్ నేత చక్రధర్‌గౌడ్‌కు నోటీసులు జారీసింది. విచారణను వాయిదావేసింది.కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతున్న హరీశ్ రావును అక్రమ కేసుల్లో ఇరికించేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయి. ఇందులో భాగంగా ఫోన్ ట్యాపింగ్ చేశారంటూ సిద్దిపేట కాంగ్రెస్ ఇన్‌చార్జి చక్రధర్ గౌడ్ ఫిర్యాదు మేరకు పంజాగుట్ట పోలీస్ స్టేషన్‌లో హరీశ్‌రావుపై కేసు నమోదైన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ఎఫ్ఐఆర్‌ను క్వాష్ చేయాలంటూ హైకోర్టులో హరీశ్‌రావు పిటిషన్ దాఖలు చేశారు.పంజాగుట్ట పీఎస్‌లో తనపై తప్పుడు కేసు నమోదు చేశారని అందులో పేర్కొన్నారు. రాజకీయ దురుద్దేశంతో ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా కేసు నమోదు చేశారని ఆయన తెలిపారు. నా ప్రతిష్ఠను దెబ్బతీసేందుకే తప్పుడు కేసులు నమోదు చేస్తున్నారని పేర్కొన్నారు. ఎఫ్ఐఆర్‌పై ముందుకు వెళ్లకుండా స్టే ఇవ్వాలని కోర్టును కోరారు. ఈనేపథ్యంలో హరీశ్ రావును అరెస్టు చేయవద్దని పోలీసులకు హైకోర్టు స్పష్టం చేసింది.

# సింధియాలో ట్యాంకర్ల సిబ్బంది సమ్మె

**విశ్వంభర, విశాఖపట్నం:** సింధియాలో హెచ్‌పీసీఎల్ బ్లాక్ ఆయిల్ టెర్మినల్ వద్ద ట్యాంకర్ల సిబ్బంది సమ్మె నిర్వహించారు. దీని వల్ల ఇంధన రవాణా నిలిచిపోయింది. వివరాల్లోకి వెళ్లగా.. బుధవారం రాత్రి స్థానిక ఏకేసి కాలనీకి చెందిన అయిదుగురు యువకులు ట్యాంకర్ల సిబ్బంది పై దాడి చేశారు. ఈ ఘటనలో డ్రైవర్ రఫీకి గాయాలు అయ్యాయి. దీంతో సమ్మెకు దిగిన ట్యాంకర్ల సిబ్బంది.రవాణా నిలిచిన నేపథ్యంలో పోలీసుల చర్యలు తీసుకున్నారు. ఈ దాడిలో పాల్గొన్న యువకులల్లో ఒకరు ఏ ఆర్ కానిస్టేబుల్ నరేంద్రను పోలీసులు అరెస్టు చేసి సస్పెండ్ చేశారు.





# అరెస్టులు హైటెన్షన్

(మొదటి పేజీ తరువాయి)
కలిగించారంటూ సీఐ రాఘవేంద్ర ఫిర్యాదు మేరకు.. కౌశిక్‌రెడ్డితో పాటు 20 మంది అనుచరులపై కేసులు నమోదు చేశారు.గురువారం కొండాపూర్‌లోని నివాసం వద్దకు పోలీసులు చేరుకొని.. పాడి కౌశిక్‌రెడ్డిని అరెస్టు చేశారు. ఆయనపై బీఎన్ఎస్ దాదాపు పది సెక్షన్ల కింద కేసులు నమోదు చేశారు.

**ఎమ్మెల్యేలు సహా నేతల అరెస్ట్**

మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావును విడుదల చేయాలంటూ బీఆర్ఎస్ నేతలు బంజారాహిల్స్ పోలీస్‌స్టేషన్ ఎదుట ఆందోళన చేశారు. హరీశ్‌రావు అరెస్టు విషయం తెలుసుకున్న నేతలతో పాటు పెద్ద ఎత్తున కార్యకర్తలు గచ్చిబౌలి స్టేషన్‌కు చేరుకున్నారు. వెంటనే హరీశ్‌రావును విడుదల చేయాలంటూ ఆందోళన చేపట్టారు. ముఖ్యమంత్రి రేవంత్‌కు వ్యతిరేకంగా నినదించారు. పోలీసులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. హరీశ్‌రావును ఎందుకు అరెస్ట్ చేశారంటూ ప్రశ్నించారు. బీఆర్ఎస్ నేతల ఆందోళనతో గచ్చిబౌలి పోలీస్‌స్టేషన్ వద్ద పరిస్థితి ఉద్రిక్తంగా మారింది. ఈ క్రమంలో ఠాణా ఎదుట బైఠాయించిన ఎమ్మెల్యేలు పల్లా రాజేశ్వర్‌రెడ్డి, ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డితో పాటు బీఆర్ఎస్ నేతలు ఒంటేరు ప్రతాప్‌రెడ్డి, క్రాంతి కిరణ్‌ను పోలీసులు అరెస్టు చేశారు.కౌశిక్ రెడ్డి ఇంటికి వెళ్లిన మాజీ మంత్రి జగదీశ్ రెడ్డి, ఎమ్మెల్యేలు పల్లా రాజేశ్వర్ రెడ్డి, కొత్త ప్రభాకర్ రెడ్డి, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు, రాకేశ్ రెడ్డి సహా పలువురు బీఆర్ఎస్ నేలతను పోలీసులు అడ్డుకున్నారు. వారిని అరెస్టు చేసి స్టేషన్ తరలించారు. పోలీసులు కౌశిక్‌రెడ్డిని బంజారాహిల్స్ పోలీస్‌స్టేషన్‌కు, హరీశ్‌రావును గచ్చిబౌలి పీఎస్‌కు తరలించారు .

**ప్రభుత్వ తప్పులపై ప్రశ్నిస్తే కేసులు.. హామీలపై నిలదీస్తే అరెస్టులు: కేటీఆర్**

రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వ తప్పులపై ప్రశ్నిస్తే కేసులు పెడుతున్నారని బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ ) విమర్శించారు. ఈమేరకు ఆయన 'ఎక్స్' వేదికగా పోస్టు చేశారు. ''కాంగ్రెస్ పార్టీ హామీలపై నిలదీస్తే అరెస్టులు చేస్తున్నారు. పాలనలో లోపాలను గుర్తు చేసినా, గురుకులాల్లో విద్యార్థుల అవస్థలను పరిశీలించినా.. ప్రభుత్వం లాక్కుంటున్న భూములపై ఎదిరించినా కేసులు పెడుతున్నారు. కూల్చుతున్న ఇళ్లకు అడ్డొచ్చినా.. వ్యవస్థలను దుర్వినియోగం చేస్తున్నారని ఫిర్యాదు చేసినా కేసులు నమోదు చేస్తున్నారు. సూట్‌కేసులు మీకు .. అరెస్టులు మాకు. మాజీ మంత్రులు, మా నాయకులు హరీశ్ రావు , జగదీశ్ రెడ్డితో పాటు ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, నాయకుల అరెస్టు అప్రజాస్వామికం. తక్షణం వారిని విడుదల చేయాలి'' అని కేటీఆర్ డిమాండ్ చేశారు.

**ఇది ప్రజాస్వామ్య పాలన కాదు.. రాక్షస పాలన..!: హరీశ్‌రావు**

ఏడాది పాలన సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వ హామీలపై ప్రశ్నిస్తున్న బీఆర్ఎస్ నేతలను పోలీసులు అరెస్టు చేస్తున్న నేపథ్యంలో సీఎం రేవంత్ రెడ్డిపై మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు నిప్పులు చెరిగారు. ఇది ప్రజాస్వామ్య పాలన కాదు.. రాక్షస పాలన అని ధ్వజమెత్తారు. ఇందిరమ్మ రాజ్యమా..? ఎమర్జెన్సీ పాలనా..? అని నిలదీశారు హరీశ్‌రావు. ఫోన్ ట్యాపింగ్ చేశారంటూ ఫిర్యాదు చేసేందుకు పోలీస్ స్టేషన్‌కు వెళ్తే ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డిపై ఉల్టా కేసు బనాయించారు. ఉదయాన్నే పదుల సంఖ్యలో పోలీసులు ఎమ్మెల్యే ఇంటి మీదకు వచ్చి అక్రమ అరెస్టు చేసే ప్రయత్నం చేశారు. ఈ దుర్మార్గాన్ని ప్రశ్నిస్తే, నాపై, బీఆర్ఎస్ నాయకులపై దుర్మార్గంగా ప్రవర్తించారు. అక్రమ అరెస్టు చేసి పోలీసు స్టేషన్‌కు తరలిస్తున్నారు. అడిగితే అరెస్టులు, ప్రశ్నిస్తే కేసులు, నిలదీస్తే బెదిరింపులు. ప్రజాస్వామ్య పాలన అని డబ్బా కొడుతూ, రాక్షస పాలన కొనసాగిస్తున్నావు. నీ పిట్ట బెదిరింపులకు, అక్రమ కేసులకు భయపడే వాళ్ళం కాదు. తెలంగాణ సమాజమే నీకు బుద్ధి చెబుతుంది అని రేవంత్ రెడ్డిపై హరీశ్‌రావు నిప్పులు చెరిగారు.

**ప్రభుత్వంపై ప్రజలు తిరగబడే రోజు వస్తుంది : ఎమ్మెల్సీ కవిత**

ప్రభుత్వంపై ప్రజలు తిరగబడే రోజు వస్తుందని ఎమ్మెల్సీ కవిత హెచ్చరించారు. ఈ క్రమంలో ఆమె గచ్చిబౌలి స్టేషన్‌కు చేరుకొని బీఆర్ఎస్ నేతలను కలిశారు. అనంతరం ఆమె మీడియాతో మాట్లాడారు. పాడి కౌశిక్ రెడ్డి ఏసీపీకి ఫోన్ చేసి అపాయింట్‌మెంట్ తీసుకొని బంజారాహిల్స్ స్టేషన్‌కు వెళ్లారన్నారు. అక్కడ ఏసీపీ లేకపోవడంతో సీఐని ఫిర్యాదు తీసుకోవాలని పాడి కౌశిక్‌రెడ్డి కోరారన్నారు. సీఐని ప్రశ్నించినందుకు కౌశిక్ రెడ్డిపై కేసులు పెట్టారంటూ మండిపడ్డారు. ఉదయం 10 గంటలకు అరెస్టు చేస్తే ఇప్పటి వరకు రిమాండ్ చేయలేదని ఆరోపించారు.పాడి కౌశిక్ రెడ్డి ఇంటికి వెళ్లినందుకు హరీశ్‌రావు, జగదీశ్‌రెడ్డితో పాటు ఇతర నేతలను అరెస్టు చేశారని ధ్వజమెత్తారు. ఫిర్యాదు తీసుకునే ధైర్యం ప్రభుత్వానికి లేదన్నారు. ప్రజలు ప్రభుత్వంపై తిరగబడే రోజు వస్తుందని.. పాడి కౌశిక్‌రెడ్డిపై కేసులను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ఎమ్మెల్యేలను కోర్టు మూసిన తర్వాత పంపించాలనే జాప్యం చేస్తున్నారని.. ఇందిరమ్మ రాజ్యం కాదని.. పోలీసుల రాజ్యం నడుస్తుందన్నారు. ఇందిరమ్మ రాజ్యం ఎమర్జెన్సీని తలపిస్తుందని.. అక్రమ కేసులను వెనక్కి తీసుకోవాలన్నారు. అరెస్టు చేసిన బీఆర్ఎస్ నాయకులను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

## బంజారాహిల్స్ పీఎస్ ఎదుట మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు ధర్నా

బీఆర్ఎస్ నేతల అక్రమ అరెస్టులను నిరసిస్తూ మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు బంజారాహిల్స్ పోలీస్‌స్టేషన్ ఎదుట బైఠాయించారు. బంజారాహిల్స్ పోలీసులు పాడి కౌశిక్‌రెడ్డిని అరెస్టు చేసిన విషయం తెలిసిందే. స్టేషన్‌లో ఉన్న ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డిని కలిసేందుకు మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావుతోపాటు పలువురు నేతలు పోలీసులు అడ్డుకున్నారు. అయితే, పాడి కౌశిక్‌రెడ్డిని పోలీసులు అక్రమంగా అరెస్టు చేశారని మండిపడ్డారు. అరెస్టుపై ఇప్పటి వరకు ఎలాంటి సమాచారం ఇవ్వడం లేదని.. కోర్టుకు పంపకుండా సమయాన్ని విచారణ పేరుతో వృథా చేస్తూ తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కనీసం ఎమ్మెల్యేను కలువకుండా పోలీసులు అడ్డుకుంటున్నారని మండిపడ్డారు. పాడి కౌశిక్‌రెడ్డిని వెంటనే కోర్టులో హాజరుపరచాలని డిమాండ్ చేశారు.



## హరీశ్‌రావు అరెస్ట్.. సిద్దిపేటలో సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం

సిద్దిపేట : హరీశ్‌రావు అరెస్టును నిరసిస్తూ సిద్దిపేటలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు.. సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. హరీశ్‌రావును వెంటనే విడుదల చేయాలని కార్యకర్తలు డిమాండ్ చేశారు.ఇక కౌశిక్ రెడ్డిని కలిసేందుకు వెళ్లిన హరీశ్‌రావును పోలీసులు అడ్డుకున్నారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు, పోలీసులకు మధ్య తీవ్ర వాగ్వాదం చోటుచేసుకున్నది. హరీశ్ రావును అదుపులోకి తీసుకున్న పోలీసుల బలవంతంగా కారులో ఎక్కించారు. అనంతరం హరీశ్ రావును కౌశిక్ రెడ్డి నివాసం నుంచి గచ్చిబౌలి పోలీస్ స్టేషన్‌కు తరలించారు.



## హరీశ్‌రావు అరెస్ట్ అప్రజాస్వామికం
### ఎమ్మెల్సీ తక్కెళ్లపల్లి రవీందర్‌రావు

సిద్దిపేట ఎమ్మెల్యే, మాజీ మంత్రి హరీశ్‌రావు అరెస్ట్ అప్రజాస్వామికమని ఎమ్మెల్సీ తక్కళ్లపల్లి రవీందర్‌రావు అన్నారు. మహబూబాబాద్‌లో ఆయన మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ విజయోత్సవాలు చేస్తూ బీఆర్ఎస్ నేతలను అరెస్టు చేయడం సిగ్గుచేటన్నారు. తెలంగాణ తల్లి విగ్రహ రూపాన్ని మార్చే ప్రక్రియను మార్చుకోవాలని.. లేకపోతే ఆ తల్లి ప్రతాపం చూస్తావంటూ హెచ్చరించారు. తెలంగాణ తల్లి విగ్రహాన్ని మార్చి రాష్ట్రాన్ని ఆంధ్రకు అమ్ముతావా అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణ చరిత్రను మార్చలేరని.. చరిత్రలో రేవంత్‌రెడ్డిలాంటి పాలకులు ఎందరో మట్టికరిచారన్నారు.తెలంగాణ ప్రజలు కాంగ్రెస్ పాలన చూసి సిగ్గుపడుతున్నారన్నారు. రుణమాఫీ చేయకుండా రైతులను మోసం చేసిన గొప్ప పాలకుడు అంటూ ఎద్దేవా చేశారు. ఒక్క హామీని అయినా నిజాయితీగా అమలు చేశావా? అంటూ రేవంత్‌రెడ్డిని నిలదీశారు. తెలంగాణ ప్రజలు బీఆర్ఎస్ పార్టీకి అండగా ఉన్నారని.. లగచర్ల లాంటి పోరాటాలు ప్రజల తరపున చేసిన ఎంతో చరిత ఉన్న పార్టీ బీఆర్ఎస్ అన్నారు. అరెస్టులు, కేసులు బీఆర్ఎస్‌కు కొత్త కాదన్నారు. అరెస్టు చేసిన బీఆర్ఎస్ నేతలను వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. లేకపోతే రాష్ట్రం అగ్నిగుండం అవుతుందని హెచ్చరించారు. పనికి మాలిన సీఎం వద్దంటూ కాంగ్రెస్ నేతలు అనుకుంటున్నారన్నారు.



# రేవంత్ పాలన ఇందిరాగాంధీ ఎమర్జెన్సీని తలపిస్తోంది

**హరీశ్‌రావు**

**విశ్వంభర, హైదరాబాద్:** సీఎం రేవంత్‌రెడ్డి పాలన ఇందిరాగాంధీ ఎమర్జెన్సీని తలపిస్తోందని మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు విమర్శించారు. రేవంత్‌రెడ్డి మార్పు.. మార్పు అంటున్నారు. నిర్బంధాలు, అక్రమ అరెస్టులు, రాజ్యాంగ ఉల్లంఘనలు తప్ప ఆయన తెచ్చిన మార్పు ఏమీ లేదని మండిపడ్డారు. గచ్చిబౌలి పోలీస్ స్టేషన్ నుంచి విడుదలైన అనంతరం హరీశ్‌రావు మీడియాతో మాట్లాడారు. ''ఏ నిరుద్యోగ యువతకు మాట ఇచ్చారో.. అదే నిరుద్యోగుల వీపులు కమిలిపోయేట్టు అశోక్‌నగర్‌లో కొట్టారు. అర్ధరాత్రి గిరిజనులపై దాడి చేసి జైళ్లలో నిర్బందించారు. రేవంత్ పాలన ఆనాటి ఇందిరమ్మ హయాంలోని ఎమర్జెన్సీని తలపిస్తోంది. పోలీసులతో రాజ్యమేలిన ఏ ప్రభుత్వమూ మనుగడ సాధించలేదు. ఇందిరమ్మ లాంటివాళ్లను కూడా కూకటివేళ్లతో పెకిలించిన దేశం ఈ భారత దేశం. పోలీసులను అడ్డు పెట్టుకొని ప్రశ్నించే గొంతు నొక్కాలని రేవంత్‌రెడ్డి ప్రయత్నిస్తున్నారు. పోలీస్ స్టేషన్లన్నీ కాంగ్రెస్ పార్టీ ఆఫీస్‌లుగా మారిపోయాయి. ఎఫ్ఐఆర్‌లు పోలీస్ స్టేషన్లలో కాకుండా గాంధీభవన్‌లో తయారవుతున్నాయి. ఏ సెక్షన్లు పెట్టాలి.. ఎవరిని అరెస్టు చేయాలో గాంధీభవన్ నుంచి ఆదేశాలిస్తున్నారు.

కాంగ్రెస్ ప్రభుత్వం శాశ్వతం కాదు. పోలీసులు రాజ్యాంగానికి, చట్టానికి లోబడి పనిచేయాలి. కానీ, రేవంత్‌రెడ్డి ఆదేశాలతో పనిచేస్తే భవిష్యత్‌లో ఇబ్బంది పడేది మీరే. ప్రతిపక్షంపై సీఎం పగబట్టినట్టు వ్యవహరిస్తున్నారు. ప్రజాపాలన కాదు.. ఈ రాష్ట్రంలో రాక్షస పాలన కొనసాగుతోంది. రేవంత్ ఏడాది పానలలో ఒక్క మంచి పని చేశారా? రాష్ట్రంలో ఏడో గ్యారంటీగా రాజ్యాంగ ఉల్లంఘనలు జరుగుతున్నాయి'' అని హరీశ్‌రావు ఆరోపించారు.

**పోలీస్‌స్టేషన్‌కు వస్తే.. నీ పాలనలోని కష్టాలు చెప్పుకుంటున్నరు..**



ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పాలనలో పోలీస్‌స్టేషన్‌కు వచ్చినా సిబ్బంది కష్టాలు చెప్పుకుంటున్నారంటూ హరీశ్‌రావు మండిపడ్డారు. ఇక్కడ (పోలీస్‌స్టేషన్‌లో) బాధ కానిస్టేబుల్స్ సహా అందరూ బాధపడుతున్నరు. ఏమంటున్నరు హోంగార్డులు.. నేను అధికారంలోకి వస్తే.. మూడునెలల్లో హోంగార్డులను పర్మినెంటు చేస్తానని అన్నడు.. ఇప్పుడు పట్టించుకోవడం లేదని వాపోతున్నారు. కానిస్టేబుల్స్‌కు రావాల్సిన సరెండ్ లీవ్ డబ్బులు పెండింగ్‌లో ఉన్నయ్. ఒక్కో సరెండర్ లీవ్ అంటే రూ.30వేలు, రూ.40వేలు వస్తే పిల్లల ఫీజులు కట్టుకుంటాం.. ఎవరికి చెప్పుకోవాల్నో అర్థం అవుతలేదు అంటూ బాధపడుతున్నారు. ఇవాళ పోలీసులకు రావాల్సిన ట్రావెలింగ్ అలవెన్స్.. కేసీఆర్ 15రోజులు ఇస్తే.. నువ్వు ఏడురోజులకు తగ్గించినవ్. ఆ టీఏ డబ్బులు ఏడు నెలల నుంచి వస్తలేవు.. కస్తీలు, ఈఐఎంలు కట్టుకోలేకపోతున్నమని పోలీస్ సిబ్బంది బాధపడుతున్నారు' అని తెలిపారు.

**నువ్వు ఎవరిని ఉద్ధరించినవ్..**

'కేసీఆర్ ఉన్నప్పుడు పోలీస్‌స్టేషన్‌కు రూ.75వేలు నెలనెలా ఇచ్చిండు. స్టేషన్ అలవెన్స్ ఇస్తే.. నువ్వు వచ్చాక బంద్ అయ్యింది. కాగితాలు, ప్రింటర్లకు గోస ఉన్నది. సీసీ కెమెరాలు పని చేయకపోతే రిపేర్ చేసే దిక్కులేదని పోలీసులు బాధపడుతున్నరు. నువ్వు ఎవరిని ఉద్ధరించినవ్. పోలీస్‌స్టేషన్‌కు వస్తే.. ప్రతిపక్షాని బాధలు చెప్పుకునే పరిస్థితి వచ్చింది. రైతులకు మద్దతు ధర లేదు. పత్తిని మద్దతుతో కొనే దిక్కులేదు. చెప్పిన బోనస్ రాదు. రైతు రుణమాఫీ లేదు. రైతుబంధు పడకపాయే.. అవ్వాతాతలకు రెండునెలల పెన్షన్ ఎగ్గొడితివి. కష్టాలు తప్ప నీ పాలనలో చేసిందేంది? అసలు ఎప్పుడున్న ఒక్కరోజు శాసనసభలో మమ్మల్ని మాట్లాడనిచ్చినవా? మంచి సూచనలు ఇస్తామంటే.. వినే ఓపిక ఉన్నదా? రేవంత్‌రెడ్డిని అడుగుతున్నా.. ఏడాదిగా ఉపన్యాసాలు ఇచ్చినవ్.. ఏ ఉపన్యాసంలోనైనా కేసీఆర్ పేరు ఎత్తకుండా ఉపన్యాసం ఇచ్చవా? ముఖ్యమంత్రిగా ప్రజలకు గురించి.. పాలసీ గురించి.. అభివృద్ధి గురించి మాట్లాడినవా? నోరు తెరిస్తే పేగులు మెడలేసుకొని తిరుగుతా.. గోటీలు ఆడుతా.. లాగులో తొండలుజొర్రగుడతా.. పిచ్చి బూతులు తప్ప.. ఏనాడన్నా సక్కటి మాట మాట్లాడినవా..? కేసీఆర్ పేరు ఎత్తకుండా ఉపన్యాసం ఇచ్చినవా?' అంటూ తీవ్రంగా స్పందించారు.

## ఉస్మానియా దవాఖానకు బీఆర్ఎస్ ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి తరలింపు..!

విశ్వంభర, హైదరాబాద్: బీఆర్ఎస్ హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డిని పోలీసులు గురువారం రాత్రి ఉస్మానియా దవాఖానకు తరలించారు. అక్కడ వైద్య పరీక్షలు నిర్వహించిన తర్వాత కౌశిక్ రెడ్డిని న్యాయమూర్తి ఎదుట హాజరు పరచనున్నారు.



## హరీశ్‌రావు, కౌశిక్ రెడ్డిని బేషరతుగా విడుదల చేయాలి..

**లంబాడీ హక్కుల పోరాట సమితి డిమాండ్**

**విశ్వంభర, హైదరాబాద్ :** ప్రజా పాలన పేరుమీద నయా రజాకార్ల రాజ్యం మళ్లీ వచ్చిందని.. తెలంగాణ రాష్ట్రంలో రేవంత్ రెడ్డి సర్కార్ చూపిస్తున్న జులుం చూస్తే స్పష్టంగా అర్థం అవుతున్నదని లంబాడీ హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు మూడవత్ రాంబల్ నాయక్ పేర్కొన్నారు. అక్రమంగా అరెస్టు చేసిన బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు హరీశ్‌రావు, పాడి కౌశిక్ రెడ్డిని బేషరతుగా విడుదల చేయాలని రాంబల్ నాయక్ డిమాండ్ చేశారు.మీ దుర్మార్గమైన పాలనను ప్రజలు విశ్వసించడం లేదన్నారు. ఏడాది కాలంగా మీరు చేస్తున్న దోపిడి చూస్తే ప్రజలందరికీ స్పష్టంగా అర్థమైంది.. ఇది రజాకార్ల పాలన కంటే దారుణమైన పాలన అని. ఈ క్రమంలోనే ప్రశ్నించే గొంతులను నొక్కేందుకు యత్నిస్తున్నారు. అక్రమ అరెస్టులతో భయపెట్టాలని చూస్తే.. ఇక్కడ భయపడేవారు ఎవరూ లేరు. రేవంత్ రెడ్డి దుర్మార్గంగా వ్యవహరిస్తున్నారు. హరీశ్‌రావును అరెస్టు చేసి భయపెట్టించాలనుకోవడం.. సీఎం మూర్ఖత్వమే. అక్రమ అరెస్టుల విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం తక్షణమే క్షమాపణ చెప్పి హరీశ్‌రావు, పాడి కౌశిక్ రెడ్డితో పాటు మిగతా బీఆర్ఎస్ నాయకులను వెంటనే విడుదల చేయాలని రాంబల్ నాయక్ డిమాండ్ చేశారు.

## బీఆర్ అంబేద్కర్ జీవితంలోకి తొంగి చూస్తే..

అంబేద్కర్ నాటి కాలానికి(ఎంతో అభివృద్ధి చెందినా నేటికి కూడా) అందరూ వెనుకబడిన వర్గంగా భావించే దళిత కులంలో జన్మించారు, ఈ కారణం వల్ల వారు అంటరానివారిగా పరిగణించబడ్డారు. సామాజిక-ఆర్థిక వివక్షకు గురయ్యారు. అంబేద్కర్ పూర్వీకులు బ్రిటీష్ ఈస్ట్ ఇండియా కంపెనీ సైన్యంలో చాలా కాలం పనిచేశారు. ఈయన తండ్రి మోవ్ కంటోన్మెంట్ వద్ద బ్రిటిష్ ఇండియన్ ఆర్మీలో పనిచేశారు. చదువు నిమిత్తం పాఠశాలకు హాజరైనప్పటికీ, అంబేద్కర్, మరికొందరు కులం కారణంగా ఇతర పిల్లల నుండి వేరు చేయబడ్డారు. అంతే కాకుండా ఉపాధ్యాయులు కూడా దళిత కులమనే కారణంతో ఇలాంటి వారికి చదువు విషయంలోనూ ఇతర తరగతి గది కార్యకలాపాలలోనూ సహకారం అందించలేదు. పైగా వీరిని తరగతి గదిలో కూర్చోనివ్వడానికి అనుమతి నిరాకరించారు. బాల్యమంతా ఇలాంటి పరిస్థితులు మధ్య సాగిన బీఆర్ అంబేద్కర్ భారత రాజ్యాంగానికి ప్రధాన రూపశిల్పి. భారతదేశంలోని వివిధ కులాల అభివృద్ధికి ఆయన అనేక పనులు చేశారు, ప్రధానంగా అంటరానితనాన్ని నిర్మూలించడానికి ప్రయత్నించారు. భారతదేశంలోని నివాసితులందరికీ వారి కులాలతో సంబంధం లేకుండా సరైన వనరులు కల్పించడంలో కృషి చేసారు. ఇలా వెనుకబడిన వారికోసం అంబెడ్కర్ చేసిన కృషి ఫలితంగా ఈయన వర్ధంతి రోజున దేశం మొత్తం ఈయనను గుర్తుచేసుకుంటుంది.



అంబేద్కర్.. సంఘర్షణల నుంచి పుట్టుకొచ్చిన జాతి రత్నం, తరతరాలకు స్ఫూర్తి ప్రదాతగా నిలిచిన బాబా సాహెబ్ రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్. రాజ్యాంగంతో అతి పెద్ద ప్రజాస్వామ్య భారత దేశానికి, ప్రపంచానికి ప్రజాస్వామ్య స్థితి గతులు, విలువలు నేర్పిన దార్శనికుడు డాక్టర్ భీమ్ రావ్ రామ్ జీ అంబేద్కర్, అన్ని వర్గాల వారికి ఆయన ఓ స్ఫూర్తి సంతకం అంతటి విభిన్న కోణాల విశిష్ట వ్యక్తిత్వం మన రాజ్యాంగ నిర్మాతది.భారతదేశ స్థితి గతులను మార్చివేసిన వ్యక్తి అంబేద్కర్. విద్య, ఉద్యోగం, సమానత్వం మొదలైన ప్రతి విషయంలో అంబేద్కర్ ఒక స్ఫూర్తి తేజంగా అందరికీ ఆదర్శనీయుడు. భారత రాజ్యాంగ పితామహుడిగా పిలువబడిన ఈయన సంఘ సంస్కర్తగా దేశానికి, సమాజానికి అతను చేసిన సేవలు వెలకట్టలేనివి. ఈ సేవలకు గానూ 1990లో భారతదేశ అత్యున్నత పురస్కారం అయిన భారతరత్నను కూడా పొందాడు. నేడు అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా ఆయనపై ప్రత్యేక కథనం..

# సంఘర్షణల నుంచి పుట్టుకొచ్చిన జాతి రత్నం

### ప్రతి భారత పౌరునికి అమ్మ జన్మనిస్తే.. అంబేద్కర్ రాజ్యాంగం జీవితాన్నిస్తుంది

### నేడు భారత రాజ్యాంగ నిర్మాత బాబా సాహెబ్ అంబేద్కర్ వర్ధంతి

**ఆధునిక ప్రజాస్వామ్య గ్రంథం రాజ్యాంగం..**

ఆయన రాసిన ఆధునిక ప్రజాస్వామ్య గ్రంథం ఎంత గొప్పదంటే... ఇంత విశాలమైన , విస్తృమైన భారత ఉపఖండం 75 సంవత్సరాల తర్వాత కూడా దాని వల్లే భద్రంగా వుంది. అంబేద్కర్ జీవితం మనకు అందించే ప్రేరణ అనుపమానం ఒక అత్యంత పేద కుటుంబం... అందులో పద్నాలుగురు పిల్లల్లో తానొకరు. పైగా అంటరానితనపు దారుణమైన సంకెళ్లు. అయినా అంబేద్కర్ కలలను ఈ తుఫానులేవీ ... విరిచేయలేకపోయాయి. ఆయన తన గ్రామంలోని దళిత వాడ నుంచి ఏకంగా ప్రపంచ స్థాయి నేతగా దీక్షతో , దక్షతతో ఎగిరాడు... ఎదిగాడు.ఈనాటికీ సమర్ధవంతంగా అమలవుతున్న హిందుకోడ్ , కుటుంబ చట్టం , కార్మిక చట్టాలు వంటివి ఆయన ముందుచూపుకి నిదర్శనాలు, అంబేద్కర్ వల్లే భారతీయ రిజర్వ్ బ్యాంక్ ఏర్పడింది. ఆయన వల్లే దేశంలోని కోట్లాది కార్మికులు క్షేమంగా వుంటున్నారు. ఆయన రూపొందించిన లేబర్ లాసే నేటికి మన సమాజాన్ని నిర్దేశిస్తున్నాయి.

**హక్కుల నేత అంబేద్కర్**

వివక్షాపూరిత సమాజంలో సామాజిక బహిష్కరణకు గురైన జాతిలో పుట్టిన ధ్రువతార డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్. అంటరాని మహర్ కులంలో పుట్టి బాల్యం దశలో అనేక అవమానాలకు ఎదుర్కొన్నాడు. అయినప్పటికీ పట్టుదలతో ఉన్నత చదువులు చదివాడు. బరోడా మహారాజు ఆర్థిక సహాయంతో విదేశాల్లో ఉన్నత విద్యను సైతం అభ్యసించాడు. అనంతరం భారతదేశానికి తిరిగి వచ్చి ఆయన ఆస్థానంలో ఉద్యోగంలో చేరాడు. అక్కడ నౌకర్లు అంబేద్కర్‌ను అస్పృశ్యుడుగా చూడడంతో పెద్ద అవమానంగా భావించాడు. దీంతో సామాజిక వివక్షతపై అలుపెరగని పోరాటం చేశాడు. దళిత జాతులను పీడిస్తున్న అంటరానితనం, కులవివక్షతకు వ్యతిరేకంగా మహారాష్ట్రలోని నాసిక్‌లో చేసిన మహాద్ చెరువు పోరాటం అందరి దృష్టిని ఆకర్షించించింది. ఆలయాల ప్రవేశాలు, పాఠశాలలో చదువు, తాగునీరు బలహీన వర్గాలకు అందాలని పట్టుపట్టాడు. 1927లో సైమన్ కమిషన్ నూతన రాజ్యాంగ సంస్కరణల కోసం భారతదేశాన్ని సందర్శించినప్పుడు కమిషన్‌కు దళిత జాతి సమస్యలను నివేదించాడు. అంబేద్కర్ 'అఖిల భారత దిగువ కులాల సమాఖ్య'ను స్థాపించి వారి ఉన్నతికై పోరాటం చేశాడు. ఇంగ్లాండులో మూడో రౌండ్ టేబుల్ సమావేశంలో పాల్గొని దళిత జాతి సమస్యలను బ్రిటిష్ వారి దృష్టికి తీసుకెళ్లాడు. దళితజాతులు సమాజంలో విస్మరించబడ్డారని గుర్తించి వీరికి ప్రత్యేక నియోజకవర్గాలు ఉండాలని డిమాండ్ చేశాడు. ఆచరణలో అవి సాధ్యం కానప్పటికీ నేటి రిజర్వేషన్ వ్యవస్థకు మూలమైనవి.





**అందుకే రాజ్యాంగంలో హక్కులు..**

1927లో అంబేద్కర్ 'బహిష్కృత భారతీ' అనే పత్రికలో తిలక్ గనక అంటరానివాడిగా పుట్టి ఉంటే 'స్వరాజ్యం నా జన్మ హక్కు' అనేవాడు కాదు, అస్పృశ్యతా నివారణ నా ధ్యేయం, నా జన్మ హక్కు అని నినదించేవాడని రాశాడు. అంటే ఆనాడు భారతీయ సమాజంలో అంబేద్కర్ కులతత్వ వాదులచే ఎంత బాధ అనుభవించాడో తెలుస్తుంది. యువతలో వ్యక్తిగత క్రమశిక్షణ నేర్పిస్తూ అగ్రకుల దాడులను ఎదుర్కొంటూ సమానత్వ సాధనకై 1924లో 'సమతా సైనిక్ దళ్' అనే సంస్థను ఏర్పాటు చేశాడు. 'మూక్ నాయక్' అనే పత్రికను నడిపి దేశ మూలవాసుల చరిత్రను వెలికి తీశాడు. అంబేద్కర్ రాకతో సామాజిక అసమానతలపై దిగువ కులాల పోరాట ఉద్యమాలు ప్రాంతీయ పరిధిని దాటి జాతీయస్థాయి ఉద్యమాలుగా రూపాంతరం చెందాయి. అవి బోధించు, సమీకరించు, పోరాడు అనే నినాదాలతో దళిత జాతిని సంఘటితం చేశాయి. అస్పృశ్యత, అంటరానితనం వంటి సమస్యల పరిష్కారంలో గాంధీతో అంబేద్కర్ విభేదించాడు. అంటరాని కులాలు ఆర్థికంగా, రాజకీయంగా బలపడనిదే వారి సమస్యలకు పరిష్కారం దొరకదని భావించాడు. అందుకే వీరికి రాజ్యాంగంలో ప్రత్యేక హక్కులను ఆపాదించాడు. రాజ్యాంగ రచన కమిటీలో అత్యంత అర్హత కలిగిన వ్యక్తిగా ఆ కమిటీకి అధ్యక్షత వహించాడు. ప్రపంచంలోని చాలా దేశాల రాజ్యాంగాలను అధ్యయనం చేసి మన దేశ పరిస్థితులకు అనుగుణంగా రాజ్యాంగాన్ని రాశాడు. అన్ని వర్గాల ప్రజల ఆకాంక్షలను రాజ్యాంగంలో చేర్చి 'భారత రాజ్యాంగ పిత'గా వెలుగొందాడు. అణచివేయబడిన స్థితిని మార్చడానికి రాజ్యాంగంలో ప్రత్యేక రిజర్వేషన్స్ చేర్చాడు.

**నాకు నచ్చిన వారు పేద ప్రజలు**

అంబేద్కర్ కు 1944లో సెప్టెంబర్ నెలలో ఆంధ్రా పర్యటనకు విచ్చేసారు. పర్యటన సందర్భంగా ఆయన అనకాపల్లి చేరుకున్నారు. అక్కడి వారి అభిమానాన్ని చూసి ముగ్ధులై "ఎవరైనా జాతీయ నాయకులు వస్తే వారికి, జమీందార్లు, నాయకులు స్వాగతం పలుకుతారు కానీ నాకు వచ్చిన వారు పేద ప్రజలు అని ఆనందపరవాసులైనారు.

**ఆయన స్ఫూర్తిని ఆచరణలో పెట్టాలి!**

దేశంలో ఓటు హక్కు ద్వారా రాజకీయ సమానత్వం కోసం కృషి చేసిన ఏకైక వ్యక్తి అంబేద్కర్. నేడు ప్రతి పౌరునికి అమ్మ జన్మనిస్తే అంబేద్కర్ రాసిన రాజ్యాంగం జీవితాన్ని ఇస్తుందనేది కాదనలేని సత్యం. స్వాతంత్ర్యానంతరం నెహ్రూ మంత్రివర్గంలో న్యాయశాఖ మంత్రిగా స్త్రీల ఆస్తి హక్కు కొరకు పోరాడినాడు. ఈ విధంగా ఆయన అన్ని వర్గాల ప్రజల సమస్యలను స్పృశించాడు. జీవిత చరమాంకంలో అంబేద్కర్ 'నా పుట్టుక నా చేతిలో లేదు కానీ, నా చావు నా చేతిలో ఉంద'ని ప్రకటించి హిందూ మతాన్ని వీడి మానవీయ విలువలతో కూడిన బౌద్ధాన్ని స్వీకరించాడు. సామాజిక అసమానతలపై అలుపెరుగని పోరాటం చేసిన ఆయన 1956 డిసెంబర్ 6న తుది శ్వాస విడిచాడు. గౌతమ బుద్ధుని బోధనలకు ప్రభావితమైన అంబేద్కర్.. బౌద్ధుడిగా మారడంతో ఆయన వర్ధంతిని మహాపరినిర్వాణ దివస్‌గా జరుపుకుంటున్నాం.ఆయన వర్ధంతిని ఏటా ' మహాపరినిర్వాణ దివస్'గా పాటిస్తారు. భారతీయ సమాజంలో సామాజిక, ఆర్థిక, రాజకీయ అంతరాలపై లక్ష పేజీల సాహిత్యాన్ని మనకు అందించిన బహుముఖ ప్రజ్ఞాశాలి. ఆయన నిత్య చైతన్యం ప్రతి భారతీయుడికి స్ఫూర్తిదాయకం. అందుకే ఐక్యరాజ్య సమితి 'అంబేద్కర్‌ను ప్రపంచ మేధావిగా గుర్తించి ఆయన జయంతిని 'ప్రపంచ విజ్ఞాన దినోత్సవం'గా ప్రకటించినది. ఇది భారత ప్రజలందరికీ గర్వకారణం. తెలంగాణ రాష్ట్రంలో 125 అడుగుల అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు, సచివాలయానికి ఆయన పేరును పెట్టడం కూడా ఆయన సేవలకు నిదర్శనం. ఈ స్ఫూర్తి దేశవ్యాప్తంగా చాటుతూ ఆయన ఆలోచనలను ఆచరణలో పెట్టాలి. అన్ని వర్గాల ప్రజల అభివృద్ధికి ప్రభుత్వాలు కృషి చేయాలి. అంబేద్కర్ పట్ల సంకుచిత భావజాలాన్ని విడనాడి మానవ హక్కుల నేతగా గుర్తించాలి. ఇదే ఆయనకి ఇచ్చే ఘనమైన నివాళి.

# కవి శ్రామికుని కలంనుంచి జాలువారిన గొప్ప కవితా సంపుటి చైతన్య బావుటా




వట్టిమర్తి చైతన్యానికి ప్రతీక. ఇక్కడ తూర్పు గాలి వీచి అభ్యుదయం ప్రవహించింది కవిత్వం కళలు మొలకెత్తి విప్లవ గానం చేశాయి.ఈనేల మీద సామాజిక చైతన్య శీలి రావిరాల బుచ్చయ్య జన్మించారు.

రావిరాల 12వ ఏటనే కలం పట్టి చిన్న చిన్న కవితలు రాశారు. సాహిత్యంతో పాటు నటనా రంగంలో ఆసక్తి ఉండటంతో వట్టిమర్తి గ్రామంలో వీధి భాగవతం లాంటి సాంస్కృతిక కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొనే వారు. వట్టిమర్తి గ్రామ పరిసర వాతావరణం రావిరాలను అభ్యుదయ దృక్పథం వైపు మళ్ళించింది. 60వ దశకంలో నర్రా రాఘవరెడ్డిని కలవడానికి కాంచనపల్లి చిన్న వెంకట రామారావు తరచుగా వట్టిమర్తికి వస్తుండే వారట. అప్పటికే కౌమారదశకు వస్తున్న రావిరాల బుచ్చయ్య పై చిన్న వెంకట రామారావు ప్రభావం పడింది. తదనంతరం పై చదువుల దృష్ట్యా వరంగల్లు వెళ్లడం, అక్కడి విప్లవ రాజకీయాలు రావిరాల గారిని ఆలోచింపజేసి విప్లవ మార్గంలో పయనింప జేశాయి.

1970 సంవత్సరం ఖమ్మంలో జరిగిన విరసం ఆవిర్భావ సభలకు బుచ్చయ్య ప్రతినిధిగా హాజరయ్యారు. యవ్వనారంభ దశలోనే విప్లవ పంథాలో తను సాహితీ ప్రయాణం కొనసాగించి 1977 సంవత్సరంలో విముక్తి పథంలో.. సంపుటిని వెలువరించారు. కవిత్వమే గాక మరో కోణం వీరిలో ఉంది. అది ఏమిటంటే టీవీ సీరియల్స్ లో నటించాడు. అముద్రిత నవల ' చిందు రామక్క' కూడా రాశాడు . 'ఆర్టీసీ బస్సు ' అనే వీధి నాటకానికి దర్శకుడిగానే కాక నటుడిగా కూడా ఆనాటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా అనేక ప్రదర్శనలు ఇచ్చాడని అర్థమవుతున్నది. రావిరాల సాహిత్య కళా రంగాల్లో బహుముఖీన కృషి చేస్తున్నారు. రావిరాల మార్క్సిస్ట్ దృక్పథం ఉన్న వ్యక్తి. సమాజాన్ని నిరంతరంగా పరిశీలించి అందులోని అపసవ్య ధోరణులను సమాజం ముందుంచి, ఆలోచింపజేసి సామాజిక చైతన్యం కలిగిస్తారు. ఏడున్నర పదుల వయస్సు వచ్చినప్పటికీ రచనా వ్యాసంగం వదలడం లేదు. అది వారిలోని నిబద్ధతకు నిదర్శనం. రావిరాల రాసిన గొప్ప కవితా సంపుటి 'చైతన్య బావుటా. ఈ కవితా సంపుటిలో మొత్తం 76 కవితలున్నాయి. సంపుటి ప్రారంభ కవితల్లో కరోనా వాస్తవ పరిస్థితులను చిత్రించారు. అన్ని కవితలు వస్తు ప్రధానంగా చెప్పారు. ఎక్కువమంది సాహితీ విమర్శకులు కవిత్వంలో వస్తువు, శిల్పం సమానంగా ఉండాలంటారు. అది కూడా నిజమే. కవితలో శిల్పం ఎక్కువైనప్పుడు వస్తువు కన్పించదు. సామాన్య పాఠకులకు అర్థం కావడం కష్టమవుతుంది. నేను ఒకసారి ఒక ప్రముఖ పత్రికలో ఒక కవిత చదివాను. నాకు అస్పష్టంగా అర్థమైంది. ఆరోజు నాతో ఉన్న కొంతమంది కవి మిత్రులను ఈ కవిత మీకేమైనా అర్థమైందా అని అడిగాను. వారు ఆ కవితను చదివి వదిలేశారు. అప్పుడు వాళ్ళ స్థితి నాకు అర్థమైంది. కవిత్వమైనా ఏ సాహిత్య ప్రక్రియ అయినప్పటికీ ప్రజలకు చేరువై చైతన్యవంతం చేయాలి. కవితాప్రయోజనం కూడా అదే ఉండాలి. భారత స్వాతంత్రోద్యమ కాలంలో లేదా నిజాం వ్యతిరేక తెలంగాణ సాయుధ పోరాటంలో వివిధ సాహిత్య ప్రక్రియలు ప్రజలను ఉద్యమం వైపు నడిపించాయి. రావిరాల కవిత్వం కూడా ఈ కోవలోనిదే. కవిత్వం లో శిల్పం కొంతమేరకు మాత్రమే ఉండాలి.

'చైతన్య బావుటా 'కవితా సంపుటిలో కవితలన్నీ సులభశైలిలోనే ఉన్నాయి. కరోనా పై రాసిన మొదటి కవితలో ప్రకృతిని పరిహసించిన / మానవుని మేధస్సుకు పెనుసవాలుగా మారింది అంటాడు. మానవాళి మొత్తం సహజసిద్ధమైన జీవన విధానాన్ని వదిలేసి ప్రకృతికి విరుద్ధంగా జీవించటంవల్ల లక్షల మందిని కరోనా కబళించింది. ఆ సమయంలో పెను సవాల్ గానే ఉంది. ఆ తర్వాత నియంత్రణలోకి వచ్చింది. కొన్ని కవితలు వ్యంగ్యంగా, మూఢవిశ్వాసాలకు వ్యతిరేకంగా శాస్త్రీయ దృక్పథం తో రాశారు. కరోనా గురించి ఇలా అంటాడు. జ్యోతిష్యులు ఏమీ చెప్పడం లేదు/ దేవతలు కిమ్మనకుండా ఎందుకున్నారు?

మసీదులు, గుళ్ళు, గోపురాలు మౌనంగా రోదిస్తున్నాయి ఏమిటి? జ్యోతిష్యులు భవిష్యత్తు గురించి చెప్తారు కదా .. కరోనా ఎప్పుడు నిర్మూలించబడుతుందో ఎందుకు చెప్పలేకపోతున్నారని జ్యోతిష్యులను నిలదీస్తున్నాడు. మనుషులంతా ఇంత ఆపదలో ఉన్నప్పుడు దేవుళ్ళు ఆదుకోవాలి కదా వాళ్ళు మౌనంగా ఎందుకున్నారో అని ప్రశ్నిస్తున్నాడు.

కరోనాకాలంలో ప్రతిది వ్యాపారమయం అయిందని మాస్క్ మొదలు శానిటైజర్ల వరకు. "ఏ విపత్తు వచ్చినా పేదవాడే బలైపోతున్నాడని కవి ఆవేదనతో ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. . రావిరాల గారు సమాజంలో జరుగుతున్న తనకు అనుభవంలోకి వచ్చిన ప్రతి అనుభవాన్ని కవిత్వంగా రాశాడు. రాజకీయ నాయకులు మొదలు అవినీతి అధికారులను ఎవరిని వదలలేదు. అవినీతి గురించి ఒక కవితలో కాళేశ్వరం కాలువలా ప్రవహిస్తుంది అంటాడు. ఇప్పటి పరిస్థితిలో అయితే 'అవినీతి కాళేశ్వరం కాలువలోనే ప్రవహించింది.

కొంతమంది ముఖానికి కపట నవ్వులు పులుముకొని కరచాలనాలు చేస్తారని అంటాడు. సమాజాన్ని నిశితంగా పరిశీలిస్తేనే ఇలాంటి కవితలు వస్తాయి. 'కన్నీళ్లు'అనే కవితలో కవి రైతుల పక్షం వహించి ఇలా అంటాడు.' అన్నదాతలంతా కన్నీళ్లు మింగి / కడుపు నింపుకుంటున్నారు.

పై కవిత పాదం చాలు. కవి కర్షక పక్షపాతి అని అర్థమవుతుంది. జరిగే ప్రతి అన్యాయాన్ని ప్రశ్నిస్తున్నాడు. కష్టజీవికి ముందు వెనకాల ఉన్నవాడే నిజమైన కవి అని శ్రీ శ్రీ అన్నట్లు రావిరాల గారు నిఖార్సుగా ప్రజల వైపే ఉన్నారని 'చైతన్య బావుటా' కవితా సంపుటిలోని కవితలు చదివితే అర్థమవుతుంది. ప్రతిరోజు కవిత రాయనిదే నిద్రపోరని వారు నాకు అర్థమయ్యారు. నిత్యం ఆరోగ్యవంతంగా ఉంటూ ఆరోగ్యకరమైన రచనలు చేయాలని ఆకాంక్షిస్తూ వట్టిమర్తి మట్టిబిడ్డ, నిరంతర కవిశ్రామికునికి విప్లవ జేజేలు.....



-పెరుమాళ్ళ ఆనంద్
కవి, రచయిత
9985389506

## హోండా అమేజ్ 3 జి కారు మార్కెట్‌లోకి విడుదల



**విశ్వంభర, వరంగల్:** ఎంజీఎం సమీపంలోని ప్రముఖ గ్రీన్ హోండా కార్ షోరూమ్ లో బుధవారం సరికొత్త అమేజ్ 3 జీ కారును ముఖ్య అతిథిగా విచ్చేసిన స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వరంగల్ బ్రాంచ్ మేనేజర్ అనిల్ కుమార్ మార్కెట్ లోకి విడుదల చేశారు.ఈ సందర్భంగా కపిల్ మోటార్స్ ఎం.డి.కపిల్ ప్రసాద్ మాట్లాడుతూ అమేజ్ 3 జీ కారులో ఆరు ఎయిర్‌బ్యాగ్‌లు,అడాస్ లెవల్ 2, వెనుక ఏసి వెంట్స్,రిమోట్ ఇంజన్ స్టార్ట్ (కేవలం సివిటి), లేన్ వాచ్ కెమెరా ,ముందు మరియు వెనుక ఆర్మ్ రెస్ట్, వాక్ అవే హెడ్‌లైట్ కంట్రోల్,ఆటోమేటిక్ ఆటోలాక్,4 స్పీకర్లు 2 ట్యూటర్లతో ఫ్యూచర్స్ ఉన్నాయని తెలిపారు. కారు ఎక్స్ షోరూమ్ ధర 7,99,900/ నుండి ప్రారంభం అవుతుందన్నారు.ఈ కార్యక్రమంలో వివేక్,సారంగ్,పరమేశ్వర్,మధుబాబు,రాకేష్,రంజిత్,కావ్య,దినేష్, సుబాష్,చందు,దేవేందర్,నవీన్,నాగరాజు,ప్రశాంత్,శ్రీనివాస్,రాగిణి,గీత తదితరులు పాల్గొన్నారు.

## యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడిగా శేఖర్ గౌడ్ ఎన్నిక



**విశ్వంభర, చింతపల్లి :** యూత్ కాంగ్రెస్ చింతపల్లి మండల అధ్యక్షుడిగా మునుకుంట్ల శేఖర్ గౌడ్ ఎన్నికయ్యారు. ఇటీవల రాష్ట్ర వ్యాప్తంగా ఎన్నికలు నిర్వహించగా బుధవారం అధికారికంగా ఫలితాలు ప్రకటించారు. యూత్ కాంగ్రెస్ ఎన్నిక సహకరించి తన విజయంలో కీలకపాత్ర పోషించిన దేవరకొండ శాసన సభ్యులు నేనావత్ బాలునాయక్ కు మునుకుంట్ల శేఖర్ గౌడ్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ ఎన్నికకు నా వెంటనే అండగా వుండి ఓట్లు వేసిన యూత్ నాయకులు, కార్యకర్తలు, పార్టీ పెద్దలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు మునుకుంట్ల శేఖర్ గౌడ్ మాట్లాడుతూ యువజన కాంగ్రెస్ బలోపేతానికి తనవంతు కృషి చేస్తానని ఆయన తెలిపారు. మండలంలో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేసేందుకు మండల కాంగ్రెస్ పార్టీ పెద్దలు, నాయకులు, కార్యకర్తలతో కలిసి ముందుకు వెళ్తానన్నారు.

### సదరం స్లాట్ ల కోసం
## మీ సేవా సెంటర్ లలో బుక్ చేసుకోవాలి
### జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి మధుసూదన్ రాజు

**విశ్వంభర, మహబూబాబాద్:** డిసెంబర్2024 మాసంలో జరిగే సదరం క్యాంపుల గురించి రేపు అనగా 06.12.2024 నాడు మధ్యాహ్నం 12:00 గంటలకు అన్ని మీ సేవ సెంటర్లలో స్లాట్లు ప్రారంభమగును. కావున సంబంధిత వారు స్లాట్ బుక్ చేసుకొని వారికి వచ్చిన తేదీన సదరం క్యాంపు జరిగే గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్ మహబూబాబాద్ లో హాజరు కాగలరని జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి మధుసూదన్ రాజు ఒక ప్రకటనలో తెలిపారు.

### ఆత్మకూరు(ఎం)మండల
## టీఎస్యూటీఎఫ్ నూతన కమిటీ ఎన్నిక





**విశ్వంభర, ఆత్మకూరు(ఎం) :** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు (ఎం) మండల కేంద్రంలో గురువారం రోజు టీ ఎ స్యూ టి ఎ ఫ్ మండల మహాసభ పిఎస్ గార్డెన్స్లో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా యాదాద్రి భువనగిరి జిల్లా టీఎస్యూటిఎఫ్ కార్యదర్శి దోడ్డి స్వామి హాజరయ్యారు. ఎన్నికల పరిశీలకులుగా జిల్లా కార్యదర్శి కె శ్రీనివాసు హజరైనారు.సమావేశంలో దొడ్డి స్వామి ఉపాధ్యాయులను ఉద్దేశించి మాట్లాడుతూ వృత్తి నిబద్ధతతో అంకితభావంతో పనిచేస్తూ విద్యార్థుల సర్వతో ముఖాభివృద్ధికి పాటుపడాలని సూచించారు. ఈ మండల మహాసభలో పాత కమిటీ రద్దయి నూతన కమిటీని ఎన్నుకున్నారు. మండల అధ్యక్షుడిగా అరూరు ఎల్లయ్య, ప్రధాన కార్యదర్శిగా దొడ్డి రవి , ఉపాధ్యక్షులుగా ఎం యాదమ్మ, ఎ సోమయ్య , కోశాధికారి గడ్డం శ్రీను, కార్యదర్శులుగా స్వామి, వేణు ,భారతి ,సంధ్య,ఆనంద్, కృష్ణ , సృజన ,మరియు వీణ ఎన్నికయ్యారు.జిల్లా మహా సభ ప్రతినిధులుగా కట్ట రమేష్,డి వెంకన్న ఎన్నిక కావడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ మండలశాఖ అధ్యక్ష , కార్యదర్శులు డి వెంకన్న,ఎం కరుణాకర్,మరియు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

### ఎమ్మెల్యే జిఎంఆర్ ఆధ్వర్యంలో
## అయ్యప్ప మహా పడిపూజ

విశ్వంభర, సంగారెడ్డి : పటాన్ చేరులో స్వామియే శరణమయ్యప్ప, శరణమయ్యప్ప అంటూ వేలాదిమంది అయ్యప్ప స్వాముల శరణు ఘోషతో పటాన్ చేరు పట్టణంలోని జిఎంఆర్ కన్వెన్షన్ సెంటర్ మార్మోగింది. ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి ఆధ్వర్యంలో గురువారం పటాన్ చేరు పట్టణంలోని జిఎంఆర్ కన్వెన్షన్ సెంటర్లో అయ్యప్ప స్వామి మహా పడిపూజ ఘనంగానిర్వహించారు. ఆద్యంతం ఆధ్యాత్మికత ఉట్టిపడేలా దేవత మూర్తుల ఉత్సవ విగ్రహాలతో ప్రాంగణం మొత్తం శోభాయమానంగా తీర్చిదిద్దారు.శబరిమలై అయ్యప్ప స్వామి దేవాలయం నుండి వచ్చిన ప్రత్యేక పూజారులు పూజా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఉదయం 8 గంటలకు ప్రారంభమైన పడిపూజ కార్యక్రమాలు మధ్యాహ్నం ఒంటి గంట వరకు నిర్విరామంగా కొనసాగాయి. ఈ కార్యక్రమంలో శాసన మండలి మాజీ చైర్మన్ భూపాల్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే సత్యనారాయణ, వివిధ పార్టీల రాష్ట్ర నాయకులు, అన్ని స్థాయిల ప్రజాప్రతినిధులు, వివిధ పార్టీల నాయకులు, వివిధ శాఖల అధికారులు, భారీ సంఖ్యలో అయ్యప్ప స్వాములు, వేల సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## మానవత్వం చాటుకున్న శ్రీరాంరెడ్డి



**విశ్వంభర, షాబాద్ :** షాబాద్ మండల కేంద్రంలోని తిరుమలాపూర్ గ్రామంలో చాలా రోజులుగా గ్రామస్తులు నీటి కొరతతో బాధపడుతున్నారు. ఇది గమనించిన గ్రామానికి చెందిన తిమ్మన్నోళ్ల శ్రీరాంరెడ్డి ముందుకు వచ్చి మానవత్వంతో గ్రామంలో కొత్త బోర్ మోటర్ గ్రామానికి ఇప్పించారు. అయితే గ్రామపంచాయతీలో నిధుల కొరత ఉండటం వల్ల ఆ సమస్యను గ్రామపంచాయతీ వారు తీర్చలేకపోయారు. తన వంతు సహాయ సహకారాలు గ్రామానికి ఎల్లవేళలా ఉంటాయని ఆయన తెలిపారు. కొత్త మోటార్ ను అందించిన తిమ్మన్నోళ్ల శ్రీరాంరెడ్డి గ్రామస్థులు, ప్రజలు, అధికారులు అభినందించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు బందయ్య, రాజు, సత్తయ్య ,మల్లేష్ ,కృష్ణయ్య, బిక్షపతి ,రాములు, కృష్ణ, శీను, తదితరులు పాల్గొన్నారు.

### తెలంగాణ రాష్ట్రంలో భారీ సినిమాల
# బెన్ ఫిట్ షోలను రద్దు చేయాలి

- బెనిఫిట్ షో ల పేరుతో సెలబ్రిటీలు అభిమానులలోకి వస్తున్నప్పుడు పోలీసులు అనుమతులు ఇవ్వకూడదు
- అల్లు అర్జున్ రావడంతోనే తీవ్ర తొక్కిసలాట..
- చనిపోయిన మహిళ కుటుంబానికి కోటి రూపాయలు ఎక్స్ గ్రేసియా ఇవ్వాలి
- గాయపడిన వారికి మెరుగైన వైద్యం అందించాలి
- సంధ్య థియేటర్ యాజమాన్యాన్ని తక్షణమే అరెస్టు చేయాలని ఎస్ఎఫ్ఐ డీవైఎఫ్ఐ ఆధ్వర్యంలో ఆందోళన
- అరెస్టు చేసి పోలీస్ స్టేషన్‌కు తరలింపు




**విశ్వంభర, హైదరాబాద్:** పుష్ప 2 సినిమా విడుదల సందర్భంగా తెలంగాణ ప్రభుత్వం బెనిఫిట్ షోలను అనుమతించడం , ఈ బెనిఫిట్ షో కు సినిమా నటుడు అల్లు అర్జున్ రావడం అతని కోసం ప్రజలందరు ఒకే సారి గుమిగూడటంతో పోలీస్ లాఠీ చార్జీ చేయడం వల్లన తొక్కిసలాట జరిగి రేవతి అనే మహిళ మృతి చెందింది, శ్రీతేజ్ ఆరోగ్యం విషమంగా ఉందని, శాన్వి అనే పిల్లలు హాస్పటల్ లో చికిత్స పొందుతున్నారని, ఈ కుటుంబానికి ప్రభుత్వం, సినిమా నిర్మాతలు ఒక కోటి రూపాయలు ఎక్స్ గ్రేసియా చెల్లించాలని, సంధ్య థియేటర్ ఎదుట ఎస్ ఎఫ్ ఐ , డి వై ఎఫ్ ఐ రాష్ట్ర కమిటీ ల ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించటం జరిగింది.

ఈ సందర్భంగా ఎస్ ఎఫ్ ఐ రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు ఆర్. ఎల్. మూర్తి, టి. నాగరాజు, డి వై ఎఫ్ ఐ రాష్ట్ర కార్యదర్శి ఆనగంటి వెంకటేష్ మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం భారీ సినిమాలకు బెనిఫిట్ షోలకు అనుమతి ఇవ్వడం, ధరలు పెంచుకోవడానికి అనుమతులు ఇవ్వడం వలన వినోదానికి బదులు విషాదాలు నిండుతున్నాయని తెలంగాణలో ఎలాంటి సినిమాలకు బెనిఫిట్ షోలకు అనుమతులు ఇవ్వకుండా చట్టం తేవాలని డిమాండ్ చేశారు. తొక్కిసలాటలో చనిపోయిన రేవతి అనే మహిళ కుటుంబాన్ని ప్రభుత్వం, సినిమా నిర్మాతలు ఆదుకోవాలని, వారి పిల్లలు కూడా చావు బ్రతుకుల పోరాటాన్ని కొనసాగిస్తున్నారని, వారి కోసం మెరుగైన వైద్యాన్ని అందించాలని, చనిపోయిన మహిళా కోసం ఒక కోటి రూపాయలు ఎక్స్ గ్రేషియా అందించాలని అన్నారు.

## ఆరోగ్య తెలంగాణ లక్ష్యంగా పనిచేస్తున్న ముఖ్యమంత్రి
### గ్రామీణ క్రీడలకు అధిక ప్రాధాన్యత కల్పిస్తున్న ప్రభుత్వం
### మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళి నాయక్



**విశ్వంభర, మహబూబాబాద్ :** ప్రజా పాలన ప్రజా విజయోత్సవాలలో భాగంగా ముఖ్యమంత్రి క్రీడ కప్ 5 కే రన్ ను మహబూబాబాద్ పట్టణంలో తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధికార ప్రతినిధి, ప్రజా పాలన ప్రజా విజయోత్సవాల జిల్లా ఇన్చార్జ్,బండి సుధాకర్ గౌడ్ ఆధ్వర్యంలో గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మహబూబాబాద్ శాసనసభ్యులు డాక్టర్ భూక్య మురళి నాయక్, హాజరై జెండా ఊపి ప్రారంభించి 5కే రన్ లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఆరోగ్యంగా ఉండాలి అంటే అందరూ వ్యాయామం, వాకింగ్, రన్నింగ్, యోగ, చేయాలని, అందులో భాగంగానే రాష్ట్రవ్యాప్తంగా గ్రామీణ క్రీడలకు క్రీడాకారులకు సంస్కృతికి సాంప్రదాయాలకు అధిక ప్రాధాన్యత కల్పిస్తూ ఉన్నారనీ చెప్పారు. బండి సుధాకర్ గౌడ్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి ఆశయాలకు అనుగుణంగా కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందని, ప్రతి ఒక్కరూ బాగుండాలి అనే ఉద్దేశంతో అనేక సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను ప్రభుత్వం ముఖ్యమంత్రి చేపడుతుందని అన్నారు. గ్రామీణ పట్టణ ప్రాంత యువతి, యువకులు ఉన్నత చదువులతోపాటు క్రీడలపై ఆసక్తి కనబరచాలన్నారు. ఈ 5 కే రన్ లో పాల్గొన్న ప్రతి ఒక్కరికి ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## ప్రభుత్వ పనితీరును ప్రశ్నిస్తే అక్రమ అరెస్టులా..?
### మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్



**విశ్వంభర, షాద్ నగర్:** కాంగ్రెస్ పార్టీ అధికారంలోకొచ్చి ఏడాది పూర్తయిన ప్రజా సంక్షేమంపై దృష్టి పెట్టకుండా, పోలీస్ వ్యవస్థను అడ్డుగా పెట్టుకుని అక్రమ అరెస్టులకు పాల్పడుతూ, ప్రభుత్వ పనితీరును ప్రశ్నిస్తే అక్రమ కేసులు బనాయిస్తూ బెదిరింపులకు దిగుతున్నారని మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ తీవ్రస్థాయిలో మండిపడ్డారు. ఎలాంటి ఆధారాలు లేకుండా, కాంగ్రెస్ పార్టీకి చెందిన వ్యక్తి, మాజీ మంత్రి హరీష్ రావు పై ఫిర్యాదు చేస్తే కేసులను బనాయిస్తూ అరెస్టు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని, ప్రజాస్వామ్య వ్యవస్థలో ప్రజల పక్షాన పని చేయవలసిన బాధ్యత ప్రతిపక్ష పార్టీగా బీఆర్ఎస్ పై ఉందని విషయాన్ని పాలకులు గ్రహిస్తే మంచిదని సూచించారు. సర్కార్ పనితీరును ఎండగడితే పోలీసులతో బెదిరిస్తూ ఇష్టానుసారంగా అరెస్టులకు పాల్పడడం దేనికి నిదర్శనం అని ప్రశ్నించారు. తెలంగాణ రాష్ట్ర సాధనలో అలుపెరగని పోరాటం చేసి, తెలంగాణ రాష్ట్ర ఏర్పాట అనంతరం కెసిఆర్ ప్రభుత్వంలో మంత్రిగా పనిచేసి కాళేశ్వరం, మిషన్ కాకతీయ వంటి ఎన్నో గొప్ప పథకాలను అమలు చేసిన గొప్ప నాయకుడు, ఓటమి ఎరుగని ప్రజా నాయకుడు, మాజీ మంత్రి హరీష్ రావును అరెస్ట్ చేయడం దురదృష్టకరమని, అక్రమంగా అరెస్టు చేసిన మాజీ మంత్రి హరీష్ రావును తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. హరీష్ రావుకు మద్దతుగా యావత్ తెలంగాణ ప్రజానీకం ఉంది అనే విషయాన్ని ప్రభుత్వం గ్రహించాలని సూచించారు.

### ఐఐటీ బాంబే టెక్ ఫెస్ట్ లో
## పోటీపడనున్న గీతం విద్యార్థులు
### అంతర్జాతీయ వేదికపై ఐదు మోడళ్లతో పోటీకి సిద్ధం

**విశ్వంభర, సంగారెడ్డి :** అంతర్జాతీయ వేదికపై తమ ఇంజనీరింగ్ నైపుణ్యాలు, సృజనాత్మకతను ప్రదర్శించడానికి గీతం స్కూల్ ఆఫ్ టెక్నాలజీ విద్యార్థులు సన్నద్ధం అవుతున్నారు. ఇండియన్ ఇన్ స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీబాంబే ఈనెల 17 నుంచి 19వ తేదీ వరకు నిర్వహించనున్న టెక్ ఫెస్ట్2024లో తమ ప్రతిభను చాటేందుకు గీతం ఇన్నోవేషన్ సెంటర్ కు చెందిన ప్రతిభావంతులైన విద్యార్థుల బృందం తమ అత్యాధునిక ప్రాజెక్టులను ప్రదర్శించడానికి సిద్ధమవుతోంది. భారతీయ విద్యార్థులలో అంతర్లీనంగా ఉన్న ప్రతిభా పాటవాలను వెలితీసి, వాటిని ప్రదర్శించడానికి ఓ వేదికను అందించే లక్ష్యంతో 1998లో ఐఐటీ బాంబే టెక్ ఫెస్ట్ శ్రీకారం చుట్టుకుని, ప్రపంచ వ్యాప్తంగా పాల్గొనేవారిని ఆకర్షిస్తోంది. ఐక్యరాజ్య సమితి అంగాలైన యునెస్కో, యునిసెఫ్ లతో పాటు సెంటర్ ఫర్ ఎన్విరాన్‌మెంట్ ఎడ్యుకేషన్ (సీఈఈ) వంటి సంస్థల ప్రోత్సాహంతో, శాస్త్రీయ, సాంకేతిక పురోగతిని ప్రోత్సహిస్తోంది.





**మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల కేంద్రంలో నియోజవర్గ సీనియర్ నాయకుడు కృష్ణ నాయక్ ఆధ్వర్యం-లో జరిగిన అయ్యప్ప స్వామి మహా పడిపూజ కార్యక్రమంలో పాల్గొన్న మహేశ్వరం నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు తీగల కృష్ణారెడ్డి.**

**- విశ్వంభర, మీర్ పెట్**



**ఈ నెల 7న సరూర్‌నగర్ స్టేడియంలో బిజెపి భారీ బహిరంగ సభకు ఏర్పాట్లను పరిశీలించిన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రేమేందర్ రెడ్డి, జిల్లా అధ్యక్షుడు సామ రంగారెడ్డి, రాష్ట్ర ఓబిసి నాయకులు చింతల సురేందర్ యాదవ్ తో కలిసి సభ ఏర్పాట్ల పనులను ప్రారంభించిన సరూర్ నగర్ కార్పొరేటర్ ఆకుల శ్రీవాణి అంజన్.**

**- విశ్వంభర, సరూర్ నగర్**

## త్వరలో షాద్‌నగర్‌లో బస్తీ దవఖాన



**విశ్వంభర, షాద్ నగర్:** బస్తి దవఖాన అనుమతి అయినందువలన, శాసనసభ్యులు వీర్లపల్లి శంకర్ ప్రత్యేక చొరవ తీసుకొని,ఓల్డ్ మార్కెట్ లో ఉన్న అగ్రికల్చరల్ ఓల్డ్ ఆఫీసును,బస్తి దవఖానాకు ఇవ్వడం జరిగింది. ఈ బస్తి దవఖాన త్వరలో పేద ప్రజల ప్రజారోగ్యంకి ఎంతో దోహదపడుతుందని ఈ సందర్భంగా ఎమ్మెల్యే తెలిపారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు, రంగారెడ్డి జిల్లా కలెక్టర్ కు వెంటనే ఒక నెల నుంచి రెండు నెలలో అన్ని హంగులతో నూతనీకరించి పేద ప్రజలకు వైద్యం అందించే విధంగా ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ కు , జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి రంగారెడ్డి జిల్లాకి ఆదేశాలు ఇచ్చారు. తదుపరి జిల్లా ఆఫీసర్లు ఓల్డ్ మార్కెట్ యార్డ్ లోని బస్తి దవఖాన కు ఇచ్చిన బిల్డింగ్ ను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో పి.ఓ అర్బన్ హెల్త్ డాక్టర్ వినోద్, మెటర్నల్, చైల్డ్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ పూనమ్ , డిపిఓ ఎన్ హెచ్ఎం అక్రమ్, షాద్ నగర్ హెల్త్ ఎడ్యుకేటర్ జె.శ్రీనివాసులు పాల్గొన్నారు.

## అక్రమ అరెస్టులను తీవ్రంగా ఖండిస్తున్నాం
### ఉమ్మడి పాలమూర్ ఎమ్మెల్సీ నాగర్ కుంట నవీన్ రెడ్డి



**విశ్వంభర, ఉమ్మడి పాలమూరు :** పేరుకే ప్రజాపాలనని చెప్పుకుంటూ కాంగ్రెస్ ప్రభుత్వం పాలన చేతకాక బీఆర్ఎస్ మాజీ మంత్రులు ఎమ్మెల్యేలపై, దౌర్జన్యంగా కేసులు బనాయించడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని, ప్రభుత్వం పెట్టే కేసులకు అదిరింది బెదిరేది లేదని ఉమ్మడి పాలమూరు ఎమ్మెల్సీ నాగర్ కుంట నవీన్ రెడ్డి అన్నారు. పోలీసుల ఉద్యోగ కర్తవ్యం నిర్వహణకు ఆటంకం కలిగిస్తున్నాడని బీఆర్ఎస్ నాయకుడు పాడి కౌశిక్ రెడ్డి పై పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ విషయం తెలుసుకున్న మాజీ మంత్రి హరీష్ రావు, పాడి కౌశిక్ రెడ్డి ఇంటికి వెళ్లగా పోలీసులు హరీష్ రావును అక్రమంగా నిర్బంధం చేశారు. ఉద్యమ పార్టీగా గుర్తింపు పొందిన బీఆర్ఎస్ పార్టీ ఇలాంటి అక్రమాలను ఎన్నోసార్లు ఎదుర్కొందని, ఇలాంటివి మాకేం కొత్త కాదని, ఉద్యమ సమయంలోనే ఎన్నో ఆటుపోట్లకు గురయ్యామని అప్పుడే బెదరనిది ఇప్పుడేం బెదురుతామని నాగర్ కుంట నవీన్ రెడ్డి అన్నారు.

### మంత్రి దామోదర రాజ నరసింహకి
## జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన నీలం మధు



**విశ్వంభర, సంగారెడ్డి:** తెలంగాణ రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ కి మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ కంటెస్టెడ్ క్యాండిడేట్ నీలం మధు ముదిరాజ్ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. గురువారం మంత్రి జన్మదినాన్ని పురస్కరించుకొని సంగారెడ్డిలోని ఆయన స్వగృహంలో మంత్రి దామోదరని కలిసి పుష్పగుచ్ఛమిచ్చి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నీలం మధు మాట్లాడుతూ ఉమ్మడి మెదక్ జిల్లా నుంచి మంత్రిగా ప్రాతినిధ్యం వహిస్తున్న దామోదర్ రాజనర్సింహ తెలంగాణ రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రిగా వైద్య శాఖలో తనదైన ముద్రను వేస్తున్నారని కొనియాడారు.

## ఆసుపత్రి ఖర్చులకు డోకూరు ఆర్థిక సహాయం



**విశ్వంభర, తలకొండపల్లి :** తలకొండపల్లి మండలం పాత కోట తండ గ్రామానికి చెందిన కాటావత్ శీను అనే వ్యక్తి గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతుండగా విషయం తెలుసుకున్న డోకురి ప్రభాకర్ రెడ్డి ఆస్పత్రికి వద్దకు వెళ్లి శీనును పరామర్శించి ఆస్పత్రి ఖర్చులకు 5000/ రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో తలకొండపల్లి మండల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు డోకూరి ప్రభాకర్ రెడ్డి, జూలపల్లి గ్రామం మాజీ సర్పంచ్ జైపాల్ రెడ్డి కరుణాకర్ రెడ్డి, పాతకోట తండా గ్రామానికి చెందిన దేశ్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

### అభిమాని ప్రాణాన్ని బలిగొన్న
## అల్లు అర్జున్‌ను వెంటనే అరెస్టు చేయాలి : పీడీఎస్‌యూ

**విశ్వంభర, హైదరాబాద్ :** అభిమాని ప్రాణాన్ని బలిగొన్న అల్లు అర్జున్ ను వెంటనే అరెస్టు చేయాలి అని పిడిఎస్ యూ రాష్ట్ర అధ్యక్షుడు పి.మహేష్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ లు అన్నారు. గురువారం వారు మాట్లాడుతూ పుష్ప 2 ప్రీమియర్ షో సందర్భంగా అల్లు అర్జున్ బాధ్యతారహిత్యంతో రేవతి అనే మహిళ చనిపోవడంతో పాటు, తన కొడుకు చావు బతుకుల్లో హాస్పిటల్ లో చికిత్స పొందుతున్నాడు అని అన్నారు.పెద్ద ఎత్తున అభిమానులు ప్రీమియర్ షో కు వచ్చినప్పుడు బాధ్యతగా వ్యవహరించాల్సిన అల్లు అర్జున్ దానికి భిన్నంగా వ్యవహరించి షో కి వచ్చాడు. దీంతో తొక్కిసలాట జరిగి ఒక నిండు ప్రాణం పోవడమే కాకుండా అనేకమంది హాస్పిటల్ పాలయ్యారు. ఇప్పటికే సినిమా టికెట్ల రేట్లను 3వేల వరకు పెంచి పేద మధ్యతరగతికి చెందిన సినిమా అభిమానుల జేబులను గుల్ల చేశారు. సినిమా మీద పెట్టిన పెట్టుబడులను సొమ్ము చేసుకోవడం కోసం, భారీగా లాభాలను ఆర్జించి జనం సొమ్మును దోచుకోవడం కోసం విపరీతమైన హైప్ క్రియేట్ చేశారు. అభిమానుల భారీ స్పందనతో తొక్కిసలాట జరిగింది.సినిమా వినోదాలను పంచే విధంగా ఉండాలి కానీ విషాదాలను మిగిల్చే విధంగా ఉండకూడదు. ఈ ఘటనకు కారణమైన జీరో (హీరో కాదు) అల్లు అర్జున్ పై కేసు నమోదు చేసి వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేస్తున్నాం. లేనిపక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా పుష్ప 2 సినిమా ప్రదర్శనను అడ్డుకుంటామని హెచ్చరిస్తున్నాము.

# సాఫ్ట్‌వేర్ ఉద్యోగాల పేరిట రూ.4 కోట్లకు కుచ్చుటోపీ

- కరీంనగర్‌లో వెలుగు చూసిన మరో ఘరాణ మోసం
- బాధితులు ఇంటికి వెళ్తే బెదిరింపులు
- బాధితుల నుంచి లక్షల్లో వసూలు

**విశ్వంభర, కరీంనగర్ :** కరీంనగర్‌లో మరో ఘరానా మోసం వెలుగు చూసిం ది. సాఫ్ట్‌వేర్ కంపెనీలో ఉద్యోగాల పేరిట పదుల సంఖ్యలో యువకులను మోసం చేసిన ఘటన చర్చనీయాంశంగా మారింది. సుమారు రూ.4 కోట్ల మేరకు నిరుద్యోగ యువకులకు గాలం వేసినట్టు చర్చ జరుగుతున్న ది. బాధితులు అతని ఇంటికి నిలదీయగా, కుటుంబ సభ్యుల నుంచి వింత సమాధానం ఎదురైంది. తమను ఇబ్బంది పెడితే, ఆత్మహత్య చేసుకుంటామని బెదిరించడంతో బాధితులు లబోదిబోమంటున్నారు. తమకు డబ్బులు ఇవ్వకపోతే, తాము కూడా ఆత్మహత్య చేసుకునే పరిస్థితి ఉందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. బాధితులు నేడో, రేపో కరీంనగర్‌పోలీస్ కమిషనర్‌కు ఫిర్యాదు చేసేందుకు సిద్ధమవుతున్నట్టు తెలిసింది.

మోసం చేసింది ఇలా..

కరీంనగర్‌లోని రజ్వీచమన్‌ప్రాంతానికి చెందిన ఓ 30 ఏండ్ల యువకుడు నిరుద్యోగులను టార్గెట్ చేసి, సాఫ్ట్ వేర్ ఉద్యోగాలు ఇప్పిస్తానని నమ్మబలికాడు. మొదటగా ముగ్గురు, నలుగురు యువకుల నుంచి రూ.1.50 లక్షల నుంచి రూ.3 లక్షల వరకు వసూలు చేశాడు. లక్షల్లో ప్యాకేజీ ఉంటుందని, వర్క్ ఫ్రం హోం చేయొచ్చని ఆశ చూపాడు. యువకుల విద్యార్హతలను బట్టి వారికి ప్రముఖ సాఫ్ట్‌వేర్‌కంపెనీల నుంచి కాల్‌లెటర్‌తయారు చేశాడు. ఉద్యోగంలో జాయిన్ అయినట్టు అ పాయింట్‌మెంట్‌లెటర్ ఇచ్చాడు. మీరు ఉద్యోగులుగా నియమితులయ్యారని, కంపెనీ వారు అప్రూవల్ ఇచ్చిన తర్వాతే పని చేయాల్సి ఉంటుందని, మీకు జీతం నెలనెలా వస్తుందని చెప్పాడు. హైదరాబాద్‌లో ఓ అడ్రస్‌ఇచ్చి, అక్కడి నుంచి కంపెనీ ల్యాప్ ట్యాప్‌కొనుగోలు చేసుకొని రావాలని, కంపెనీ అప్రూవల్ ఇచ్చినే తర్వాతే ల్యాప్ ట్యాప్‌ఓ పెన్‌చేయాలని కండిషన్‌పెట్టాడు. అప్పటి ఖాళీగా ఉండాలని చెప్పాడు. వారికి అనుమానం రాకుండా నగరంలోని ఓ బ్యాంకు ఖాతా నుంచి ప్రతి నెలా జీతాన్ని చెల్లించాడు. ఇలా సుమారు తొమ్మిది నెలలుగా నుంచి చేస్తున్నాడు. పాత యువకులు జాబ్‌చేస్తున్నామని, తమకు నెలనెలా జీతం కూడా వస్తున్నదని మరికొంత మందికి చెప్పారు. వీళ్లైతే మీరు కూడా అతనిని కలువండని ఉద్యోగాలు



చేస్తున్న యువకులు చెప్పడంతో పదుల సంఖ్యలో నిరుద్యోగులు అతనిని ఆశ్రయించారు. ఈ మూడు నెలల్లోనే అతని వద్దకు చాలా మంది యువకులు వచ్చి, లక్షలు సమర్పించుకున్నారు. ఈ నెల 2న మరికొందరు యువకులకు హైదరాబాద్‌వెళ్లి కంపెనీ ల్యాప్‌ట్యాప్‌తీసుకోవాలని సూచించాడు. ఇక్కడి నుంచి ఇద్దరు యువకులు హైదరాబాద్‌కు వెళ్లి ప్రముఖ కంపెనీని సందర్శించగా, అలాంటి ఉ ద్యోగులు తమ కం పెనీలో లేవని చెప్పడంతో కంగుతిన్నారు. తీరా అతని ఇంటికి వెళ్లి వాకబు చేయగా, అందుబాటులోకి రాలేదు. ఇంట్లో వారిని నిలదీయగా.. అతని గురించి తమకు తెలియదని, ఓ లేఖను చూపించారు. అందులో తనను కొందరు వేధిస్తున్నారని, ఆ బాధ తట్టుకోలేక వెళ్లిపోతున్నానని లెటర్‌లో రాసి ఉంది. తమ కొడుకు ఇంట్లో నుంచి బంగారంతో పాటు పాస్‌పోర్టు తీసుకొని వెళ్లిపోయాడని, అతని తమను అడుగొద్దని, మీరు ఇబ్బంది పెడితే, మీ పేరిట లెటర్‌రాసి చనిపోతామని బెదిరించడంతో యువకు లు మరింత ఆందోళనకు గురయ్యారు. పాత యువకులు తీసుకున్న కంపెనీ ల్యాప్‌ట్యాప్‌ఓ పెన్‌చేసి చూడగా, అది పాడై ఉందని చెప్పారు. అప్పొసొప్పో చేసి, లక్షలకు లక్షలు తీసుకొచ్చామని, అప్పుల వాళ్లకు డబ్బులు ఎలా తిరిగి ఇచ్చేదని మథన పడుతున్నారు. తాము డబ్బులు చెల్లించపోతే, తమకు కూడా ఆత్మహత్యే శరణ్యమని కన్నీరుమున్నీరవుతున్నారు. తమలాంటి వారు ఎంతో మంది ఉన్నారని, పైగా తాము రెఫర్‌చేసిన వ్యక్తులు కూడా చాలా మంది ఉన్నారని పేర్కొన్నారు. ఈ మోసం ఘటనలో కుటుంబ సభ్యులకు కూడా భాగస్వామ్యం ఉందని, యువకులను బెదిరిస్తే, వారు ఇటు వైపు రాకుండా సైలెంట్‌గా ఉంటారని పథకం వేశారని పలువురు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. మోసం చేయడమే కాకుండా పైగా బెదిరింపులకు పాల్పడడం ఏమిటని బాధితులు ప్రశ్నిస్తున్నారు. తమ సమస్యకు పరిష్కారం దొరకకపోతే, తమకు కూడా ఆత్మహత్య గతి అని బాధితులు పేర్కొంటున్నారు.

## ధర్మ సమాజ్ పార్టీ రిలే నిరాహార దీక్షలు..




**విశ్వంభర, రామన్నపేట:** ప్రజలందరికి ఉచితంగా విద్య, వైద్యం, ఉపాధి, భూమి, ఇల్లు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ ధర్మసమాజ్ పార్టీ, విద్య, వైద్యం, ఉపాధి సాధన జేఏసి ఆధ్వర్యంలో యాదాద్రి భువనగిరి జిల్లా, రామన్నపేట మండల కేంద్రంలో నిర్వహిస్తున్న రిలే నిరాహారదీక్షలను బర్రె సుదర్శన్ సంఘీభావం తెలిపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ధర్మసమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షులు నల్ల నరేందర్ మాట్లాడుతూ, ప్రజలందరికి విద్య, వైద్యం, ఉపాధి, భూమి, ఇల్లు ఇవ్వాలని జిల్లా కలెక్టర్ ద్వారా రాష్ట్ర ప్రభుత్వానికి వినతిపత్రం ఇచ్చినప్పటికీ, ధర్నా నిర్వహించినప్పటికీ ప్రభుత్వం నుండి ఎలాంటి స్పందన లేనందున నాలుగు రోజుల పాటు రిలే నిరాహారదీక్షలు చేస్తున్నట్లు తెలిపారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి వెంటనే నిరుపేదలైన బిసి, ఎస్సి, ఎస్టీలకు నాణ్యమైన ఉచిత విద్య, నాణ్యమైన ఉచిత వైద్యం అందించాలని, నిరుద్యోగుకు ఉపాధి, అర్హులైన వారికి సాగునీటి వసతి గల ఎకరం భూమి, అర్హులైన వారికి 200 గజాల ఇంటి స్థలం కేటాయించి, ఇల్లు నిర్మించి ఇవ్వాలని డిమాండ్ చేశారు.

## శంకరపల్లి గ్రామంలో భారీ బైక్ ర్యాలీ



**విశ్వంభర, చేవెళ్ల :** బిజెపి నేతలు శంకర్పల్లి గ్రామంలో భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. బైక్ ర్యాలీకి చేవెళ్ల యువ నాయకుడు డాక్టర్ వైభవ్ రెడ్డి హాజరై ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు అయ్యి దాదాపు సంవత్సరం అవుతుందని ఆరు గారంటీలు మాత్రం గాలికి వదిలారని ఆయన అన్నారు. ఏ ఒక్క కార్యక్రమం కూడా సరిగ్గా లేదని కాంగ్రెస్ నాయకులు మాత్రం విజయోత్సవ సంబరాలు చేసుకుంటున్నారని ఆయన అన్నారు. పేద ప్రజలకు ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి 6 గ్యారంటీలు సక్రమంగా అమలు పరచాలని ఆయన తెలిపారు. త్వరగా స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని అలాగే ఇల్లు లేని నిరుపేదలను గుర్తించి వారికి ఇండ్లు ఇవ్వాలని ఆయన ఈ సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో శంకర్పల్లి బిజెపి మండల అధ్యక్షుడు రాములు, బిజెపి రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ మెంబర్ ప్రభాకర్ రెడ్డి, మోకిలా ఎక్స్ సొసైటీ డైరెక్టర్ వెంకటేష్, మండల వైస్ ప్రెసిడెంట్ కిషన్ నాయక్ ఎస్సీ మోర్చా ప్రెసిడెంట్, మాజీ ఎంపీపీ బీర్ల నర్సింలు, వసుదేవ్ కన్నా, బాబు నాయక్, మండల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## బీటెక్ విద్యార్థుల ఫ్రెషర్స్ డే



**విశ్వంభర, మహబూబాబాద్ :** మహబూబాబాద్ పట్టణంలోని జేఎన్టీయూహెచ్ యూనివర్సిటీ కాలేజ్ ప్రిన్సిపాల్ అధ్యక్షతన బీటెక్ 2024 2025 మొదటి సంవత్సరం విద్యార్థుల ఫ్రెషర్స్ డే వేడుక నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మురళి నాయక్ పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ విద్యార్థులను ఉద్దేశించి మార్గ నిర్దేశం చేశారు. పాలేరు జేఎన్టీయూ కళాశాలకు ఏవిధంగానైతే నిధులను సమకూర్చారో అదే విధంగా మహబూబాబాద్ జేఎన్టీయూ కళాశాలకి నిధులను, భూమిని మౌలిక సదుపాయాల కొరకు డాక్టర్ మురళి నాయక్ ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి వాటిని పరిష్కరించడానికి తన వంతు సహాయం చేస్తానని తెలియజేశారు.

## గురుకులాల్లో భోజన పరిస్థితుల తనిఖీ



**విశ్వంభర, త్రిపురారం :** మినీ గురుకులం స్కూలును గురువారం రోజున మెడికల్ , కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్స్. వైద్య సిబ్బంది హాజరై మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. వారికి వండి పెట్టేటటువంటి కూరగాయలను బియ్యాన్ని నూనెలను పర్యవేక్షించి పిల్లలతో కలిసి భోజనం చేసి సంతృప్తి వ్యక్తం చేసారు. అదేవిధంగా స్కూలు సిబ్బంది అందరికీ సాధ్యమైనంతవరకు మంచి రుచికరమైన ఆహారాన్ని అందించాలని పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని వంట మనుషులు పరిశుభ్రంగా ఉండి రుచికరమైన ఆహారాన్ని వండి పెట్టాలని అన్నారు. సాధ్యమైనంతవరకు వేడివేడి ఆహార పదార్థాలను పిల్లలకి అందించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మెడికల్, హెల్త్ ఆఫీసర్స్ తో పాటు త్రిపురారం ప్రాథమిక కేంద్ర ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి, నర్సులు మరియు పలువురు పాల్గొన్నారు.

## బీసీ వెల్ఫేర్ విద్యార్థులతో కేఎల్ఆర్




**విశ్వంభర, మహేశ్వరం :** తుఫ్రాన్ లో బీసీ వెల్ఫేర్ హాస్టల్ విద్యార్థినులకు కే ఎల్ ఆర్ ట్రస్టు ద్వారా లీడ్ ఇండియా ప్రోగ్రాం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ ఎమ్మెల్యే, మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా కే ఎల్ ఆర్ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ సంక్షేమ వసతి గృహాల్లో చదివే విద్యార్థులకు నైపుణ్య శిక్షణ ఇచ్చి ఉన్నత స్థాయికి వచ్చేలా లీడ్ ఇండియా కృషి చేస్తోందని తెలిపారు. ఏపీజే అబ్దుల్ కలాం స్ఫూర్తితో తెలంగాణ వ్యాప్తంగా బీసీ, ఎస్సీ, ఎస్టీ గురుకులల్లో ఉచితంగా సొంత నిధులతో విద్యార్థులకు నైపుణ్య శిక్షణ ఇస్తున్నట్లు లీడ్ ఇండియా కే ఎల్ ఆర్ ట్రస్ట్ నిర్వాహకులు తెలిపారు.

## ఉద్యమకారులకు ఇంటి స్థలం, పెన్షన్ ఇప్పించాలని వినతి

**విశ్వంభర, రామన్నపేట:** యాదాద్రి భువనగిరి జిల్లా, రామన్నపేట మండలం, వెల్లంకి గ్రామానికి చెందిన నకిరెకంటి అశోక్ ఉస్మానియా విశ్వవిద్యాలయం నుండి డాక్టరేట్ పట్టా పొందిన సందర్భంగా ఆత్మీయ సమ్మేళన సభకు ప్రొఫెసర్ కోదండరాం విచ్చేశారు. ఆ సభలో అశోక అక్షరం ఒక ఆయుధం అనే పుస్తకాన్ని, అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించారు. తదనంతరం బౌద్ధ అంబేద్కర్ గ్రంథాలయం ప్రారంబించారు. అనంతరం ఉద్యమకారులతో మాట ముచ్చటలో భాగంగా ఉద్యమకారులను కలిశారు. రామన్నపేట మండలంలోని ఉద్యమకారులకు 250 చదరపు గజాల స్థలం, 25 వేల రూపాయల పింఛను ఇప్పించాలని ప్రొఫెసర్ కోదండరాం, తెలంగాణ ఎమ్మెల్సీకి రామన్నపేట ఉద్యమకారులు నోముల శంకర్, ఎస్.కె.చాంద్, బొడ్డుపల్లి లింగయ్య, ఎండి ఇమామ్, గడ్డం యాదగిరి తదితరులు వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమానికి ప్రజానీకం, ఉద్యమకారులు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో గడ్డం యాదగిరి, కందాల శివశంకర్ తదితరులు పాల్గొన్నారు.



### యువజన కాంగ్రెస్

## మండల ఉపాధ్యక్షుడిగా నవీన్ యాదవ్



**విశ్వంభర, ఆత్మకూరు(ఎం) :** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం) మండలం కురెళ్ళ గ్రామానికి చెందిన భాషబోయిన నవీన్ యాదవ్ ఇటీవల జరిగిన యూత్ కాంగ్రెస్ ఎన్నికల్లో 273 ఓట్లతో మండల ఉపాధ్యక్షుడిగా ఎన్నికైనారు. ఈ సందర్భంగా పలువురు నేతలు వారికి శుభాకాంక్షలు తెలియజేశారు.

## యూనుస్‌కు ఘన సన్మానం



**విశ్వంభర, ఎల్బీనగర్ :** మహేశ్వరం నియోజకవర్గం సరూర్నగర్ డివిజన్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు గా యూనుస్ నియమితులు అయిన సందర్భంగా శాలువాతో సత్కరించి అభినందనలు తెలియజేసిన మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దేప భాస్కర్ రెడ్డి. ఈ కార్యక్రమంలో రాష్ట్ర యువజన కాంగ్రెస్ పార్టీ నాయకులు చిలుక ఉపేందర్ రెడ్డి,పున్న గణేష్, ధనరాజ్ గౌడ్, భూపాల్ రెడ్డి, జనరల్ సెక్రెటరీ ఇమ్రాన్, షఫీ, జంగారెడ్డి,అజీజ్, కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 7న కవి సమ్మేళనం - ముషాయిర జయప్రదం చేయండి

**విశ్వంభర, మహబూబ్ నగర్ :** పట్టణంలోని సీనియర్ సిటిజన్ ఫోరమ్స్ కార్యాలయం లో ఈనెల 7 శనివారం నాడు సాయంత్రం 4:30 గంటలకు కవి సమ్మేళనం ఉర్దూ ముషాయిరా నిర్వహిస్తున్నట్టు సమూహ సెక్యులర్ రైటర్స్ ఫోరం ఆహ్వాన సంఘం ప్రతినిధులు కే లక్ష్మణ్ గౌడ్, ఖలీల్, బోలా యాదయ్య ఒక సంయుక్త ప్రకటనలో తెలిపారు. సామరస్య ప్రజాజీవనం లౌకిక తత్వం కవి సమ్మేళనం శీర్షిక ఉంటుందని వారు తెలిపారు. మహబూబ్నగర్ ఉమ్మడి జిల్లా కవులు పై అంశాన్ని దృష్టిలో పెట్టుకొని తమ కవితా గానం చేయుటకు ఆహ్వానిస్తున్నట్టు వారు తెలిపారు. కవి సమ్మేళనంలో వినిపించిన కవితల్ని కవితా సంపుటి ప్రచురించాలని నిర్ణయించినట్టు వారు తెలిపారు. కవులందరూ కూడా తమ కవిత వినిపించిన తర్వాత రెండు కాపీలను, ఒక పాస్పోర్ట్ సైజ్ ఫోటోను నిర్వాహకులకు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు.

## సిపిఐ సీనియర్ నాయకులు చాడ స్వామి అకాలమృతి



**విశ్వంభర, ఆత్మకూరు(ఎం) :** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం) మండలం పల్లెర్ల గ్రామంలో గురువారం రోజు సిపిఐ గ్రామ శాఖ సీనియర్ నాయకులు కామ్రేడ్ చాడ స్వామి అకాలంగ మరణించినందున వారి పార్థివ దేహంపై ఎర్రజెండగప్పి శ్రద్ధాంజలి ఘటించిన సిపిఐ మండల నాయకులు సోలిపురం లింగారెడ్డి, జక్క దయాకర్ రెడ్డి,గుర్రం రాజమణి, బొబ్బల లాల్ రెడ్డి, గ్రామ శాఖ కార్యదర్శి అంబోజీ రాములు, దుర్గపతి నరసయ్య, గోపనపోయిన గోపాల్, రాపోలు స్వామి, కంబాలపల్లి కిష్టయ్య, తండా స్వామి పాల్గొన్నారు.

## మండల అధ్యక్షుడు శ్రీకాంత్‌కు ఘన సన్మానం

**విశ్వంభర, ఆమనగల్లు :** యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడిగా వస్పుల శ్రీకాంత్ బుధవారం విడుదలైన ఎన్నికల్లో గెలుపొందారు. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ, యువజన కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో శ్రీకాంత్ కు అభినందనలు తెలిపారు. శాలువలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. యువజన కాంగ్రెస్ బలోపేతానికి కృషి చేయాలని సూచించారు. కార్యక్రమంలో మాజీ జడ్పీటిసి శ్రీనివాస్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తెల్గమల్ల జగన్, నూతన మార్కెట్ కమిటీ డైరెక్టర్లు వస్పుల శ్రీశైలం, అజీమ్, జిల్లా నాయకులు కృష్ణ నాయక్, అసెంబ్లీ జనరల్ సెక్రటరీ అలీం, సీనియర్ నాయకులు అబ్దుల్ ఖాదర్, కరీం, ఎన్ఎస్యుఐ జిల్లా కార్యదర్శి ఫరీద్, సోషల్ మీడియా కన్వీనర్ నాజర్, కండే సాయి, హరిలాల్, అజీజ్, రఫీ, చెన్నకేశవులు పాల్గొన్నారు.



## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేసిన మధుయాష్కీ గౌడ్



**విశ్వంభర, ఎల్బీనగర్ :** సీఎం రిలీఫ్ ఫండ్ ఎంతో మంది పేదలకు మేలు చేకూరుస్తూ, వారికి వైద్యభారాన్ని తగ్గిస్తుందని టీపీసీసీ క్యాంపెయిన్ కమిటీ చైర్మన్ మధుయాష్కీ గౌడ్ పేర్కొన్నారు. వివిధ అనారోగ్య కారణాలతో ప్రైవేటు ఆసుపత్రులలో చికిత్స పొందిన ఎల్బీనగర్ నియోజకవర్గానికి చెందిన పలువురు మధుయాష్కీ ని సంప్రదించగా ఆయన సీఎం రిలీఫ్ ఫండ్ మంజూరు చేయించారు. సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను గురువారం లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం పేదల సంక్షేమానికి కృషి చేస్తుందన్నారు. ఎంతోమంది సీఎం రిలీఫ్ ఫండ్ పొందడం ద్వారా ఆర్థిక ఉపశమనం పొందగలుగుతున్నారని పేర్కొన్నారు. కార్యక్రమంలో తెలంగాణ సాంస్కృతిక సారధి చైర్మన్ డాక్టర్ జి .వెన్నెల, కాంగ్రెస్ నాయకులు విజయభాస్కర్ రెడ్డి తదితరులు ఉన్నారు.

## దశరథ్ నాయక్‌కు మాజీ ఎమ్మెల్యే ఘన సన్మానం




**విశ్వంభర, కడ్తాల్:** లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా బుధవారం బాధ్యతలు చేపట్టిన జర్పుల దశరథ్ నాయక్ కు కల్వకుర్తి మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్, రాష్ట్ర ఫుడ్ కార్పొరేషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి తో పాటు గిరిజన సంఘాలు ఘనంగా సన్మానించాయి. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ దశరథ్ నాయక్ జాతి కోసం చేస్తున్న నిరంతర పోరాటానికి సరైన ఫలితం లభించిందని తెలిపారు. దశరథ్ నాయక్ ఆధ్వర్యంలో గిరిజన జాతి మరింత అభివృద్ధి వైపు పయనిస్తుందని తెలిపారు. ఈ సందర్భంగా మండలంలోని గిరిజన నాయకులు పూలమాల శాలువాతో సన్మానించి మిఠాయిలు పంచుకొని ఆనంద వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ సేవ్య నాయక్, మాజీ సర్పంచ్లు హరిచంద్ నాయక్, శంకర్ నాయక్, సులోచన సాయిలు, మాజీ ఎంపిటిసి ప్రియా రమేష్, రైతు కోఆర్డినేటర్ వీరయ్య, నాయకులు బాలకృష్ణ, శంకర్ నరసింహ, పాండు, కృష్ణయ్య, తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా పశుగణాభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో ఉచిత చికిత్సా శిబిరం



**విశ్వంభర, రామన్నపేట:** యాదాద్రి భువనగిరి జిల్లా, రామన్నపేట మండలం, దుబ్బాక గ్రామంలో జిల్లా పశుగణాభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో ఉచిత గర్భకోశ వ్యాధుల చికిత్స శిబిరం నిర్వహించడమైనది. తొలుత కృత్రిమ గర్భధారణ ద్వారా జన్మించిన దూడలను ప్రదర్శించి, ఈ శిబిరం ద్వారా ఎదకురాని పశువులకు పరీక్ష చేసి, చికిత్స చర్యలు చేపట్టడం, చూడి పరీక్షలు చేయడం, అలాగే పశువులలో వివిధ రకాల గర్భకోశ సంబంధిత వ్యాధు లను గుర్తించి చికిత్స చేయడం జరిగింది. తదుపరి 46 దూడలకు నట్టల నివారణ మందులను త్రాగించడమైనది. అనారోగ్యంతో ఉన్నటువంటి పశువులను పరీక్షించి సరియైన చికిత్సను అందించారు. అదే విధంగా 187 పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేశారు. పశుసంపద పెంపుదలలో భాగంగా కృత్రిమ గర్భధారణ యొక్క ప్రాముఖ్యతను రైతులకు తెలియజేయడమైనది. ఈ కార్యక్రమంలో పశుగణాభివృద్ధి సహాయ సంచాలకులు డాక్టర్ రాజశేఖర్, రామన్నపేట ప్రాంతీయ పశు వైద్యశాల సహాయ సంచాలకులు డాక్టర్. ఇందిరా, ప్రాథమిక పశు వైద్య కేంద్రం వైద్యులు డాక్టర్.జ్యోత్స్న, డాక్టర్.వెంకటేష్, డి.ఎల్.డి.ఎ పర్యవేక్షకుడు మహేష్, సహాయకులు భానుచందర్, మౌనిక, గోపాలమిత్రలు సురేష్, మల్లేష్, నరసింహ, ముత్తయ్య, కార్యాలయ సబార్డినేట్లు రాజేందర్, శ్రీశైలం, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ఎంసిసి క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో స్వాములకు అన్నప్రసాద వితరణ



**విశ్వంభర, చింతపల్లి :** మండల కేంద్రంలో ఉన్న అయ్యప్ప, శివ, ఆంజనేయ స్వామి మాలధారణ చేసిన స్వాములందరికి చింతపల్లి ఎంసిసి క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అన్నప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు. మండల ప్రజలందరూ అయ్యప్ప, శివ, ఆంజనేయ దేవుళ్ళ అనుగ్రహం, ఆశీస్సులతో పాడి పంటలు బాగా పండాలని, సుఖ సంతోషాలతో వుండాలని క్రికెట్ అసోసియేషన్ సభ్యులు అన్నారు. మండల కేంద్రంలోని అయ్యప్పస్వామి సన్నిధానంలో అయ్యప్ప మాలాధారణ స్వాములకు, శివ స్వాముల సన్నిధానంలో శివ, ఆంజనేయ స్వాములకు మహా అన్నప్రసాద వితరణ చేశారు.. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్వాములకు అన్నప్రసాద వితరణ చేయడం చాలా సంతోషాన్ని కలిగించిందని తెలిపారు. ఆ దేవి దేవుళ్ళ ఆశీస్సులు ఎంసిసి క్రికెట్ అసోసియేషన్ సభ్యులపై ఉండాలన్నారు. దైవ చింతనతో మానసిక ప్రశాంతత లభిస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో ఎంసిసి క్రికెట్ అసోసియేషన్ సభ్యులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## అల్లుఅర్జున్ పై కేసు నమోదు చేయాలి

### ఆప్ కన్వీనర్ డా. దిడ్డి సుధాకర్



**విశ్వంభర, బషీర్ బాగ్:** సంధ్య థియేటర్ వద్ద తొక్కిసలాటలో మృతి చెందిన రేవతి మృతికి కారణమైన వారిపై చట్టరీత్యా కేసులు నమోదు చేయాలని ఆమ్ ఆద్మీ పార్టీ రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ దిడ్డి సుధాకర్, యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు విజయ్ మల్లంగి, మహిళా సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అడ్వకేట్ యమునా గౌడ్ లు చిక్కడపల్లి పోలీసు స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. అనంతరం డా.సుధాకర్ మాట్లాడుతూ సెలబ్రిటీ అయిన అల్లు అర్జున్ రోడ్డు మీద కార్లో నిలబడి తొక్కిస లాటకు, రేవతి మరణానికి కారణం అయ్యాడనీ మండిపడ్డారు. పోలీసులు బందోబస్తులో విఫలం అయ్యారనీ ఆరోపించారు. థియేటర్ యాజమాన్యం రక్షణ చర్యలు తీసుకోకుండా సెలబ్రిటీ లను పిలిచి తొక్కిస లాటకు కారణమయ్యారని అన్నారు. అల్లు అర్జున్, పోలీసులు, థియేటర్ యాజమాన్యంపై కేసు నమోదు చేసి దోషులను శిక్షించాలన్నారు. మృతురాలి కుటుంబానికి కోటి రూపాయలు ఎక్స్‌గ్రెషియా చెల్లించాలనీ, ఎర్ర చందనం మాఫియా సినిమా టిక్కెట్ల ధరలను తగ్గించాలని కోరారు.



## పలు వివాహాలకు హాజరైన వరంగల్ కుడా ఛైర్మన్

**విశ్వంభర, వరంగల్ :** గీసుగొండ మండలం శాయంపేట గ్రామానికి చెందిన కీ.శే. దాడి వెంకటయ్య కుమారుడు శ్రవణ్ అనన్య వివాహానికి కోటగండి వద్ద నున్న పిడీఆర్ గార్డెన్స్ లో హాజరై వధూవరులను వరంగల్ కుడా ఛైర్మన్ ఇనగాల వెంకట్రామిరెడ్డి ఆశీర్వదించారు. అలాగే పలు కార్యక్రమాలకు , సంగెం మండలం గాడెపెల్లి గ్రామానికి చెందిన నల్లూరి వీరయ్య కుమారుని (రాజేష్ మీన) వివాహానికి హంటర్ రోడ్ లోని కాకతీయ గార్డెన్స్ లో హాజరై వధూవరులను ఆశీర్వదించారు. హసన్పర్థి మండల పార్టీ అధ్యక్షులు పోరెడ్డి మహేందర్ రెడ్డి కుమారుని (జీవన రెడ్డి - అశ్విని) వివాహానికి కరుణా పురంలోని వినాయక కన్వెన్షన్ లో హాజరై వధూవరులను ఆశీర్వదించారు.

## వ్యక్తి అదృశ్యం



**విశ్వంభర, రామన్నపేట:** యాదాద్రి భువనగిరి జిల్లా, రామన్నపేట మండలం, ఇంద్రపాలన గరం (తుమ్మలగూడెం) గ్రామానికి చెందిన మల్లం వరప్రసాద్, వయస్సు 29సంవత్సరాలు ఖల వ్యక్తి తేదీ 04.12.2024 నాడు ఉదయం డ్యూటికి భువనగిరికి వెళ్ళిన వ్యక్తి సాయంత్రం వరకు రాలేదని, అతనికి ఫోన్ చేస్తే ఫోన్ స్విచ్ అప్ వస్తుందని చుట్టుపక్కల వెతికినా జాడ తెలియరాలేదని, అతని కుటుంబ సభ్యులు ఫిర్యాదు చేయగా, పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నానని పోలీసులు ఒక ప్రకటనలో తెలిపారు.

## పెస్టిసైడ్స్ షాప్‌లపై విజిలెన్స్ దాడులు



**విశ్వంభర, నర్సంపేట ;** పట్టణంలోని హరి ట్రేడర్స్ లో నిర్వహించిన తనిఖీలలో ఆన్లైన్ లో కొనుగోలు చేసిన గడ్డి మందులు మరల తిరిగి విక్రయాలు జరుపుతున్నారన్న నమ్మదగిన సమాచారం మేరకు దాడులు నిర్వహించామని విజిలెన్స్ అధికారులు అన్నారు. ఈ దాడులలో ఆన్లైన్లో కొనుగోలు చేసిన బేయర్ కంపెనీకి చెందిన న్యాడిస్ అనే గడ్డి మందు ఆన్లైన్లో కొనుగోలు చేసిన పురుగు మందులు మరల రైతులతో పాటు ఇతర షాపులకు జిల్లాలకు విక్రయిస్తున్నట్లు గుర్తించడం జరిగిందని గత సీజన్లో మొత్తం కోటి రూపాయల విక్రం జరిగినట్లు గుర్తించామని వ్యవసాయ అధికారి తెలియజేశారు.

## ఘనంగా చైర్మన్ జన్మదిన వేడుకలు



**విశ్వంభర, తలకొండపల్లి :** తలకొండపల్లి మండల కేంద్రంలో గురువారం ఆమనగల్ మార్కెట్ కమిటీ చైర్మన్ యాట గీత నరసింహ జన్మదిన వేడుకలు మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి రాష్ట్ర కిసాన్ సెల్ నాయకుల మోహన్ రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ అజీమ్, డి సిసి కార్యదర్శి రవీందర్ యాదవ్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు చెన్నకేశవులు, మైనారిటీ మండల అధ్యక్షులు ఆరిఫ్, టౌన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రమేష్, యూత్ కాంగ్రెస్ నాయకులు నరేష్, శేఖర్, మాజీ ఉపసర్పంచ్ అజీజ్, వెంకటయ్య, విష్ణు, రాజు, పోశయ్య, తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలపై బిజెపి సభ



**విశ్వంభర, వర్ధన్నపేట :** గ్రేటర్ వరంగల్ 46వ డివిజన్ మడికొండ చౌరస్తా వద్ద తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలపై బిజెపి పార్టీ నిర్వహించిన సభలో వర్ధన్నపేట నియోజకవర్గ మాజీ శాసన సభ్యులు అరూరి రమేష్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వర్ధన్నపేట నియోజకవర్గ అసెంబ్లీ యాత్ర ప్రముఖ్ బన్న ప్రభాకర్ , మాజీ ఎమ్మెల్యే కొండేటి శ్రీధర్ వరంగల్ జిల్లా బిజెపి పార్టీ అధ్యక్షులు గంట రవికుమార్ , సరోజన , మల్లాడి తిరుపతిరెడ్డి , వన్నాల వెంకటరమణ , పట్టపురం ఏకాంతం గౌడ్ , నాంపెల్లి శ్రీనివాస్, వెంకట్, మహేందర్, బొల్లికొండ వినోద్ , తదితరులు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన నాయకులు



**విశ్వంభర, తలకొండపల్లి :** రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండలం ఇస్రాయ పల్లి గ్రామానికి చెందిన రాచాలపల్లి రాజు (రిపోర్టర్) శ్రీవల్లి వివాహం తలకొండపల్లిలోని శ్రీ వెంకటేశ్వర కల్యాణ మండపంలో గురువారం జరిగింది. ఈ వివాహ వేడుకలో వివిధ పార్టీల నాయకులు పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పిసిసి సభ్యులు ఆయిల్ శ్రీనివాస్ గౌడ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు యాట నరసింహ ముదిరాజ్, తలకొండపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు డోకురి ప్రభాకర్ రెడ్డి, గ్రామ మాజీ ఉపసర్పంచ్ అజీజ్, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎండి అబ్బాస్, నాయకులు పబ్బతి వెంకటయ్య, వద్దే రాజు, టి భాస్కర్, పులిజాల విష్ణు, సభావాత్ రాజేందర్ నాయక్, శ్రీను, ఆర్ సాయి కిరణ్ పబ్బతి రాజు, ఎం.డి. సయిద్, తదితరులు పాల్గొన్నారు.

## అంతర్రాష్ట్ర దొంగల ముఠా అరెస్టు

విశ్వంభర, కాటారం: జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ ముగ్గురు అంతర్ రాష్ట్ర దొంగల ముఠాను అరెస్టు చేసారు. సుమారు 20 లక్షల విలువైన బంగారు, వెండి ఆభరణాలు, ఒక టీవీ, ఫోన్ ఆరు ద్విచక్ర వాహనాలు స్వాధీనం స్వాధీనం చేసుకున్నారు. దొంగతనాలకు పాల్పడుతున్న నిందితుల అరెస్ట్ కు సంబందించి వివరాలను జిల్లా పోలీసు కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఎస్పి కిరణ్ ఖరే మీడియాకు తెలిపారు.



# అంతర్ జిల్లా దొంగ అరెస్ట్

- 15.20 లక్షల విలువగల19 తులాల బంగారు ఆభరణాలు స్వాధీనం చేసుకున్న సూర్యాపేట పట్టణ పోలీసులు
- నింధితునిపై సూర్యాపేట పట్టణ పిఎస్ నందు రెండు, రూరల్ పోలీస్ స్టేషన్ నందు ఒక కేసు నమోదు
- హైదరాబాద్, రాచకొండ, సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ ల పరిధిలో 30 దొంగతనాలు



విశ్వంభర, సూర్యాపేట: తాళం వేసిన ఇండ్లను లక్ష్యంగా చేసుకుని తాళాలు పగలగొట్టి దొంగతనాలకు పాల్పడుతున్న జనగామ జిల్లాకు చెందిన శీలంశెట్టి వెంకటరమణను సూర్యాపేట పోలీసులు అరెస్ట్ చేయడం జరిగినది. జిల్లా పోలీసు కార్యాలయం నందు నిర్వహించిన ప్రెస్ కాన్ఫరెన్స్ నందు కేసు వివరాలను అదనపు ఎస్పీ నాగేశ్వరరావు వెల్లడించారు. గురువారం ఉదయం సూర్యాపేట జిల్లా కేంద్రంలో కొత్త బస్టాండ్ వద్ద అనుమానస్పదంగా తిరుగుతున్న జంగామ జిల్లా కు చెందిన శీలంచెట్టి వెంకటరమణ (52) ను సూర్యాపేట పట్టణ సీఐ తన సిబ్బందితో కలిసి అదుపులోకి తీసుకోవడం జరిగింది. ఇతని తనిఖీ చేసి విచారించగా చాలా దొంగతనాలకు పాల్పడి, చాలా కేసుల్లో జైలుకు వెళ్లినట్లు గుర్తించడం జరిగినది. 2021, 2022 సంవత్సరాలలో సూర్యాపేట పట్టణము లో 2 దొంగతనాలు మరియు సూర్యాపేట రూరల్ ప్రాంతంలో ఒక దొంగతనానికి పాల్పడ్డాడు. విచారణలో భాగంగా నింధితుడు జిల్లా కేంద్రంలో కొత్త బస్టాండ్ వద్ద మరియు హైటెక్ కాలనీ నందు దొంగతనాలకు పాల్పడి బంగారం దొంగిలిచినట్లు ఒప్పుకున్నాడు. దీనిపై అక్టోబర్ 28 2022 సంవత్సరం హైటెక్ కాలనీకి చెందిన బొబ్బల రాములు సూర్యాపేట పోలీస్ స్టేషన్ నందు ఫిర్యాదు చేయడం జరిగినది. ఈ ఫిర్యాదు 388/2022 ప్రకారం దొంగతనం కేసు నమోదు చేసి దర్యాప్తు చేయడం జరిగింది. ఈ కేసులో నిందితున్ని అరెస్ట్ చేయడం జరిగినది. అరెస్ట్ చేయబడిన నింధితునిపై విజయవాడ లో హిస్టరీ షీట్స్ ఉన్నట్లు గుర్తించామని, గురువారం రిమాండ్ కు తరలించడం జరిగినది ఎస్పీ నాగేశ్వరరావు తెలిపారు.

నిందితుడు నుండి సూర్యాపేట పట్టణ పోలీసులు 15.20 లక్షల విలువ గల 19 తులాల బంగారు ఆభరణాలను స్వాధీనం చేసుకుని రిమాండ్ కు తరలించడం జరిగింది. కేసు విచారణ పర్యవేక్షణ చేసిన సూర్యాపేట సబ్ డివిజన్ డీఎస్పీ రవి ఈ కేసును చేదనలో బాగా పనిచేసిన ఇన్స్పెక్టర్ రాజశేఖర్, ఇన్స్పెక్టర్ వీరరాఘవులు, ఎస్ఐ ఏడుకొండలు, మరియు టెక్నికల్ టీం సిబ్బంది కర్నాకర్, కృష్ణ, సైదులు, శివ, మధు లను, జిల్లా పోలీసు ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ సెంటర్ సిబ్బంది సుధాకర్, రవి లను, మరియు పోలీసు స్టేషన్ సిబ్బందిని ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ ఐపీఎస్ అభినందించి రివార్డ్స్ అందించారని అదనపు ఎస్పీ అన్నారు.

## అభివృద్ధి చేసిన కేసీఆర్‌కు పాలాభిషేకం చేయడం నేరమా.. ?

- మా ప్రభుత్వం చేసిన అభివృద్ధిని చెప్పకునే స్వేచ్ఛ లేదా.. ?
- మెడికల్ కళాశాల ఘనత కేసీఆర్ దే
- బీఆర్ఎస్ టౌన్ ప్రెసిడెంట్ బోనగిరి దేవేందర్



**విశ్వంభర, నల్గొండ :** తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో ముందుకు నడిపించి నల్లగొండ జిల్లాకు మెడికల్ కళాశాలను కేటాయించిన తెలంగాణ మొదటి ముఖ్యమంత్రి కేసీఆర్ కు పాలాభిషేకం చేసుకునే స్వేచ్ఛ కూడా ఈ నియంత పాలనలో కరువైందని భారత రాష్ట్ర సమితి నల్లగొండ టౌన్ ప్రెసిడెంట్ భోనగిరి దేవేందర్ ధ్వజమెత్తారు. నల్లగొండ పట్టణంలోని సాగర్ రోడ్ లో కెసిఆర్ హయాంలో నిర్మించిబడి నిర్మాణం మొత్తం పూర్తి అయిన సందర్భంగా గురువారం మెడికల్ కళాశాల వద్ద బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో కెసిఆర్ ఫ్లెక్సీ కి పాలాభిషేకం చేయటానికి వెళ్లిన బిఆర్ఎస్ నాయకులను పోలీసులు అడ్డుకొని కేసీఆర్ ఫ్లెక్సీని లాక్కొని పాలాభిషేకం చేయకుండా అక్కడికి వచ్చిన బిఆర్ఎస్ నాయకులు అందరిని అక్రమంగా అరెస్టు చేసి వివిధ పోలీస్ స్టేషన్ లకు తరలించడం జరిగింది. ఈ క్రమంలో బిఆర్ఎస్ నాయకులకు పోలీసులకు మధ్య కొంత తోపులాట జరిగింది. మా కెసిఆర్ కు పాలాభిషేకం చేసుకుంటే మీకున్న అభ్యంతరం ఏమిటని టిఆర్ఎస్ టౌన్ ప్రెసిడెంట్ బోనగిరి దేవేందర్ పోలీసులను ప్రశ్నించారు. మా ప్రభుత్వ హయాంలో చేసిన అభివృద్ధిని కూడా చెప్పుకునే స్వేచ్ఛ మాకు లేదా అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న కౌన్సిలర్ మారగోని గణేష్,మెరుగు గోపి,మాతంగి అమర్,దండేపల్లి సత్తయ్య, కంకణాల వెంకటరెడ్డి,వజ్జె శ్రీనివాస్ యాదవ్, దేప రాంరెడ్డి, గోపగోని నర్సింహ్మా,ఔరేష్క రవి,ఎ. గణేష్,రఫీ,కోరే అంజయ్య,కంధుల నరేందర్ లతోపాటు పలువురు బిఆర్ఎస్ పార్టీ నాయకులను అరెస్ట్ చేసారు.

# ఇందిరమ్మ రాజ్యమంటేనే హింస

- పోలీసు పాలనతో తెలంగాణ ఆగం
- బీఆర్ఎస్ నేతల అరెస్ట్ అక్రమం
- రేవంత్ సర్కారు తీరును ఖండించిన మాజీ ఎమ్మెల్యే జీవన్ రెడ్డి



**విశ్వంభర, నిజామాబాద్ :** ఇందిరమ్మ రాజ్యం అంటేనే అంతులేని హింస అని బీఆర్ఎస్ నిజామాబాద్ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే ఆశన్న గారి జీవన్ రెడ్డి మండిపడ్డారు. సీఎం రేవంత్ రెడ్డి కనుసన్నల్లో సాగుతున్న పోలీసు పాలనతో తెలంగాణ రాష్ట్రం ఆగమవుతోందని ఆయన గురువారం ఒక ప్రకటనలో ఆందోళన వ్యక్తం చేశారు. మాజీ మంత్రి హరీష్ రావుతో సహా పలువురు బీఆర్ఎస్ నేతల అరెస్ట్ అక్రమమని ఆయన తీవ్రంగా ఖండించారు. తన ఫోన్ ట్యాపింగ్ అవుతోందని ప్రజాస్వామ్య పద్ధతిలో పోలీసు స్టేషన్ కు వెళ్లిన బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి పై తప్పుడు కేసు నమోదు చేయడం ఎక్కడి న్యాయమని జీవన్ రెడ్డి ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. కేసు నమోదు చేయకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించిన సిఐని ప్రశ్నించినందుకు పాడి కౌశిక్ రెడ్డి పై కేసులు పెట్టడం సిగ్గుచేటని ఆయన విమర్శించారు. ఈ నేపథ్యంలో పాడి కౌశిక్ రెడ్డి ఇంటికి వెళ్ళిన మాజీ మంత్రులు హరీష్ రావు, జగదీష్ రెడ్డి, బీఆర్ఎస్ ఇతర నేతలను అరెస్టు చేయడం కాంగ్రెస్ సర్కారు నిరంకుశత్వానికి నిదర్శనమని ఆయన నిప్పులు చెరిగారు. ఫిర్యాదు తీసుకునే ధైర్యం లేని ప్రభుత్వాన్ని తప్పు బడుతున్న ప్రజలు హింసాత్మక ఇందిరమ్మ రాజ్యం పై తిరగబడే రోజు ఎంతోకాలం లేదని ఆయన హెచ్చరించారు. పాడి కౌశిక్ రెడ్డి పై నమోదు చేసిన అక్రమ కేసులను వెంటనే ఎత్తివేయాలని, అరెస్టు చేసిన బీఆర్ఎస్ నాయకులను వెంటనే విడుదల చేయాలని జీవన్ రెడ్డి డిమాండ్ చేశారు.

## యూత్ కాంగ్రెస్ అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తా - అధ్యక్షుడు కేఆర్ దిలీప్ రాజ్



**విశ్వంభర, హనుమకొండ :** హనుమకొండ సుబేదారి క్యాంప్ కార్యాలయంలో వరంగల్ అర్బన్ జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షునిగా ఘన విజయం సాధించిన కేఆర్ దిలీప్ రాజ్ నేడు వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజుని మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు కేఆర్ దిలీప్ రాజ్ కి శాలువా కప్పి కేక్ కట్ చేయించి శుభాకాంక్షలు తెలియజేస్తూ ఆశీర్వదించారు. యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు కేఆర్ దిలీప్ రాజ్ మాట్లాడుతూ వరంగల్ అర్బన్ యూత్ కాంగ్రెస్ అభ్యర్థిగా కేఆర్ దిలీప్ రాజ్ అను నన్ను ఇంత భారీ మెజారిటీతో గెలిపించిన ప్రతి ఒక్క యూత్ కాంగ్రెస్ సైనికులకు ప్రతి ఒక్కరికి పేరుపేరునా నా యొక్క ధన్యవాదాలు , కృతజ్ఞతలు తెలియజేస్తూ అలాగే మా నాన్న గెలిచినా సంవత్సర కాలంలోనే మళ్లీ నేను యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడిగా గెలవడం నాకు చాలా సంతోషం అనిపిస్తుంది అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు మాజీ ప్రజప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ రాష్ట్రజిల్లా మండల గ్రామస్థాయి నాయకులు కార్యకర్తలు, పాల్గొన్నారు.

# అభివృద్ధి పనుల్లో అలస్వతం వహించొద్దు

### : ఎమ్మెల్యే దేవి రెడ్డి సుధీర్ రెడ్డి



**విశ్వంభర, ఎల్బీనగర్ :** అభివృద్ధి పనుల్లో అలస్వతం వహిస్తే సహించేది లేదని ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవి రెడ్డి సుధీర్ రెడ్డి అన్నారు. గురువారం హస్తినపురం డివిజన్ పరిధిలోని జయకృష్ణ ఎంక్లేవ్ నందు జరుగుతున్న అభివృద్ధి పనులను ఎల్.బి.నగర్ శాసనసభ్యులు దేవిరెడ్డి సుధీర్ రెడ్డి , మాజీ కార్పొరేటర్ పద్మశ్రీనివాస్ నాయక్ చే కలిసి పరిశీలించారు.ఈ సందర్భంగా సుధీర్ రెడ్డి మాట్లాడుతూ జయకృష్ణ ఎంక్లేవ్ నందు దాదాపు 3000 గజాల స్థలంలో దాదాపు 5 కోట్ల రూపాయల వ్యయంతో ఇంటిగ్రేటెడ్ స్విమ్మింగ్ పూల్,షటిల్ కోర్టు,ఇండోర్ జిమ్,ఆఫీస్ నిర్మించడం జరుగుతుంది అని తెలిపారు.దాదాపు 8 కోట్ల రూపాయల వ్యయం అవుతుంది అంచనా వేయడం జరిగింది అని, మొదటివిడతగా 5 కోట్ల రూపాయలు మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. పనులు చాలా నత్తనడకన నడుస్తున్నయాని అధికారుల మీద ఆగ్రహం వ్యక్తంచేశారు.నియోజకవర్గ పరిధిలోని ఉన్న స్విమ్మింగ్ పూల్స్ మరెక్కడా లేవని గుర్తు చేశారు. త్వరగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకొనిరావాలని తెలిపారు. కార్యక్రమంలో బి.ఎన్.రెడ్డి.నగర్ డివిజన్ భారస పార్టీ అధ్యక్షులు కటికరెడ్డి అరవింద్ రెడ్డి,కాలనీ అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి,నర్సింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఫిర్యాదుదారులతో శాంతియుతంగా ఉండండి



### ఏసీపీ కేవీపీ రాజు

**విశ్వంభర, మాడ్గుల:** రంగారెడ్డి జిల్లా మాడ్గుల పోలీస్ స్టేషన్ ను ఇబ్రహీంపట్నం ఏసీపీ కేవీపీ రాజు గురువారం తనిఖీ చేశారు . ఈ సంవత్సరం లొ అయిన క్రైమ్, సిబ్బంది పనితీరు, పలు రికార్డు ల పరిశీలన. పాత కేసులు ముఖ్యంగా లాంగ్ పెండింగ్ కేసులలో త్వరగా ఇన్వెస్టిగేషన్ పూర్తి చేయాలని సూచించారు. రెగ్యులర్ గా, ఎఫెక్టివ్గా , వెహికల్ చెకింగ్, విజిబుల్ పోలీసింగ్ చేయాలని సిబ్బందికి సూచించారు. ప్రజలతో స్నేహపూర్వకంగా, శాంతియుతంగా మెలగాలని సూచించారు. పిర్యాదిదారులతో మర్యాదపూర్వకంగా ఉండాలని సిబ్బందికి సూచించారు.

## యువ నాయకులు పార్టీ పటిష్టత కోసం పని చేయాలి

### - కల్వకుర్తి ఎమ్మెల్యే



**విశ్వంభర, కడ్తాల్:** కడ్తల్ మండల యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడుగా బోసు రవి తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా గత నెల జరిగిన యూత్ కాంగ్రెస్ ఎన్నికల్లో కల్వకుర్తి తాలూకాలో అత్యధిక మెజారిటీతో కడ్తాల్ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా విజయం సాధించారు. విజయం సాధించిన బోస్ రవి ని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి గురువారం ప్రత్యేకంగా అభినందించి శాలువాతో సన్మానించారు. యువతకు అన్ని విధాలుగా అండగా ఉంటానని, ఏ సమస్య గాని తన దృష్టికి వచ్చిన తక్షణమే పరిష్కరించి ఎల్లవేళలా అండగా ఉంటానని తెలియజేశారు. పార్టీ కోసం ఎల్లవేళలా కృషి చేస్తానని తెలిపారు.యూత్ కాంగ్రెస్ ఎన్నికలలో సహకరించిన ప్రతి ఒక్కరికి బోసు రవి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పిసిసి కార్యవర్గ సభ్యులు శ్రీనివాస్ గౌడ్, శ్రీనివాస్ రెడ్డి, డోకూరు ప్రభాకర్ రెడ్డి, బిచ్చ నాయక్, లక్పతి నాయక్, హనుమనాయక్, నరేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

### ప్రజా పాలనా ఉత్సవంలో భాగంగా

## ప్రపంచ మృత్తికా (నేల) దినోత్సవం



**విశ్వంభర, రామన్నపేట:** యాదాద్రి భువనగిరి జిల్లా, రామన్నపేట మండల కేంద్రంలోని రైతు వేదికలో ప్రజాపాలన ఉత్సవాల్లో భాగంగా ప్రపంచ మృత్తికా (నేల) దినోత్సవం సందర్భంగా మండల వ్యవసాయ అధికారి, సహాయ అధికారుల ఆద్వర్యంలో రైతులకు అవగాహన శిబిరం నిర్వహించారు. ప్రస్తుతం భూసారం చాలా తక్కువగా ఉందని, లెక్కకు మించి రసాయణ ఎరువుల వాడకం వల్ల భూసారం క్షీణించి చౌడు నేలలుగా మారే ప్రమాదం ఉందని, భూసార పరీక్షలు చేయించి తగిన మోతాదులో మాత్రమే ఎరువులు వాడకం చేయాలని తెలిపారు. ఎరువుల వాడకం, భూసార పరీక్షల గురించి రైతులకు అవగాహణ కల్పించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# రక్తహీనత హెల్త్ క్యాంప్

**విశ్వంభర, మహబూబాబాద్ :** రక్తహీనత హెల్త్ క్యాంప్ భారత్ వికాస్ ప్రెసిడెంట్ భారత్ వికాస్ పరిషత్, మానుకోట శాఖ ఆధ్వర్యంలో ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల యందు అనీమియా ముక్తభారత్ (రక్తహీనత) హెల్త్ క్యాంప్ నిర్వహించారు. 300 మంది కళాశాల విద్యార్థులకు రక్త పరీక్షలు నిర్వహించి హిమోగ్లోబిన్ 10 శాతం లోపు ఉన్న వారికి ఐరన్ టాబ్లెట్ ఇచ్చారు. అదేవిధంగా ప్రతి ఒక్కరూ డైట్ ఫాలో కావాలని ఆకుకూరలు, కూరగాయలు, పండ్లు, బెల్లం తో కూడిన పల్లి పట్టీలు, నువ్వుల ఉండలు మరియు పౌష్టికాహారం తీసుకుని ఇమోగ్లోబిన్ పర్సంటేజ్ పెంచుకోవాలని సూచించారు. రక్తహీనత ఉన్నవారికి అలసట రావడం నీరసంగా ఉండడం చెమటలు రావడం మరియు రుతుక్రమము సరిగా రాకపోవడం జరుగుతుంది. కావున పౌష్టికాహారం తీసుకుని ఆరోగ్యవంతులుగా ఉండాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నాగరాజు , రామకృష్ణ , జయప్రకాశ్ లోయ , వివి నాగేందర్, ఎన్ ప్రభాకర్ రెడ్డి, ఏం విశ్వనాథం పూనంచంద మల్పాని, ,సదానందం, కళాశాల సిబ్బంది హెల్త్ స్టాఫ్, ఉపేందర్ , సిస్టర్ అరుణ ఆశలు, పద్మ, కోమలత మొదలగువారు పాల్గొన్నారు.



# సీఎం కప్ 2024 క్రీడా పోటీలు

- అన్ని విభాగాలలో సూర్యాపేట ముందుండాలి
- గ్రామ పంచాయతీ స్థాయిలో 7, 8 తేదీలలో
- మండల, పురపాలక స్థాయిలో 10 నుండి 12 వరకు
- జిల్లా స్థాయిలో 16 నుండి 21 వరకు
- రాష్ట్రస్థాయిలో డిసెంబర్ 27 నుండి పోటీలు




సూర్యాపేట: సీఎం కప్ 2024 లో 36 క్రీడ విభాగాల్లో సూర్యాపేట జిల్లానే ముందుండాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ తెలిపారు. గురువారం కలెక్టర్ కాన్ఫరెన్స్ హాల్ నుండి వైబెక్స్ ద్వారా సంబంధిత అధికారుల తో కాన్ఫరెన్స్ నిర్వహించారు. సూర్యాపేట జిల్లాలో పంచాయతీ, మండల, జిల్లా స్థాయి, క్రీడల నిర్వహణ పట్ల సంబంధిత శాఖల అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని, అన్ని క్రీడా విభాగాలలో సూర్యాపేట ముందుండేలా చూడాలన్నారు. జిల్లాలోని 23 మండలాలలో క్రీడల్లో పాల్గొన్న విద్యార్థులు రిజిస్ట్రేషన్ చేపట్టాలని సూచించారు. ఆసక్తి గల క్రీడాకారులు తమ పేరును ఈ వెబ్సైట్లో http://cmcup2024.telangana.gov.in లో దరఖాస్తు చేసుకోవలసిందిగా కలెక్టర్ సూచించారు. ఆట స్థలాల్లో అన్ని మౌలిక వసతులు కల్పించాలని కలెక్టర్ సూచించారు. జిల్లాలోని ప్రతి మండల, పురపాలక స్థాయి ఒక కమిటీని, జిల్లా స్థాయికి ఒక కమిటీని ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. క్రీడల నిర్వహణలో సమన్వయంతో కలిసి పనిచేయాలని కలెక్టర్ తెలిపారు. మండల స్థాయిలో అతలిటిక్స్, ఫుట్బాల్ ,వాలీబాల్, కబడ్డీ, కోకో, యోగ ,జిల్లా స్థాయిలో అథ్లెటిక్స్, బ్యాడ్మింటన్, బాక్సింగ్, స్విమ్మింగ్, రెస్లింగ్, బాస్కెట్బాల్ ,హ్యాండ్ బాల్, ఫుట్బాల్, వాలీబాల్ ,కబడ్డీ, కోకో ,యోగ ,చెస్ ,బేస్బాల్ ,నెట్ బాల్ ,కిక్ బాక్సింగ్, సైక్లింగ్, జూడో, బిలియర్డ్స్ స్నూకర్ ఉంటాయని తెలిపారు. క్రీడా ప్రాంగణాలలో మెడికల్ శిబిరం ఏర్పాటు చేయాలన్నారు. పంచాయతీ స్థాయిలో 7 ,8 తేదీలలో మండల మరియు పురపాలక స్థాయిలో 10 నుండి 12 వరకు, జిల్లా స్థాయి 16 నుంచి 21 వరకు రాష్ట్రస్థాయి డిసెంబర్ 27 నుండి జనవరి 2 వరకు క్రీడలు ఉంటాయని తెలిపారు.ఈ వేబెక్స్ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా యువజన క్రీడల అధికారి జి రామచంద్రరావు ,డీ ఆర్ డీ ఓ వీవీ అప్పారావు, డీపీఓ నారాయణరెడ్డి, సీపీఓ ఎల్ కిషన్, డీటీడీఓ శంకర్, రెవెన్యూ డివిజన్ల అధికారులు, తాహసీల్దార్లు, సంబంధించి అధికారులు మండల స్థాయిలో పాల్గొన్నారు.

## బైకులను దొంగలించిన వ్యక్తి అరెస్టు



**విశ్వంభర, మేడిపల్లి ;** మేడ్చల్ జిల్లా మేడిపల్లి పిఎస్ పరిధి లో వాహన తనిఖీ చేస్తుండగా బందరి లతీఫ్ అనే వ్యక్తి బుల్లెట్ బండి పై అనుమానాస్పదం గా కనిపించడం తో ఆ వ్యక్తిని పట్టుకొని పోలీసులు విచారించగా మేడిపల్లిలో బుల్లెట్ బండిని దొంగతనం చేశానని పోలీసులకు తెలిపాడు. అలాగే మూడు పల్సర్ బండ్లను కూడా దొంగలించారని చెప్పగా అతన్ని పోలీసులు అదుపులో తీసుకొని బండ్లను స్వాధీనం చేసుకొని గురువారం చర్లపల్లి జైలుకు పంపించారు. ఇతడు నాగార్జునసాగర్ నివాసి అని పోలీసులు తెలిపారు.

## యువజన కాంగ్రెస్ మండల కార్యదర్శిగా సత్యనారాయణ



**విశ్వంభర, నల్గొండ :** యువజన కాంగ్రెస్ మండల కార్యదర్శిగా డిండి మండలం నిజాం నగర్ గ్రామానికి చెందిన వింజమూరి సత్యనారాయణ ఎన్నికైనట్లు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ అవకాశానిచ్చిన దేవరకొండ ఎమ్మెల్యే బాలు నాయక్, మండల అధ్యక్షుడు నల్లవెల్లి రాజేష్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు దొంతినేని వెంకటేశ్వరరావు,యువజన కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు కొర్ర రాంసింగ్ నాయక్, నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు కిన్నెర హరికృష్ణ, యువజన కాంగ్రెస్ నాయకులకు, పలువురు ముఖ్య నేతలకు కాంగ్రెస్ పార్టీ శ్రేణులకు, గ్రామస్థాయి నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. మండలంలోని యూత్ కాంగ్రెస్ బలోపేతానికి తన వంతు కృషి చేస్తానన్నారు.

## ముద్దగౌని రామ్మోహన్ గౌడ్ ను కలిసిన గుర్రం శ్యామ్ చరణ్ రెడ్డి



**విశ్వంభర, ఎల్బీనగర్ :** తెలంగాణ రాష్ట్ర యూత్ కాంగ్రెస్ ఎన్నికల్లో రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన గుర్రం శ్యామ్ చరణ్ రెడ్డి గురువారం సాయంత్రం ఎల్బీ నగర్ కంటెస్టెడ్ ఎమ్మెల్యే , కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ముద్దగౌని రామ్మోహన్ గౌడ్ ను బి.ఎన్.రెడ్డి నగర్ లో వారి నివాసం లో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా రామ్మోహన్ గౌడ్ శ్యామ్ చరణ్ రెడ్డిని శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.

## యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షునిగా మట్ట భరత్ గౌడ్



**విశ్వంభర, వెల్దండ :** వెల్దండ మండల యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షునిగా మండల కేంద్రానికి చెందిన మట్ట భరత్ గౌడ్ ఎన్నికయ్యారు. సందర్భంగా ఇటీవలే యూత్ కాంగ్రెస్ కు ఎన్నికలు జరగగా ఆ ఎన్నికలలో మట్ట భరత్ గౌడు కు 486 ఓట్లు రాగా , రాత్లావత్ మహేష్ కు 60 ఓట్లు వచ్చాయి. అదే విధంగా ఏకుల పరమేశ్ కు 26 ఓట్లు వచ్చాయి. అధ్యక్షునిగా భరత్ , ఉపాధ్యక్షులుగా మహేష్, కార్యదర్శిగా ఏకుల పరమేష్ ఎన్నికైనట్లు నాయకులు తెలియజేశారు.

## ఆంగ్లంపై పట్టు ఎంతో ఆవశ్యకం: డా. కృష్ణ ప్రసాద్



**విశ్వంభర, నాగోల్ :** ఆంగ్ల భాష పై పట్టు సాధిస్తే అవకాశాలు పుష్కలంగా లభిస్తాయని డాక్టర్ కృష్ణ ప్రసాద్ అన్నారు. గురువారం ఎల్బీనగర్ చింతలకుంట నందు (ఎమ్ ఒ సి )మాస్టర్ ఓరియంట్ కాంటెక్స్ట్ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా డాక్టర్ కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ అంతర్జాతీయ భాష ఆంగ్లంపై నేటి విద్యార్థులు అవగాహన కలిగి వుండాలి అని అన్నారు.ఆ దిశగా విద్యార్థినీ విద్యార్థులను ఉత్తేజపరచడానికై,ప్రతిభను వెలికితీయటానికై నారాయణ విద్యాసంస్థ ,ఓ సీ ఎల్ బిన్ శాఖ ,చింతలకుంట,ఎల్ బి నగర్ నిర్ణయం తీసుకోవడం గొప్ప విషయం అన్నారు. ఈ కార్యక్రమంలో నారాయణ విద్యాసంస్థ వివిధ శాఖల విద్యార్థులు పాల్గొని ఆంగ్లంపై వారికున్న ప్రతిభా పాటవాలను నుగొప్పగా ప్రదర్శించారు. అనంతరం ప్రతిభ కనపరచిన విద్యార్థులకు ప్రశంశా పత్రాలను, బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో నారాయణ పాఠశాలల జీఎం గోపాల్ రెడ్డి,ఏజిఎం హేమాంబర్,ఆర్ఐ రవిప్రసాద్,ప్రిన్సిపాల్ రాజేశ్వరి దేవి,ఆర్ అండ్ డి డిపార్ట్మెంట్,సాఫ్ట్ స్కిల్స్ డిపార్ట్మెంట్,కో ఆర్డినేటర్స్, ఏఓ ఫణిందర్ పాల్గొన్నారు.

## నిరుపేదల అభివృద్ధియే లక్ష్యంగా కాంగ్రెస్

### -ఎమ్మెల్యే డా.భూక్యా మురళీ నాయక్




**విశ్వంభర, మహబూబాబాద్ :** నిరుపేదల అభివృద్ధియే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పని చేస్తుందని మహబూబాబాద్ శాసనసభ్యులు డా.మురళీ నాయక్ అన్నారు. ప్రజా పాలన విజయోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే డా.భూక్యా మురళీ నాయక్ . గూడూరు మండల కేంద్రంలో ఎంపీడీవో కార్యాలయంలో నిర్వహించిన ప్రజా పాలన విజయోత్సవాలలో భాగంగా 5వ రోజు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇందిరమ్మ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత పక్షమ పథకాలు అమలు చేస్తున్నామని గృహజ్యోతి,మహాలక్ష్మి, ఉచిత గ్యాస్, రైతులకు రెండు లక్షల రూపాయల రుణమాఫీ,సన్న వడ్లకు 500 మద్దతు ధర,ఒక్క సంవత్సర పాలనలోనే వేలాది ఉద్యోగాలఇచ్చామని, 22 శాతం ఉన్న నిరుద్యోగాన్ని 18 శాతానికి తగ్గించిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఇందిరమ్మ పాలనది అని అన్నారు.

## పత్తి రైతులలో ఆందోళన వద్దు.. కొనుగోళ్లు ఆపలేదు : ఆమనగల్లు ఏవో శ్రీనివాస్



**విశ్వంభర, ఆమనగల్లు :** సీసీఐ కొనుగోలు కేంద్రాలలో రైతులు పత్తిని విక్రయించి ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర పొందగలరని ఆమనగల్లు ఏవో శ్రీనివాస్ తెలియజేశారు. మరోనెలరోజుల పాటు సీసీఐ కేంద్రాల ద్వారా పత్తి కొనుగోలు చేయడం జరుగుతుంది. రైతులు ఎవరు ఆందోళన చెందవద్దు. సీసీఐ కొనుగోలు కేంద్రాలు మూసి వేస్తున్నారన్న దుష్ప్రచారాన్ని నమ్మి రైతులు మోసపోవద్దు . జిన్నింగ్ మిల్లులో పత్తినిల్వలు పేరుకుపోవడం వల్ల తాత్కాలికంగా మూడు మిల్లుల్లో కొన గోళ్లను తగ్గించారే తప్ప నిలిపివేయలేదు . మూడు జిన్నింగ్ మిల్లుల లోని సీసీఐ కేంద్రాల ద్వారా ప్రతి రోజు 3వేల క్వింటాళ్ల పత్తి కొనుగోలు చేస్తున్నారు . రైతులు పత్తి దిగుబడి పూర్తి స్థాయిలో సీసీఐ కొనుగోలు కేంద్రాల ద్వారా సేకరించడం జరుగుతుంది . పత్తి విక్రయానికి సంబంధించి నవంబర్ 27వ తేది వరకు రైతుల ఖాతాలలో డబ్బులు జమ చేయడం జరిగింది. ఎవరికైన డబ్బులు పడకపోతే మార్కెట్ కార్యాలయాన్ని సంప్రదించి వివరాలు తెలుసుకోగలరని ఆమనగల్లు వ్యవసాయ అధికారి శ్రీనివాస్ రెడ్డి తెలియజేశారు.

## ప్రజా పాలన అంటే ప్రశ్నించే గొంతు నొక్కడమేనా

### తన్నీరు హరీష్ రావు అక్రమ అరెస్టును ఖండించిన సబిత



**విశ్వంభర, ఎల్బీనగర్ :** ప్రజా పాలన అంటే ప్రశ్నించే గొంతు ను నొక్కడంమేనా అని మాజీ మంత్రి, మహేశ్వరం శాసన సభ్యురాలు పటోళ్ల సబితా ఇంద్రా రెడ్డి అన్నారు. గురువారము హరీష్ రావును అరెస్టు చేసిన నేపథ్యంలో గచ్చిబౌలి పోలీస్ స్టేషన్ కి వెళ్లి వారిని పరామర్శించారు. అనంతరం సబిత ఇంద్రా రెడ్డి మాట్లాడుతూ ఇందిరమ్మ రాజ్యం పేరుతో తెలంగాణను రావణకాష్టం చేస్తున్న రేవంత్ రెడ్డి అని ఏడాది కాలం ప్రజలకు చేసింది ఏమీ లేదు. బీఆర్ఎస్ నేతల ఇంటికి వెళ్లి అక్రమ అరెస్ట్లు చేసి, నిర్బంధాలతో పాలన కొనసాగించవచ్చును కుంటే అది మీ భ్రమే. ఎన్ని కేసులు పెట్టినా, ఎన్ని అక్రమ నిర్బందాలు చేసిన ప్రభుత్వాన్ని ప్రశ్నించే వాళ్లు మరింత మంది పుట్టుకొస్తారు అని అన్నారు. అక్రమంగా అదుపులోకి తీసుకున్న మాజీ మంత్రి, ఎమ్మెల్యేలు తన్నీరు హరీష్ రావు, మండలి ప్రతిపక్షనాయకులు మధుసూదనాచారి, ఎమ్యెల్యేలు కొత్త ప్రభాకర్ రెడ్డి, వివేక్,ఎమ్మెల్సీ శంబిపూర్ రాజు, పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి, బి ఆర్ ఎస్ నాయకులు శంకర్ నాయక్, పెద్ది సుదర్శన్, ఎర్రోళ్ల శ్రీనివాస్, దేవి ప్రసాద్, డా.కురువ విజయ్ కుమార్ తదితరులను అరెస్టు చేసి గచ్చిబౌలి పోలీసు స్టేషన్ తరలించిన నేపథ్యంలో మాజీ మంత్రి, మహేశ్వరం నియోజకవర్గం శాసనసభ్యురాలు పటోళ్ల సబితా ఇంద్రారెడ్డి గచ్చిబౌలి పోలీస్ స్టేషన్కు వెళ్లి పరామర్శించారు.

## కాంగ్రెస్ ఆరు గ్యారంటీల గారడి



**విశ్వంభర, మెట్పల్లి :** బీజేపీ అసెంబ్లీ కన్వీనర్ చర్చపల్లి సుఖేందర్ గౌడ్ జిల్లా ప్రధాన కార్యదర్శి యాదగిరి బాబు జిల్లా అధికార ప్రతినిధి వడ్డేపల్లి శ్రీనివాసన్ బిజేపి పట్టణ అధ్యక్షులు బొడ్ల రమేష్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ ఏడాది పాలన వైఫల్యాలపై మెట్ పల్లి కోదండ రామాలయం నుండి కోరుట్ల వరకు బైక్ ర్యాలీ తీశారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల సమయంలో మేనిఫెస్టోలో పెట్టిన ఆరు గ్యారంటీలో అందులో ఒక మహాలక్ష్మి పథకం తప్ప మిగిలిన మిగిలిన ఐదు పథకాలు అమలుకు నోచుకోలేదు. ఈ సంధర్భంగా బిజేపి పట్టణ అధ్యక్షులు బొడ్ల రమేష్ రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలపై మాట్లాడుతూ పలు అంశాలను లేవనెత్తారు. ముత్యం పేట షుగర్ ఫ్యాక్టరీని ఎన్నికల సమయంలో తెరిపిస్తామని మాట ఇచ్చారు. కానీ ఇంతవరకు దాని ఊసే లేదు. రైతు భరోసా ఇప్పటివరకు అమలు లేదు. రైతు బీమా కూడా ఇప్పటివరకు అమలు లేదు. ప్రతి మహిళకు 2500/ చేయూత పథకం కూడా అమలుకు నోచుకోలేదు. కళ్యాణ లక్ష్మి పథకంలో భాగంగా అదనంగా ఇస్తామన్న తులం బంగారం ఇంతవరకు ఇవ్వడం లేదు. నిరుద్యోగ యువత కు భృతి 3016/ఇవ్వడం లేదు. ఉన్నత చదువులు చదివే విద్యార్థినిలకు స్కూటీ, ల్యాప్ టాప్ పథకం కూడా ఇప్పటివరకు అమలు చేయడం లేదు. ఫీజు రీయింబర్స్ మెంట్ లేదు, స్కాలర్ షిప్ లు లేవు. ఆసరా మరియు వృద్ధాప్య పెన్షన్లు పెంచి ఇస్తామన్న 4000/ రూపాయలు ఇంతవరకు నోచుకోలేదు. హామీలు హాంఫట్ అయినయ్ గ్యారంటీలు గాయబైనవి, లా & ఆర్డర్ అదుపు తప్పింది. అరాచక శక్తులు విజృంభిస్తున్నాయ్ అని విమర్శించారు.

### ఆర్ బిపి మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో

## పుస్తె మెట్టెలు అందజేత

**విశ్వంభర, సిద్దిపేట :** గజ్వేల్ పట్టణ కేంద్రంలో గురువారం ఆర్.బి.పి మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఇటిక్యాల తాజా మాజీ సర్పంచ్, ఆర్యవైశ్య మహాసభ సిద్దిపేట జిల్లా వాసవి సేవాదళ్ అధ్యక్షుడు రావికంటి చంద్రశేఖర్ ఆధ్వర్యంలో నవ వధూవరుల వివాహానికి పుస్తే మెట్టలు అందజేశారు, ఈ కార్యక్రమంలో పాల్గొన్న నాచారం దేవస్థానం మాజీ డైరెక్టర్ నంగునూరి సత్యనారాయణ మాట్లాడుతూ మానవసేవే మాధవసేవ అని ఆర్ బి పీ మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో వివిధ సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ ఆడపిల్లల వివాహానికి పుస్తె మట్టెలు అందజేస్తూ పలువురికి ఆదర్శంగా నిలుస్తున్నారు రావికంటి చంద్రశేఖర్ అని 92వ పుస్తె మట్టెల పంపిణీ కార్యక్రమం రాయపోల్ మండల కేంద్రానికి చెందిన ఆర్యవైశ్య కుటుంబం ఉప్పల బాలమణి రాజయ్య కుమారుడు శివ వివాహం నిజామాబాద్ కు చెందిన పోల్ అనిత యాదగిరి కుమార్తె లావణ్య వివాహానికి పుస్తే మట్టెలు అందజేసిన రావికంటి చంద్రశేఖర్ ను అభినందించారు.



## డ్రగ్స్, సైబర్ నేరాలపై అవగాహన



**విశ్వంభర, మునగాల:** ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ ఆదేశాల మేరకు మునగాల ఎస్ఐ ప్రవీణ్ కుమార్ ఆకుపాముల లోని బాలుర గురుకుల పాఠశాల మరియు కళాశాల లో సైబర్ నేరాలపైన, గంజాయి, డ్రగ్స్ మత్తుమందులపై, పోలీసు కళాభృందం తో విద్యార్థులకు అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు.ఎస్ఐ ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ అధ్వర్యంలో సైబర్ నేరాలపై, గంజాయి డ్రగ్స్ మత్తు మందులు, గుట్కాపై పటిష్టంగా పని చేస్తున్నామని తెలిపారు. ప్రతి గ్రామంలో, స్కూల్లు, కళాశాలలో చదువుకునే విద్యార్థులు, యువతి యువకులు ఇంటర్నెట్ ను సద్వినియోగం చేసుకోవాలి, సైబర్ మోస గాళ్ళ వల్ల మోసాలకు గురి కావద్దు, బ్యాంక్ ఖాతా, ఏటీఎం కార్డ్ వివరాలు, ఓటీపీ వివరాలు ఇతరులకు తెలపవద్దు, ఇతరులు ఆశ చూపితే వాటికి ఆకర్షితులు కావొద్దు. మెసేజ్ లలో వచ్చే బ్లూ లింక్ అనుసరించి వ్యక్తిగత వివరాలు నమోదు చేయవద్దు అని కోరినారు. సైబర్ మోసాలపై 1930 టోల్ ఫ్రీ నంబర్ కు పిర్యాదు చేయాలని అన్నారు. అలాగే వేధింపులపై 100 కు సమాచారం ఇవ్వాలని తెలిపారు. వ్యక్తిగత సమాచారం, బ్యాంకు వివరాలు, ఏటీఎం పిన్ నెంబర్లు, సోషల్ మీడియాలో బహిర్గతం చేయొద్దన్నారు. వ్యక్తిగత ఫోటోలను డీపీ లుగా పెట్టుకోవద్దని చెప్పారు.మొబైల్ యాప్ లలో వచ్చేటువంటి అనవసరమైన బ్లూ లింకులను క్లిక్ చెయ్యొద్దు అని తెలిపారు. యువత చెడు వ్యసనాల బారిన పడొద్దు అన్నారు.గంజాయి మత్తుమందులకు సంబంధించిన సమాచారం ఎవరికైనా తెలిస్తే తప్పకుండా పోలీస్ వారికి సమాచారం ఇవ్వాలని తెలియజేశారు. డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనాన్ని నడపవద్దు, ట్రాఫిక్ రూల్స్ ను అతిక్రమించొద్దు అని అన్నారు. యువత లోన్ యాప్ లకు దూరంగా ఉండాలన్నారు. సామాజిక మాధ్యమాలకు రక్షణగా బలమైన పాస్వర్డ్లు పెట్టుకోవాలని అన్నారు. అనంతరం పోలీసు కళా బృందం వారు చక్కటి సాంస్కృతిక, పాటలతో విద్యార్థులకు అవగాహన కల్పించారు . ఈ కార్యక్రమం నందు గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ శోభారాణి, అసిస్టెంట్ ప్రిన్సిపల్, గోపాలకృష్ణ, వార్డెన్ నరేష్ కళాబృందం ఇంచార్జ్ యల్లయ్య, గోపయ్య, గురులింగం, క్రిష్ణ,చారి, నాగర్జున మరియు విద్యార్థులు ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## కోరుట్ల ఎమ్మెల్యే పై అనుచిత వ్యాక్యలు చేస్తే ఊరుకునేది లేదు

### ఖబర్దార్ జువ్వాడి కృష్ణరావు




**విశ్వంభర, మెట్ పల్లి ;** మెట్ పల్లి పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో బీఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ ఎమ్మెల్యే సంజయ్ సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో మాట్లాడిన విషయంలో తప్పేముందని ప్రజల్లో ఉన్న నిజాన్ని నికచ్చిగా ఎమ్మెల్యే వివరించారని తెలిపారు. సీఎంని విమర్శిస్తే ఊరుకునేది లేదని బెదిరింపు రాజకీయాలు చేస్తున్న జువ్వాడి కృష్ణారావు ప్రజల్లో మీ స్థాయి ఎంత ఇప్పటివరకు మీ మొత్తం రాజకీయాల్లో కనీసం వార్డ్ మెంబర్ గా కూడా ఎన్నిక కాలేరని ఆగ్రహం వ్యక్తం చేసారు. గడిచిన 10 సంవత్సరాల కాలంలో సీఎంఆర్ఎఫ్, కళ్యాణ లక్ష్మి, ఆసరా పెన్షన్ ల పంపిణిలో దేశంలోనే తెలంగాణ రాష్ట్రం కెసిఆర్ పాలనలో మొదటి స్థానంలో నిలిచిందని ఆ ఘనత మా బీఆర్ఏస్ నాయకులకే దక్కుతుందని నువ్వా మా నాయకులను విమర్శించేదని తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు బంగారు కాళ్ళ కిషోర్, అంగడి పురుషోత్తం, టిఆర్ఎస్వి రాష్ట్ర నాయకులు నాని ,మెండే రమేష్ , పీసు తిరుపతి రెడ్డి , సంగం సాగర్,ఓజ్జల శ్రీనివాస్ బీఆర్ఎస్ యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మదర్ థెరిస్సా సేవారత్న అవార్డ్ అందుకున్న వల్లంకొండు సాయి సుదర్శన్ రావు




**విశ్వంభర, నంద్యాల :** ఆళ్ళగడ్డ నియోజకవర్గం చాగలమర్రి గ్రామంలో గత 4 సంవత్సరాలుగా స్వచ్ఛందంగా నిస్వార్థ సేవ చేస్తున్నటువంటి అనాధ రక్షక్ సేవా ఫౌండేషన్ సంఘ సేవకులకు కడప జిల్లా పోరుమామిళ్ల పట్టణంలోని మదర్ థెరిస్సా ఫౌండేషన్ వారు అంతర్జాతీయ స్వచ్ఛంద సేవకుల దినోత్సవం సందర్భంగా మథర్ థెరిస్సా సేవా రత్న పురస్కారం అందించారు. స్వచ్ఛందంగా సేవ చేసేటువంటి ప్రతి ఒక్కరిని అభినందించాలనే సంకల్పంతో గురువారం స్వచ్ఛంద సేవకులకు అవార్డ్స్ తో సత్కరించారు. ఈ సందర్భంగా అనాధ రక్షక్ సేవా ఫౌండేషన్ వ్యవస్థాపకుడు వల్లంకొండు సాయి సుదర్శన్ రావు సంఘ సేవకులు ఏపి ఫుడ్ కమిషన్ చైర్మన్ చిత్తా విజయ ప్రతాపరెడ్డి , చిత్తా రవి ప్రకాష్ రెడ్డి , చిత్తా శేఖర్ రెడ్డి చేతుల మీదుగా మథర్ థెరిస్సా సేవారత్న అవార్డ్ అందుకోవడం జరిగినది. పురస్కారం అందుకున్న అనంతరం సాయి సుదర్శన్ రావు మాట్లాడుతూ ప్రతిఫలం ఆశించకుండా నిస్వార్థంగా సేవ చేస్తూ సేవలో సంతోషాన్ని వెతుక్కుంటూ జీవనం సాగిస్తూ పెద్దలు తల్లి తండ్రులు నేర్పిన మంచి మాటలు ఆచరిస్తూ ముందుకు సాగుతూ చాలా ఆనందంగా ఉందన్నారు. ఈ పురస్కారమే కాకుండా గతంలో కూడా చాలా పురస్కారాలు పలు రకాల స్వచ్ఛంద సంస్థల వారు పిలిచి సత్కరించారన్నారు. అవన్నీ కూడా జన్మనిచ్చిన తల్లిదండ్రులు ఆధ్యాత్మికంగా విద్య నేర్పిన సద్గురువుల యొక్క గొప్పతనమని సాయి సుదర్శన్ రావు తెలిపారు.

## నారాయణ,శ్రీ చైతన్య విద్యాసంస్థలను రద్దు చేయాలి

### పీడీఎస్‌యూ




**విశ్వంభర, సూర్యపేట:** వరుసగా విద్యార్థుల ఆత్మహత్యలకు కారణం అవుతున్న నారాయణ, శ్రీచైతన్య విద్యాసంస్థలను రాష్ట్రవ్యాప్తంగా రద్దు చేయాలని పి.డి.ఎస్.యు ఆధ్వర్యంలో సూర్యాపేట జిల్లా కేంద్రం లోని 60 ఫిట్స్ రోడ్డులో ప్రభుత్వ దిష్టిబొమ్మ దగ్ధం చేయడం జరిగింది.ఈ సందర్భంగా పి.డి.ఎస్.యు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు పుల్లూరి సింహాద్రి, ఎం.చంద్రరావు మాట్లాడుతూ వరుసగా రాష్ట్రంలో నారాయణ, శ్రీ చైతన్య విద్యా సంస్థలలో విద్యార్థుల ఆత్మహత్యలు చేసుకుంటున్నారని, కనీస సౌకర్యాలు లేకుండా నడుపుతున్నారని, ర్యాంకుల కోసం, మార్కుల కోసం ధనార్జనే ధ్యేయంగా విద్యార్థులను మానసికంగా ఇబ్బందులకు గురి చేస్తున్నారని , ప్రతి సంవత్సరం వందల మంది చనిపోతున్నారని, రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి శ్రీ చైతన్య , నారాయణ విద్యాసంస్థలను రద్దు చేయాలని, అలాగే రాష్ట్రంలో అన్ని ప్రభుత్వ, ప్రైవేటు విద్యాసంస్థలకు సంబంధించినటువంటి హాస్టల్స్ లో ఫుడ్ సేఫ్టీ కమిటీలు వేసి నాణ్యమైన భోజనం విద్యార్థులకు అందించాలని,పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్, ఫీజు రీయింబర్స్మెంట్ లు తక్షణమే విడుదల చేయాలని అన్నారు.చనిపోయినటువంటి విద్యార్థులకు న్యాయం చేయాలని, విద్యాశాఖ మంత్రిని వెంటనే నియమించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పి.డి.ఎస్.యు డివిజన్ ప్రధాన కార్యదర్శి, పిడమర్తి భరత్, నాయకులు సంధ్య మానస, స్వప్న, నందిని, వర్షిత, మహేష్, పవన్, వినయ్, సాయి , వేణు తదితరులు పాల్గొన్నారు.

## అంబుజా సిమెంట్ ఫ్యాక్టరీని రద్దు చేయించాలని ఎమ్మెల్సీ కోదండరాంకు వినతిపత్రం



**విశ్వంభర, రామన్నపేట:** యాదాద్రి భువనగిరి జిల్లా, రామన్నపేట మండల కేంద్రంలో ఏర్పాటు చేస్తున్న ఆదాని కంపెనీ అంబుజా సిమెంట్ ఫ్యాక్టరీ రద్దు గురించి ప్రొఫెసర్ కోదండరాం, రాష్ట్ర ఎమ్మెల్సీకి వినతి పత్రం ఇచ్చి కంపెనీ ఏర్పాటును తక్షణమే రద్దు చేయించాలని, రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి, రామన్నపేట మండల ప్రజల యొక్క ఆరోగ్యాలను కాపాడాలని, ఈ ప్రాంత ప్రజల మనోభావాలను పరిగణనలోకి తీసుకుని కంపెనీ రద్దు చేయించాలని, రామన్నపేట అఖిలపక్ష నాయకులు వినతి పత్రం అందజేశారు.

## బాధ్యతలు చేపట్టిన పంచాయతీ కార్యదర్శి సీహెచ్ జనరంజన్



**విశ్వంభర, ఆత్మకూరు(ఎం) :** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం తిమ్మాపురం గ్రామ పంచాయతీకి బదిలీపై వచ్చి గురువారం రోజు భాధ్యతలు చేపట్టిన పంచాయతీ కార్యదర్శి సీహెచ్ జనరంజన్. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామ పంచాయతీ సిబ్బంది, గ్రామ యూత్, స్వచ్ఛంద సేవా కార్యకర్తలు, గ్రామ ప్రజలు గ్రామ అభివృద్ధి కోసం సహకారం అందించాలనీ కోరారు.

## టాప్-100 నగరాల్లో భారత్ నుంచి ఒకే ఒక్క సిటీ




**న్యూఢిల్లీ:** ప్రపంచంలోని అత్యంత ఆకర్షణీయమైన వంద నగరాల జాబితా 2024లో భారత్ నుంచి ఒకే ఒక్క నగరానికి చోటు దక్కింది. ఇక ఎప్పటిలానే వరుసగా నాలుగో ఏడాది కూడా ఫ్యాషన్ రాజధాని పారిస్ 17 మిలియన్లకుపైగా ఇన్‌బౌండ్ అరైవల్స్‌తో టాప్ ప్లేస్‌లో నిలిచింది. డాటా అనలిటిక్స్ కంపెనీ యూరోమోనిటర్ ఇంటర్నేషనల్ విడుదల చేసిన తాజా జాబితాలో మాడ్రిడ్, టోక్యో వరుసగా రెండు, మూడు స్థానాల్లో నిలిచాయి. ఈ జాబితాలో ఇండియా నుంచి చోటు దక్కించుకున్నదిల్లీ 74వ స్థానంలో నిలిచింది.

## రైతులకు అండగా కూటమి సర్కార్

### ఏపీ మంత్రి అచ్చెన్నాయుడు



**విశ్వంభర, అమరావతి:** రైతులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా కూటమి ప్రభుత్వం అండగా నిలుస్తుందని ఆంధ్రప్రదేశ్ మంత్రి కే అచ్చెన్నాయుడు చెప్పారు. ప్రకృతి విపత్తులు, తుఫానులతో దెబ్బ తిన్న ధాన్యం కూడా తమ ప్రభుత్వం కొనుగోలు చేస్తుందన్నారు. వ్యవసాయంపై చర్చకు వచ్చేందుకు ధైర్యం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నేతలకు ఉందా? అని ప్రశ్నించారు. గతంలో ధాన్యం సేకరించి, రైతులకు డబ్బు చెల్లించే పరిస్థితి లేదని ఆరోపించారు. వ్యవసాయం, దాని అనుబంధ రంగాలను వైఎస్ఆర్సీపీ ప్రభుత్వం నాశనం చేసిందన్నారు. వ్యవసాయ రంగాన్ని గాడిలో పెట్టేందుకు తమ ప్రభుత్వం కృషి చేస్తున్నదని తెలిపారు.

## ఔటర్‌పై కారు ప్రమాదం..

### జబర్దస్త్ రామ్‌ప్రసాద్‌కు స్వల్ప గాయాలు

**విశ్వంభర, హైదరాబాద్:** జబర్దస్త్ కమెడియన్ రామ్‌ప్రసాద్ రోడ్డు ప్రమాదంలో గాయపడ్డారు. తుక్కుగూడ వద్ద ఔటర్ రింగ్‌రోడ్డుపై ఆయన ప్రయాణిస్తున్న కారు ప్రమాదానికి గురైంది. షూటింగ్ స్పాట్‌కి వెళ్తుండగా ఔటర్‌పై కారు సడన్ బ్రేక్ వేయడంతో వెనుక నుంచి మరో వాహనం ఢీకొట్టింది. దీంతో ముందున్న కారును రామ్‌ప్రసాద్ కారు ఢీకొట్టింది. ఈ ఘటనలో అతనికి స్వల్ప గాయాలవ్వగా, కారు ధ్వంసమైంది.





# రోడ్డు ప్రమాదాల్లో ఏడాదిలో 1.68లక్షల మంది దుర్మరణం..

- ఆందోళన వ్యక్తం చేసిన నితిన్ గడ్కరీ

**ఢిల్లీ:** దేశంలో జరుగుతున్న రోడ్డు ప్రమాదాలపై కేంద్ర రవాణాశాఖ మంత్రి నితిన్ గడ్కరీ ఆందోళన వ్యక్తం చేశారు. ఎంత ప్రయత్నం చేసినా ఏడాది కాలంలో 1.68లక్షల మంది ప్రమాదాల్లో ప్రాణాలు కోల్పోయారని.. ఇందులో 60శాతం మంది యువకులేనన్నారు. కేంద్రమంత్రి లోక్‌సభలో పలువురు సభ్యులు అడిగిన ప్రశ్నలకు సమాధానం ఇచ్చారు. రోడ్డు ప్రమాదాలు, ప్రాజెక్టుల్లో నిర్లక్ష్యం, టోల్ సెంటర్ల సంఖ్య వరకు పలు ప్రశ్నలకు సమాధానం ఇచ్చారు. రాష్ట్రీయ లోక్‌తాంత్రిక్ పార్టీ (RLP) ఎంపీ హనుమాన్ బెనివాల్ లోక్‌సభలో ఢిల్లీముంబయి ఎక్స్‌ప్రెస్‌వే లోపాలను ఎత్తి చెప్పారు. ఇప్పటి వరకు 150 మంది మృతి చెందారని.. దౌసాలోనే 50 మంది పైగా మరణించారని నాగౌర్ ఎంపీ తెలిపారు. ఎక్స్‌ప్రెస్‌వేపై నియమించిన కాంట్రాక్టర్‌లు, అధికారులపై చర్యలు, విచారణ నివేదికకు సంబంధించిన సమాచారం ఇవ్వాలని కోరారు. దీనికి ఆయన బదులిచ్చారు. దేశంలోనే అత్యంత పొడవైన ఎక్స్‌ప్రెస్‌వే అని, ప్రపంచంలోనే అతి తక్కువ సమయంలో నిర్మించినట్లు తెలిపారు. రూ.లక్ష కోట్ల ఖరీదుతో వేశామన్నారు. పలుచోట్ల రోడ్డు దెబ్బతిందని.. మరమ్మతులు చేపట్టాలని కాంట్రాక్టర్లను ఆదేశించినట్లు తెలిపారు. ఈ విషయంలో నలుగురు కాంట్రాక్టర్లకు నోటీసులు ఇచ్చి కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. అధికారులపై చర్యలు తప్పవన్నారు. నిర్ణీత సమయంలో



పనులు చేయాలని కోరుకుంటున్నామని.. కాంట్రార్ట్‌లు గడువులోగా పనులు చేయాల్సిందేనన్నారు. ఎవరితో ఏ విషయంలోనూ రాజీపడబోమన్నారు. ఈ సందర్భంగా ఆయన రోడ్డు ప్రమాదాలపై ఆందోళన వ్యక్తం చేశారు. ఎన్ని ప్రయత్నాలు చేస్తున్నా దేశంలో ఏడాది కాలంలోనే 1.68లక్షల మంది మరణించారన్నారు. ఇందులో 60శాతం యువకులే ఉన్నారని.. ఇది విచారకరమన్నారు. ప్రమాదాలను అరికట్టేందుకు సమాజం సహకరించాలన్నారు. ఏ అల్లర్లలోనూ ఇంత మంది చనిపోలేదని.. రోడ్డు ప్రమాదాల్లోనేనన్నారు. చనిపోయిన వారిలో 60శాతం మంది బాలబాలికలు ఉన్నాయన్నారు. మహారాష్ట్ర శాసన మండలిలో తాను ప్రతిపక్ష నేతగా ఉన్న సమయంలో గాయపడితే నాలుగుచోట్ల ఎముకలు విరిగాయని.. ఈ పరిస్థితిని అర్థం చేసుకున్నానన్నారు. రోడ్డు భద్రత విషయంలో ఎంపీలు సైతం సహకరించాలని కోరారు.

## శబరిమలలో ధర్నాలు, నిరసనలపై హైకోర్టు నిషేధం



**శబరిమల:** శబరిమలలో ధర్నాలు, నిరసనలపై కేరళ హైకోర్టు నిషేధం విధించింది. శబరిమల ఆధ్యాత్మిక ప్రదేశం అని, అక్కడ ధర్నాలు, నిరసనలకు అనుమతించలేమని కోర్టు స్పష్టం చేసింది. శబరిమలలో తమ సేవలకు ముందుగానే రుసుము చెల్లించే విధానాన్ని ప్రవేశపెట్టాలన్న ట్రావెన్‌కోర్ దేవస్వమ్ బోర్డు ఆలోచనకు వ్యతిరేకంగా డోలీ కార్మికులు సమ్మె చేపట్టారు. ఈ నేపథ్యంలో హైకోర్టు ఉత్తర్వులు వెలువడ్డాయి. పంపా, సన్నిధానంలో నిరసనలు, సమ్మెలపై నిషేధం విధించిన హైకోర్టు అవి భక్తులకు తీవ్ర ఇబ్బంది కలిగిస్తాయని తెలిపింది. డోలీ కార్మికులకు ఏమైనా ఫిర్యాదులుంటే సంబంధిత అధికారులకు తెలియజేయాలని సూచించింది.

'శబరిమల ఆధ్యాత్మిక స్థలం. అక్కడ ధర్నా, నిరసనలు ఏ మాత్రం ఆమోదయోగ్యం కాదు. దేవస్వమ్ బోర్డు భవిష్యత్‌లో ఇది పునరావృతం కాకుండా చూడాలి. ఇక అనేక మంది భక్తులు శబరిమలకు వస్తుంటారు. అందులో వృద్ధులు, దివ్యాంగులు, అనారోగ్యంతో ఉన్నవారు కూడా ఉంటారు. అలాంటివారికి డోలీ సేవ అందుబాటులో లేకపోతే ఎలా?' అని కోర్టు ప్రశ్నించింది. డోలీ సేవ పొందే యాత్రికుల భద్రతే ముఖ్యమని కోర్టు పేర్కొంది.

### కార్మికుల సమ్మెకు కారణం ఇదే!

శబరిమలలో డోలీ సేవలకు యాత్రికులు ముందుగానే రుసుము చెల్లించే విధానాన్ని ప్రవేశపెట్టాలని ట్రావెన్‌కోర్ దేవస్వమ్ బోర్డు నిర్ణయించింది. దీనికి నిరసనగా డోలీ కార్మికులు పంపా వద్ద సమ్మెకు దిగారు. ఈ ప్రీ పెయిడ్ విధానం గురించి తమతో సంప్రదింపులు జరపకుండానే బోర్డు ఈ నిర్ణయం తీసుకుందని కార్మికులు ఆరోపించారు. సమ్మె కారణంగా డోలీ సేవలు వినియోగించుకోవాలనుకునే భక్తులకు ఇబ్బందులు ఎదురయ్యాయి.

### డోలీ సమ్మె విరమణ

జిల్లా మేజిస్ట్రేట్‌తో చర్చించిన తర్వాత డోలీ కార్మికులు నిరసనను విరమించుకున్నారు. తమ డిమాండ్లను రాతపూర్వకంగా ఇవ్వాలని జిల్లా మేజిస్ట్రేట్ ఆదేశించారు. సంబంధిత అధికారుల ఎదుట తమ డిమాండ్లను తెలిపేందుకు అవకాశం కల్పిస్తామని కార్మికులకు హామీ ఇచ్చారు. దీంతో కార్మికులు సమ్మె విరమించారు. ఇక సమ్మె విరమణతో డోలీ సేవ వినియోగించుకునే యాత్రికులకు ఊరట దక్కినట్లే!

హైకోర్టు ఆదేశాల మేరకు డోలీ సేవలను ప్రీ పెయిడ్ విధానంలో ప్రారంభించాలని బోర్డు నిర్ణయించింది. ఇందుకోసం పంపా, నీలిమల వద్ద మూడు కౌంటర్లు ఏర్పాటు చేసింది. కౌంటర్ ద్వారా వసూల్ చేసిన మొత్తాన్ని, తర్వాత డోలీ కార్మికులకు అందజేస్తారు.

### అసలేంటీ డోలీ సర్వీస్?

పంపా, సన్నిధానం మధ్య ట్రెకింగ్ దారిలో నడవలేని స్థితిలో ఉన్న యాత్రికులను డోలీల్లో మోస్తూ శబరిమల చేరుస్తారు. ముఖ్యంగా వృద్ధులు, దివ్యాంగులు, అనారోగ్యంతో ఉన్న యాత్రికులు ఈ డోలీ సేవను ఎక్కువగా వినియోగించుకుంటారు. యాత్రికులను శబరిమల తీసుకెళ్లేందుకు రెండు వెదురు కర్రలపై అమర్చిన 'డోలీ' అనే కుర్చీ ఉపయోగిస్తారు. ఒక్క డోలీనీ నలుగురు కార్మికులు మోస్తారు. యాత్రికుల బరువు ఆధారంగా ఈ సర్వీస్‌కు రుసుము ఉంటుంది. ఐదు కిలోమీటర్ల దూరం ఉండే ఈ ప్రయాణానికి దాదాపు 90 నిమిషాల సమయం పడుతుంది. ఇక బోర్డు వద్ద దాదాపు 1532 మంది డోలీ కార్మికులుగా నమోదు చేసుకోగా, మొత్తం 308 డోలీలు ఉన్నాయి.

# అవినీతి విచ్చలవిడిగా పెరిగింది..

### బాబు పాలనపై మాజీ సీఎం జగన్ విమర్శలు..!

**విశ్వంభర, తాడేపల్లి:** రాష్ట్రంలో టీడీపీ హయాంలో కూటమి ప్రభుత్వం ఏర్పాటైన ఆరు నెలల్లోనే తీవ్ర ప్రజా వ్యతిరేకతను కూడగట్టుకున్నదని వైఎస్ఆర్సీపీ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ ఆరోపించారు. రాష్ట్రంలో వ్యవస్థలన్నీ నీరుగారిపోయాయని, వైద్య రంగం పరిస్థితి దయనీయంగా మారిందన్నారు. వ్యవసాయ రంగం కుదేలు కావడంతో విచ్చలవిడిగా అవినీతి పెరిగి పోయిందని గురువారం వైఎస్సార్సీపీ అధ్యక్షుడు వైఎస్ జగన్ పేర్కొన్నారు. తాడేపల్లిలోని తన నివాసంలో శ్రీశైల జిల్లా పార్టీ స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులతో భేటీ అయ్యారు. ప్రభుత్వం ఏర్పాటైన ఆరు నెలల్లోనే ఇంత ప్రజా వ్యతిరేకతను తెచ్చుకున్న ప్రభుత్వాన్ని తాను చూస్తున్నానని అన్నారు. ప్రస్తుత ప్రభుత్వానికి, తమ ప్రభుత్వానికి మధ్య తేడాను ప్రజలు గమనిస్తున్నారనిచెప్పారు. అందుకే రాష్ట్రంలో ఏ గ్రామానికి వెళ్లినా, ఏ ఇంటికి వెళ్లినా ఎంపీపీలు, జడ్పీటీసీలు, సర్పంచ్ లు గర్వంగా తలెత్తుకుని వెళ్లగలం అన్నారు.రాజకీయ పార్టీలు సాధారణంగా ఎన్నికల మేనిఫెస్టో విడుదల చేసి, ఎన్నికలైన తర్వాత దాన్ని చెత్తబుట్టలో పడేస్తాయని వైఎస్ జగన్ చెప్పారు. కానీ, తొలిసారి 201924 మధ్య తమ ప్రభుత్వం ఇచ్చిన హామీలు తు.చ. తప్పుండా అమలు చేసిందని సగర్వంగా చెప్పగలను అని స్పష్టం చేశారు. తమ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోను ఒక బైబిల్, ఒక ఖురాన్, ఒక భగవద్గీతగా భావిస్తూ 99 శాతం హామీలు అమలు చేసిందని తెలిపారు. బడ్జెట్ కేటాయింపుల ద్వారా ఏ రంగానికి



ఎంతెంత ? ఏ నెలలో ఏ పథకం అమలు చేస్తామన్న వివరాలు ముందే వెల్లడించామని చెప్పారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు ప్రతి ఇంటికి ఓ పథకం అమలు చేశారన్నారు. చిన్న పిల్లలకు రూ.15 వేలు, తల్లులకు రూ.18 వేలు, యువకుడికి రూ.36 వేలు ఆర్థిక సాయం అందించామని తెలిపారు. ప్రతి కుటుంబానికి తమ ప్రభుత్వం సాయం చేస్తే, టీడీపీ ఇంట్లో ప్రతి ఒక్కరికి సాయం చేస్తామని అన్నట్లు అబద్ధాలు చెబుతున్నారన్నారు.




**రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు పోతు భాస్కర్ పుట్టినరోజు సందర్భంగా సూర్యాపేట జిల్లా కేంద్రంలోని వైట్ హౌస్ లో కేక్ కట్ చేసి సంబరాలు నిర్వహించిన కాంగ్రెస్ కార్యకర్తలు, అభిమానులు, నాయకులు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పీసీసీ రాష్ట్ర నాయకులు పబ్లిక్ క్లబ్ కార్యదర్శి కొప్పుల వేనారెడ్డి తో పాటు తదితర కౌన్సిలర్లు పాల్గొన్నారు.**

**- విశ్వంభర, సూర్యాపేట**

## అమరావతి నిర్మాణానికి మంత్రాలయం పీఠాధిపతి రూ.50 లక్షల విరాళం



**విశ్వంభర, మంత్రాలయం:** సీఎం చంద్రబాబును ఉండవల్లిలోని నివాసంలో మంత్రాలయం పీఠాధిపతి సుబుదేంద్ర తీర్థులు మర్యాదపూర్వకంగా కలిశారు. పీఠాధిపతితో పాటు మఠం సభ్యులు ఆయన్ను ఆశీర్వదించారు. ఈ సందర్భంగా సుబుదేంద్ర తీర్థులు మంత్రాలయం తరపున అమరావతి రాజధాని నిర్మాణానికి రూ.50 లక్షలు విరాళంగా అందజేశారు. ఇందుకుగాను సీఎం వారికి కృతజ్ఞతలు తెలిపారు. మరోవైపు మంత్రి లోకేశ్‌ను పీఠాధిపతి కలిసి ఆశీర్వదించారు.

## విద్యాశాఖ ముఖ్య కార్యదర్శిగా ఎన్.శ్రీధర్..



**విశ్వంభర, హైదరాబాద్:** విద్యాశాఖ ముఖ్య కార్యదర్శిగా సీనియర్ ఐఏఎస్ ఎన్.శ్రీధర్‌ను ప్రభుత్వం నియమించింది. ఆయనకు పూర్తిస్థాయి అదనపు బాధ్యతలు అప్పగిస్తూ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి ఉత్తర్వులు జారీచేశారు. తదుపరి ఉత్తర్వులు వెలువడే వరకు ఆయన కొనసాగుతారని పేర్కొన్నారు. విద్యాశాఖ ముఖ్యకార్యదర్శిగా ఉన్న బుర్రా వెంకటేశంను ప్రభుత్వం టీజీపీఎస్సీ చైర్మన్‌గా నియమించిన విషయం తెలిసిందే. దీంతో ఆయన వాలంటరీ రిటైర్‌మెంట్‌కు ప్రభుత్వం అనుమతించింది. ఈ నేపథ్యంలో వెంకటేశం స్థానంలో ఎన్.శ్రీధర్‌కు ప్రభుత్వం బాధ్యతలు అప్పగించింది.శ్రీధర్ 1997 ఐఏఎస్ బ్యాచ్‌కు చెందిన ఐఏఎస్ అధికారి. ఆయన ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లో పలు క్యాడర్లలో సేవలందించారు. మొదట రాజమండ్రి సబ్ కలెక్టర్‌గా, ఊట్నూరు ఐటీడీఏ పీఓగా, పోర్ట్స్ డైరెక్టర్‌గా కాకినాడలో పని చేశారు. అనంతరం అనంతపురం, కృష్ణ, వరంగల్, రంగారెడ్డి జిల్లాల్లో కలెక్టర్‌గా పని చేశారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి కార్యాలయంలో స్పెషల్ సెక్రెటరీగా మూడేళ్ల మూడు నెలల పాటు పని చేశారు. తెలంగాణ ఏర్పాట తర్వాత నుంచి 2015 జనవరి ఒకటి నుంచి ఇప్పటి వరకు తెలంగాణలోని సింగరేణి కంపెనీ కాలరీస్ లిమిటెడ్ సీఎండీగా బాధ్యతలు నిర్వర్తించారు. గతేడాది కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత శ్రీధర్ స్థానంలో బలరామ్‌ను సీఎండీగా నియమించిన విషయం తెలిసిందే.

## స్టెల్లా షిప్‌లో అణువణువూ తనిఖీ జరుగుతోంది

### - మంత్రి నాదెండ్ల



**విశ్వంభర, విశాఖ:** బియ్యం అక్రమ రవాణాపై ఇప్పటి వరకు 1,066 కేసులు నమోదు చేశామని రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు. ఇప్పటివరకు కోటి ఇరవై టన్నుల బియ్యం అక్రమ రవాణా జరిగిందన్నారు. రైస్ మిల్లర్ల అసోసియేషన్.. ప్రభుత్వంతో కలిసి పనిచేయాని సూచించారు. విశాఖ కలెక్టరేట్ లో ప్రాంతీయ పౌరసరఫరాల శాఖపై జరిగిన సమీక్షకు మంత్రి నాదెండ్ల మనోహర్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు.

''ఉత్తరాంధ్రలో ధాన్యం కొనుగోలు చేస్తున్నాం. ఒక్క ఉత్తరాంధ్రలోనే 1.69 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొన్నాం. రైతుల ఖాతాల్లో 24 గంటల్లోనే నగదు జమ చేశాం. విశాఖ, కృష్ణపట్నం పోర్టుల కంటే రెండింతల బియ్యం కాకినాడ పోర్టు నుంచి తరలిపోయింది. కాకినాడ పోర్టు ద్వారా బియ్యం అక్రమ రవాణాలో కొందరు సీనియర్ అధికారుల పాత్ర ఉంది. విశాఖ పోర్టుపైనా దృష్టిపెట్టాలని అధికారులను ఆదేశించాం. కాకినాడు కలెక్టర్ ఆధ్వర్యంలో స్టెల్లా షిప్‌లో అణువణువూ తనిఖీ జరుగుతోంది. రేషన్ బియ్యం అక్రమ రవాణాపై సీబీ సీఐడీ విచారణకు ఆదేశించాం. ఇప్పటివరకు 729 మందిని, 102 వాహనాలను సీజ్ చేశాం. అక్రమార్కులపై పీడీ యాక్ట్ నమోదు చేస్తాం''అని నాదెండ్ల హెచ్చరించారు.

## ఏపీలో జ్యుడీషియల్ ప్రివ్యూ చట్టం రద్దు చేస్తూ నోటిఫికేషన్



**విశ్వంభర, అమరావతి:** ఏపీలో జ్యుడీషియల్ ప్రివ్యూ చట్టం రద్దు చేస్తూ గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ నోటిఫికేషన్ విడుదల చేశారు. టెండర్ల జారీలో కేంద్రం మార్గదర్శకాలు, విజిలెన్స్ కమిషన్ నిబంధనలు పాటిస్తున్నందున జ్యుడీషియల్ ప్రివ్యూ చట్టం రద్దు చేస్తున్నట్టు ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. ఈమేరకు గవర్నర్ నోటిఫికేషన్ జారీ చేశారు.

## నియోజకవర్గానికి

# 3,500 ఇళ్లు నిర్మిస్తాం..

- సంవత్సరంలో 4.50 లక్షల ఇందిరమ్మ ఇళ్లు..
- దివ్యాంగులు, వ్యవసాయ కూలీలు, పారిశుద్ధ్య సిబ్బంది, దళితులు, గిరిజనులు, వితంతువులు, ట్రాన్స్‌జెండర్లకు ప్రాధాన్యం
- కేసీఆర్ పెద్దరికాన్ని నిలుపుకోవాలి.. ప్రతిపక్ష నేతగా సలహాలు ఇవ్వాలి
- చిన్న పిల్లల్లా కేటీఆర్, హరీశ్ రావు తీరు
- తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణకు కేసీఆర్, కిషన్ రెడ్డి, బండి సంజయ్ లకు ఆహ్వానం
- ఇందిరమ్మ ఇళ్ల యాప్ ఆవిష్కరణ కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



**విశ్వంభర,హైదరాబాద్:** ప్రతి శాసనసభ నియోజకవర్గానికి 3,500 ఇళ్ల చొప్పున రాష్ట్రంలో తొలి ఏడాదిలో 4.50 లక్షల ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం ప్రారంభిస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించారు. ప్రతి ఇంటికి రూ.5 లక్షలు ఇస్తున్నామని.. దేశంలో ఇంత మొత్తం కేటాయిస్తున్న రాష్ట్రం తెలంగాణేనని ఆయన స్పష్టం చేశారు. తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో ఇందిరమ్మ ఇండ్ల మొబైల్ యాప్‌ను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గురువారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ దేశంలో ఇళ్ల నిర్మాణం ద్వారా పేదలకు ఆత్మ గౌరవాన్ని ఇందిరా గాంధీ కల్పించారని కొనియాడారు.

ఆత్మగౌరవంతో బతకాలనుకుంటే సొంత ఇల్లు ఉండాలని, ఆ కల నెరవేరాలనే ఇందిరా గాంధీ ఇళ్లు నిర్మించి ఇచ్చారని సీఎం తెలిపారు. దేశంలో గుడి లేని ఊరు ఉండొచ్చేమో కానీ ఇందిరమ్మ కాలనీ లేని ఊరు ఈ దేశంలోనే లేదని చెప్పగలనని సీఎం అన్నారు. కూడు,గూడు,గుడ్డ... నినాదాన్ని ఇందిరా గాంధీ ఆచరణలోకి తీసుకువచ్చారన్నారు. సీలింగ్ యాక్ట్ ద్వారా గిరిజనులు, దళితులకు మిగులు భూముల పంపిణీ చేపట్టారని, ఇళ్ల నిర్మాణం చేపట్టారని సీఎం తెలిపారు. ఇందిరమ్మ హయాంలో ఇంటి నిర్మాణానికి రూ.10 వేలు కేటాయిస్తే.. వై.ఎస్.రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు అది రూ.1.25 లక్షలకు చేరిందని... పెరిగిన ధరల ప్రకారం ఇప్పుడు తమ ప్రభుత్వం రూ.5 లక్షలు ఇస్తోందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. ఎటువంటి లోటుపాట్లకు తావు లేకుండా.. గ్రీన్‌ఛానల్ ద్వారా లబ్ధిదారులకు రూ.5 లక్షలు అందజేస్తామని ముఖ్యమంత్రి తెలిపారు.

తొలి ఏడాది సొంత స్థలం ఉన్నవారికి ఇళ్లు మంజూరు చేస్తామని, దివ్యాంగులు, వ్యవసాయ కూలీలు, పారిశుధ్య సిబ్బంది, దళితులు, గిరిజనులు, వితంతువులు, ట్రాన్స్‌జెండర్లకు ఇళ్ల కేటాయింపులో ప్రాధాన్యం ఇస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. ఇందిరా గాంధీ ప్రధానమంత్రిగా ఉన్నప్పుడు, ఎన్టీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్న కాలంలో గిరిజనులకు ఇళ్లు కేటాయించారని, ఆ తర్వాత వారికి ఇళ్ల కేటాయింపు సక్రమంగా జరగలేదని సీఎం అన్నారు. తమ ప్రభుత్వం ఐటీడీఏల పరిధిలోని నియోజకవర్గాలు, ప్రాంతాల్లోని గిరిజనుల కోసం ఇందిరమ్మ ఇళ్ల కేటాయింపులో ప్రత్యేక కోటా ఇస్తుందని ముఖ్యమంత్రి వెల్లడించారు. నల్లమల్లలోని చెంచులు... ఆదిలాబాద్‌లోని గోండులు... భద్రాచలంలోని కోయలు.. ఎవరైతే తెలంగాణ మట్టి మనుషులో.. తెలంగాణ మూల పురుషులో వారికి ఇందిరమ్మ ఇళ్లను ప్రత్యేకంగా కేటాయిస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. ఇంద్రవెల్లికి వెళ్లి తాను స్వయంగా ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పట్టాలు అందజేసిన విషయాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంలో ఈ నమూనానే పాటించాలని తాము సూచించడం లేదని, అదే సమయంలో తమకున్న స్థలంలో ప్రతి అంగుళాన్ని లబ్ధిదారులు వినియోగించుకునేలా ప్రతి మండల కేంద్రంలో మోడల్ హౌస్‌లు నిర్మిస్తామని.. లబ్ధిదారులు తమ అవగాహన కోసం వాటిని చూడాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచించారు. లబ్ధిదారులు తమ స్థోమతకు తగ్గట్లు అదనపు గదులు నిర్మించుకునే వెసులుబాటు కల్పిస్తున్నామని సీఎం చెప్పారు...

**కాంగ్రెస్ ప్రభుత్వానివి 25 లక్షల ఇళ్లు.. బీఆర్ఎస్‌కు 65 వేల ఇళ్లు...**

2004 నుంచి 2014 వరకు పదేళ్లు రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం 25.04 లక్షల ఇందిరమ్మ ఇళ్లు నిర్మించిందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. ఇందిరమ్మ ఇళ్లను పిట్ట గూళ్లని.. కొడుకు, కోడలు, అల్లుడు, బిడ్డ వస్తే ఎక్కడ ఉంటారని ఎన్నికల ప్రచార సభల్లో విమర్శలు గుప్పించిన కేసీఆర్ తన పదేళ్ల పాలనా కాలంలో కేవలం లక్ష డబుల్ బెడ్రూమ్ ఇళ్లు ప్రారంభించి 65 వేల ఇళ్లు మాత్రమే పూర్తి చేశారని సీఎం విమర్శించారు. కేసీఆర్ ప్రభుత్వం అసంపూర్తిగా వదిలేసిన 35 వేల ఇళ్ల పూర్తికి తాము రూ.195 కోట్లు కేటాయించామని సీఎం తెలిపారు. కేసీఆర్ పదేళ్ల కాలంలో డబుల్ బెడ్రూమ్ ఇళ్ల నిర్మాణాన్ని పూర్తి చేయలేదని... కానీ ఆరు నెలల్లో ఆయన కోసం కోట లాంటి ప్రగతి భవన్‌ను, వాస్తు కోసం సచివాలయాన్నినిర్మించుకున్నారని, గజ్వేల్, జన్వాడల్లో ఫాంహౌస్‌లు నిర్మించుకున్నారని ముఖ్యమంత్రి మండిపడ్డారు. బీఆర్ఎస్ పార్టీ భవనాల కోసం ఎకరాల కొద్దీ భూమి కేటాయించుకున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కేసీఆర్ తన పదవీ కాలంలో డబుల్ బెడ్రూమ్ ఇళ్ల నిర్మాణం పూర్తి చేయలేదని, ఆయన చెప్పినట్లు కోడి, మేక ఎక్కడ ఉండాలో చూపలేదని.. కానీ కాలనీకో బెల్టు షాపు పెట్టారని సీఎం విమర్శించారు. లక్ష్యం ఎంత గొప్పదైనా అమల్లో లోపాలు ఉంటే ప్రభుత్వ విశ్వసనీయత దెబ్బతింటుందని, పేదవాళ్లకు అన్యాయం జరుగుతుందనే ఆలోచనతోనే ఇందిరమ్మ ఇళ్ల కోసం వచ్చిన దరఖాస్తుల పరిశీలనకు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ను సైతం వినియోగిస్తున్నామని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. పునాది స్థాయి నుంచి స్లాబు స్థాయి వరకు ప్రతి దశలోనూ సాంకేతిక నైపుణ్యాన్ని ఉపయోగించి అర్హులకే ఇందిరమ్మ ఇళ్లు అందేలా చూస్తామని సీఎం హామీ ఇచ్చారు. కేసీఆర్ ప్రభుత్వం రద్దు చేసిన గృహ నిర్మాణ శాఖను పునరుద్ధరించడమే కాకుండా శాఖకు పూర్తి స్థాయి సిబ్బందిని ఇస్తున్నామని సీఎం రేవంత్ రెడ్డి వెల్లడించారు. ఇందిరమ్మ ఇళ్ల కోసం గతంలో తీసుకున్న రుణాలను మాఫీ చేస్తున్నట్లు సీఎం ప్రకటించారు.

**కేసీఆర్ ఆలోచనా విధానంలో మార్పు రావాలి....**

కాంగ్రెస్ ప్రభుత్వం రూ.16 వేల కోట్ల మిగులు బడ్జెట్‌తో రాష్ట్ర ఖజానాను కేసీఆర్‌కు అప్పగిస్తే.. పదేళ్ల పాలనా కాలం తర్వాత ఆయన రూ.7 లక్షల కోట్ల అప్పుతో తమకు అప్పగించారని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. కేసీఆర్ పాలనా కాలంలో చేసిన అప్పులు.. తప్పులు సరి చేయడానికి తమకు సమయం పడుతోందని ముఖ్యమంత్రి అన్నారు. ముఖ్యమంత్రిగా, కేంద్ర మంత్రిగా పని చేసిన కేసీఆర్ తన అనుభవాన్ని ఉపయోగించి రాష్ట్ర ప్రభుత్వానికి సలహాలు, సూచనలు ఇవ్వాలని ముఖ్యమంత్రి సూచించారు. ఉమ్మడి రాష్ట్రంలో చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ప్రతిపక్ష నేత రాజశేఖర్ రెడ్డి, రాజశేఖర్‌రెడ్డి సీఎంగా ఉన్నప్పుడు ప్రతిపక్ష నేత చంద్రబాబు నాయుడు ప్రభుత్వానికి నివేదికల రూపంలో అవసరమైన సలహాలు, సూచనలు ఇచ్చేవారని.. నాడు ఆ మంచి సంప్రదాయం ఉందని.. దానిని కొనసాగించాలని సీఎం సూచించారు. రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఎమ్మెల్యేగా ఉన్న హరీశ్ రావు ఆయను కలిసి పుష్పగుచ్ఛం ఇచ్చారని... కాంగ్రెస్‌లో చేరేందుకే హరీశ్‌రావు కలిశారనే విమర్శలు నాడు వచ్చాయని సీఎం అన్నారు. సిద్దిపేట నియోజకవర్గ అభివృద్ధి పనుల కోసం రాజశేఖర్ రెడ్డిని కలిశానని హరీశ్ చెప్పారని.. ఇప్పుడు అలానే కలిసి సమస్యలు విన్నవించాలని సీఎం రేవంత్ రెడ్డి సూచించారు. తెలంగాణ ఉద్యమం ఉవ్వెత్తున జరుగుతున్నప్పుడే రాజశేఖర్‌రెడ్డిని హరీశ్‌రావు కలిశారని.. మరి ఇప్పుడేమైందని సీఎం ప్రశ్నించారు. తాను ప్రతిపక్షంలో ఉన్నప్పుడు మంత్రులను కలిసి కొడంగల్ నియోజకవర్గానికి రూ.వందల కోట్లు తీసుకెళ్లానని సీఎం తెలిపారు. పాలక, ప్రతిపక్షాలు కలవకుండా చేసింది కేసీఆరేనని, శత్రు దేశ సైనికుల్లా రెండు పక్షాలను కేసీఆర్ మార్చివేశారని సీఎం రేవంత్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా కేసీఆర్‌లో మానసిక పరివర్తన రావాలని సీఎం అన్నారు. తమిళనాడులో రాజకీయ వైరుధ్యాలు ఎంతగా ఉన్నా ఆ రాష్ట్ర అంశాల విషయంలో పార్టీలకు అతీతంగా వారంతా ఏకమవుతారని.. ఇక్కడ అలానే కావాలని సీఎం రేవంత్ రెడ్డి అభిప్రాయపడ్డారు. కేంద్రం నుంచి సాధించాల్సిన అంశాలపై రాష్ట్రంలో 17 మంది లోక్‌సభ, ఏడుగురు రాజ్యసభ సభ్యులకు సూచనలు ఇచ్చేందుకు కలిసి రావాలని కేసీఆర్‌ను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆహ్వానించారు.

తాము పాలన పగ్గాలు చేపట్టిన తర్వాత ఆరు నెలలు లోక్‌సభ ఎన్నికల కోడ్‌తోనే సరిపోయిందని.. కేవలం అయిదు నెలల కాలమే తాము పాలనపై పూర్తి స్థాయిలో దృష్టిపెట్టగలిగామని ముఖ్యమంత్రి తెలిపారు. ఈ అయిదు నెలల కాలంలోనే రూ.21 వేల కోట్ల రుణమాఫీ చేశామని, పెద్ద సంఖ్యలో ఉద్యోగాలు ఇచ్చామని సీఎం తెలిపారు. తాము అభివృద్ధి.. సంక్షేమం రెండింటిని సమతూకం చేసుకుంటూ ముందుకు పోతుంటే చిన్న పిల్లల్లా కేటీఆర్, హరీశ్ రావు వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు.

పదేళ్ల కాలంలో బీఆర్ఎస్ వాళ్లు చేయలేనిది తాము ఏడాది కాలంలోనే చేస్తుంటే.. హోం వర్క్ చేయని పిల్లలు హోం వర్క్ చేసిన పిల్లాడి నోట్సు చింపివేసినట్లు.. పక్కన వాడి చేతిలో ఆట బొమ్మలు విరగొట్టే చిన్న పిల్లల్లా ఆ ఇద్దరు (హరీశ్‌రావు, కేటీఆర్‌ను ఉద్దేశించి) ప్రవర్తిస్తున్నారని ముఖ్యమంత్రి అన్నారు. మనం చేయలేని పని వాళ్లు చేస్తున్నందున.. చూస్తూ ఉండాలని వారిద్దరికి హితవు చెప్పాలని కేసీఆర్‌కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచించారు. తాము చేస్తున్న అభివృద్ధి, సంక్షేమాన్ని అడ్డుకునేందుకు మారీచ సుబాహుల్లా, రాహు కేతువుల్లా వారు అడ్డుపడుతున్నారని సీఎం మండిపడ్డారు. తమకు భేషజాలు లేవని వయసులో, అనుభవంలో కేసీఆర్ పెద్ద వారని, ఆయన పెద్దరికాన్ని నిలుపుకోవాలని, తప్పులు చేస్తున్న తమ పిల్లలకు బుద్ధి చెప్పాలని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. శాసన సభలో పాలక పక్షానికి ఎంత ప్రాధాన్యత ఉందో ప్రతిపక్షానికి అంతే ప్రాధాన్యత ఉందని సీఎం అన్నారు.. కేసీఆర్ సభకు వచ్చి తాము పాటించే విధానల్లో ఏవైనా లోపాలుంటే తెలియజేయాలని సీఎం సూచించారు.

**కేసీఆర్.. కిషన్ రెడ్డి, బండి సంజయ్‌లకు ఆహ్వానం...**

సచివాలయంలో డిసెంబరు 9న తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్నామని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా 7, 8, 9 తేదీల్లో సచివాలయ ప్రాంగణం.. నెక్లెస్ రోడ్డు, ట్యాంక్ బండ్ పరిసర ప్రాంతాల్లో తెలంగాణ సంబరాలు అద్భుతంగా నిర్వహించనున్నట్లు సీఎం చెప్పారు. తెలంగాణ సంస్కృతికి పట్టం కట్టే కార్యక్రమాలు, పిండి వంటలు, మహిళా సంఘాల స్టాళ్లతో ఒక పండగ వాతావరణం నెలకొంటుందని సీఎం చెప్పారు. బోనాలు, వినాయక నిమజ్జనం చేసుకునేప్పుడు ఎలాంటి వాతావరణం ఉంటుందో అలాంటి వాతావరణం ఉంటుందన్నారు. ప్రజలంతా వాటిలో పాల్గొనాలని సీఎం పిలుపునిచ్చారు. తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణకు ప్రతిపక్ష నేత కేసీఆర్, కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్‌తో పాటు ఎంఐఎం, సీపీఐ, ఇతర ప్రతిపక్ష నేతలను ఆహ్వానిస్తున్నట్లు సీఎం తెలిపారు. కేసీఆర్ తో పాటు కేంద్ర మంత్రులను రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ స్వయంగా కలిసి ఆహ్వానిస్తారని సీఎం తెలిపారు. ఈ ఉత్సవానికి ప్రతిపక్ష నేత వచ్చి పెద్దరికం నిలుపుకోవాలని సీఎం సూచించారు.

**చట్టం తన పని తాను చేసుకుపోతుంది...**

ప్రతి దానికి అడ్డు తగలకూడదనే ఇంగితం హరీశ్ రావు, కేటీఆర్ కు లేకపోవచ్చని.. వారిది చిన్న పిల్లల మనస్థత్వమని సీఎం అన్నారు. పెద్ద వారైన కేసీఆర్ వారికి సర్ధి చెప్పాలన్నారు. ఇష్టారీతిగా వ్యవహరించడం ఎవరికీ మంచిది కాదని.. అలా చేసే వారి విషయంలో చట్టం తన పని తాను చేసుకుపోతుందని సీఎం హెచ్చరించారు. కార్యక్రమంలో ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, ఎమ్మెల్సీ, పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్, ఎమ్మెల్యే దానం నాగేందర్, ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు కేశవరావు, షబ్బీర్ అలీ , ప్రణాళిక సంఘం వైస్ ఛైర్మన్ చిన్నా రెడ్డి, సీఎస్ శాంతి కుమారి తదితరులు పాల్గొన్నారు.

### బాబా సిద్దిఖీ కంటే ముందే

## సల్మాన్‌ఖాన్‌ను చంపాలని షూటర్ల ప్లాన్..!



**ముంబయి:** ఎన్‌సీపీ నేత బాబా సిద్దిఖీ కంటే ముందే బాలీవుడ్ సూపర్ స్టార్ సల్మాన్‌ఖాన్‌ను హత్య చేయాలని షూటర్లు ప్లాన్ చేశారట. కానీ, అది సాధ్యం కాకపోవడంతో బాబా సిద్దిఖీని హత్య చేసినట్లు దర్యాప్తు బృందాలు గుర్తించారు. ఈ కేసుకు సంబంధించి నిందితుల ఇంటరాగేషన్‌లో ఈ విషయాలు బయట పడినట్లు తెలుస్తోంది. తమ హిట్‌లిస్ట్‌లో సల్మాన్‌ఖాన్ టాప్‌లో ఉన్నట్లు షూటర్ దర్యాప్తు బృందానికి వెల్లడించాడు. తొలుత ఆయన్నే హత్య చేయాలని తమకు ఆదేశాలున్నాయని చెప్పాడు. ఈక్రమంలో నిందితులు ఆయన ఇంటి వద్ద రెక్కీ కూడా నిర్వహించారు. కానీ, ఆయన భద్రతా వలయం దుర్భేద్యంగా ఉండటంతో తాము బాబా సిద్దిఖీని టార్గెట్ చేసినట్లు తెలిపాడు. దీనికి సంబంధించిన వాంగ్మూలాలు, డిజిటల్ ఆధారాలను కూడా అధికారులు సేకరించారు. లారెన్స్ బిష్ణోయ్‌గ్యాంగ్ ఇప్పటికే సల్మాన్ ఖాన్‌ను హత్య చేస్తామని బెదిరించడంతో ఆయనకు వై ప్లస్ కేటగిరి భద్రతను కల్పించారు. ప్రస్తుతం రెండు ఎస్కార్ట్ వాహనాలతో సహా దాదాపు 60 మంది సిబ్బంది ఆయన రక్షణ బాధ్యతలు నిర్వహిస్తున్నారు.

అక్టోబర్ 12వ తేదీన ముంబయిలోని బాంద్రా వద్ద జీషాన్ సిద్దిఖీ కార్యాలయ సమయంలో బాబా సిద్దిఖీని షూటర్లు కాల్చిచంపిన విషయం తెలిసిందే. వాస్తవానికి ఆ సమయంలో జీషాన్ అక్కడ లేకపోవడంతో ప్రాణాలతో బయటపడ్డాడు. హంతకుల హిట్‌లిస్ట్‌లో అతడు కూడా ఉన్నాడు.

మహారాష్ట్ర వ్యవస్థీకృత నేర నియంత్రణ చట్టం (మకోకా) కింద అన్మోల్ బిష్ణోయ్ పేరును అధికారులు చేర్చారు. ప్రస్తుతం అతడు అమెరికాలోని జైల్లో ఉన్నట్లు సమాచారం. ఇతడే ముగ్గురు షూటర్లకు బ్రెయిన్ వాష్ చేసి బాబా సిద్దిఖీ హత్యకు ప్రేరేపించినట్లు తెలుస్తోంది.

## హైదరాబాద్‌లో ఫ్లైఓవర్ల నిర్మాణానికి భారీగా నిధులు

**విశ్వంభర, హైదరాబాద్:** గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్‌లో హెచ్‌సిటీ (హైదరాబాద్ సిటీ ఇన్నొవేటివ్ అండ్ ట్రాన్స్‌ఫర్మేటివ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్)ప్రాజెక్టులో భాగంగా చేపట్టే రహదారుల విస్తరణ కోసం రాష్ట్ర ప్రభుత్వం భారీగా నిధులు విడుదల చేసింది. రూ.5,942 కోట్ల నిధులకు పరిపాలన అనుమతులు ఇస్తూ పురపాలక శాఖ ముఖ్యకార్యదర్శి దాన కిశోర్ ఉత్తర్వులు జారీ చేశారు. తక్షణమే టెండర్లు పిలిచి ఈ నిధులతో పనులు చేపట్టాలని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

మూడు రోజుల క్రితం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రజాపాలన విజయోత్సవాల్లో హెచ్‌సిటీలో చేపట్టే అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. తాజాగా ప్రభుత్వం జీహెచ్‌ఎంసీలోని ఆరు జోన్లలో 5 ప్యాకేజీల్లో చేపట్టనున్న పనులకు నిధులు మంజూరు చేసింది. అందులో భాగంగా సికింద్రాబాద్ జోన్‌లోని ఏవోసీ సెంటర్ చుట్టూ ప్రత్యామ్నాయ రహదారుల నిర్మాణం కోసం అత్యధికంగా రూ.940 కోట్లు విడుదలకు అనుమతులు ఇచ్చింది. శేరిలింగంపల్లి జోన్‌లో ఖాజాగూడ, ఐఐఐటీ జంక్షన్, విప్రో జంక్షన్ల అభివృద్ధికి రూ. 837 కోట్లు, మియాపూర్ ఎక్స్ రోడ్డు నుంచి ఆల్విన్ ఎక్స్ రోడ్డు వరకు ఆరు వరుసల ఫ్లైఓవర్, లింగంపల్లి నుంచి గచ్చిబౌలి వైపు మూడు వరుసలతో అండర్ పాస్ నిర్మాణానికి రూ.530 కోట్లు విడుదల చేసింది. ఎల్బీనగర్ జోన్‌లో టీకేఆర్ కాలేజీ జంక్షన్ నుంచి మందమల్లమ్మ చౌరస్తా వరకు ఆరు వరుసల ఫ్లైఓవర్ కోసం రూ.416 కోట్లు, ఖైరతాబాద్ జోన్ పరిధిలో రైతిబౌలి నుంచి నానల్ నగర్ జంక్షన్ వరకు మల్టీ లెవల్ ఫ్లైఓవర్ నిర్మాణానికి రూ.398 కోట్లు విడుదల చేస్తూ పురపాలక శాఖ ఉత్తర్వులు జారీ చేసింది.

# పదేళ్ల పాలనలో బీఆర్ఎస్ ప్రజలకు చేసింది శూన్యం

- ప్రజలకు ఎప్పుడో నమ్మకం పోయింది
- నమ్మకాన్ని పొందేందుకు కెటిఆర్ రకరకాల జిమ్మికులు
- హుజూరాబాద్ ఎమ్మెల్యే ఓ పిచ్చోడు
- మంత్రి కొండా సురేఖ ఫైర్



**విశ్వంభర, హైదరాబాద్ :** కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం విజయవంతంగా సంవత్సర పాలన పూర్తి చేసుకున్న సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా ప్రజా పాలన విజయోత్సవాలను నిర్వహిస్తున్నట్లు మంత్రి సురేఖ తెలిపారు. ప్రజల మద్దతుతో కాంగ్రెస్ పార్టీ ప్రజా సంక్షేమానికి అహరహం శ్రమిస్తుంటే ప్రతిపక్షాలు అనవసర రాద్ధాంత చేస్తూ ప్రజల ముందు మరింత చులకనవుతున్నాయని విమర్శించారు. కేసీఆర్ ఫామ్ హౌస్ లో విశ్రాంతి తీసుకుంటూ కెటిఆర్ ను ప్రభుత్వం పైకి ఉసిగొల్పుతూ రాక్షసానందం పొందుతున్నాడని అన్నారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వాన్ని విమర్శించడమే ధ్యేయంగా అర్థంలేని ఆరోపణలు చేస్తూ ఏదో సాధించామని అనుకుంటున్నారని పేర్కొన్నారు. పది సంవత్సరాల పాలనలో బిఆర్ఎస్ ప్రజలకు చేసిందేమీ లేదని, అందుకే ప్రజలు మిమ్మల్ని ఓడించి, కాంగ్రెస్ పార్టీని గెలిపించారనే విషయాన్ని గమనించాలని కెటిఆర్ కు మంత్రి సురేఖ సూచించారు. సీఎం రేవంత్ రెడ్డి సామాన్య కార్తకర్తగా ప్రస్థానాన్ని ప్రారంభించి నేడు రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఎదిగారని స్పష్టం చేశారు. రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలకు న్యాయం చేకూరే విధంగా సీఎం రేవంత్ రెడ్డి పాలన సాగుతున్నదని మంత్రి సురేఖ పేర్కొన్నారు. పొరుగ రాష్ట్రాల వాళ్ళు చూస్తే అసహ్యించుకునేలా కెటిఆర్ మాటతీరు వుంటున్నదని మంత్రి సురేఖ అన్నారు. పదేళ్ళు రాష్ట్రాన్ని దోచుకుని, అప్పుల ఊబిలోకి నెట్టి పథకాల అమలను తప్పించుకునేందుకు సీఎం రేవంత్ రెడ్డి తప్పుడు లెక్కలు చెప్పున్నాడని ప్రచారం చేస్తున్నారని మంత్రి సురేఖ ఆగ్రహం వ్యక్తం చేశారు. రెండోసారి బిఆర్ఎస్ అధికారంలోకి వచ్చిన తర్వాత కాళేశ్వరం మొదలు ఫోన్ ట్యాపింగ్ ల వరకు మీ పాలనంతా అవినీతి, అక్రమాలే అని ప్రజలు తెలుసుకుని తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన కాంగ్రెస్ పార్టీకి అధికారాన్ని కట్టబెట్టి సంక్షేమ రాజ్యాన్ని తెచ్చుకున్నారని అన్నారు. బిఆర్ఎస్ పాలనలో చేసిన ఫోన్ ట్యాపింగ్ కేసు ముందుకు సాగకూడదన్న ఉద్దేశంతోనే దానికి బాధ్యులైన అధికారులను బిఆర్ఎస్ విదేశాలకు పంపించిందని మంత్రి సురేఖ తేల్చి చెప్పారు.

రాజ్యాంగబద్ధంగా ప్రజలు ఎన్నుకున్న ప్రభుత్వాన్ని పడిపోతుందనడం ప్రజాస్వామ్యం పట్ల కెటిఆర్ కున్న అవగాహనలేమిని, తెరవెనుక నడిపిస్తున్న కుట్రలను తేటతెల్లం చేస్తున్నదని మంత్రి తెలిపారు. తెలంగాణ ఉద్యమ సమయంలో ప్రజలను రెచ్చగొట్టి, వారి భావోద్వేగాలను రగిల్చి కల్వకుంట్ల కుటుంబం పబ్బం గడుపుకున్నదనీ, రాష్ట్ర ఏర్పాటు తర్వాత వారికి ఉద్యోగాలివ్వకపోవడంతో ఎంతో మంది యువత భవిష్యత్ అంధకారమయమైందని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం సంవత్సర కాలంలోనే వేలాదిగా ఉద్యోగాలిచ్చి యువతకు ఓ దారి చూపిందని మంత్రి సురేఖ తెలిపారు. ఇప్పటికీ బిఆర్ఎస్ పార్టీ ఉద్యోగాల పేరుతో యువతను రెచ్చగొడుతూ పబ్బం గడుపుకునే ప్రయత్నాలు చేస్తున్నదని మంత్రి సురేఖ మండిపడ్డారు.

ప్రజలు బిఆర్ఎస్, బిజెపి కుట్రల నుంచి జాగ్రత్తగా వుండాలి

నాడు బిఆర్ఎస్ పాలనతో ప్రభుత్వ ఉద్యోగులు సమయానికి జీతం రాక అనేక ఇబ్బందులు పడ్డారని మంత్రి సురేఖ అన్నారు. కాంగ్రెస్ పాలనతో వారి ముఖాల్లో ఆనందాన్ని చూస్తున్నామని తెలిపారు. ప్రతి దానికి ఉద్యమం చేస్తమని చెప్తూ, ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాలను అడ్డుకుంటున్నారని మంత్రి సురేఖ ఆవేదన వ్యక్తంచేశారు. గతంలో మీరు పెట్రోల్ క్యాన్ లు తెచ్చి అగ్గిపెట్ట మరిచిపోయేవారు, ఈసారి ప్రభుత్వ కార్యక్రమాలకు అడ్డుపడితే అగ్గిపెట్టెన ప్రజలే ఇస్తరని మంత్రి సురేఖ చురకలు అంటించారు. ప్రజలు ఇంకా మీ మాయ మాటలను నమ్మే పరిస్థితుల్లో లేరు. ప్రజలు బిఆర్ఎస్, బిజెపి కుట్రల నుంచి జాగ్రత్తగా వుండాలని మంత్రి సురేఖ ప్రజలకు సూచించారు. కెటిఆర్ తనను తాను ఎక్కువగా ఊహించుకోవడం మానేస్తే బాగుంటుందని సలహానిచ్చారు. ప్రధాన ప్రతిపక్ష నాయకునిగా కేసీఆర్ స్పందించాలిగానీ, అన్నీ తానే అన్నట్లు వ్యవహరించడం కెటిఆర్ నియంత లక్షణాన్ని స్పష్టం చేస్తున్నదని స్పష్టం చేశారు.

**పదవులు శాశ్వతం కాదు, వ్యక్తిత్వమే శాశ్వతం**

"మీ అవినీతి, అక్రమాలతో ఓ వైపు నిధుల లేక అప్పులు చేస్తూ ప్రజాసంక్షేమ పథకాలను అమలుచేస్తుంటే, మరోవైపు సీఎం రేవంత్ రెడ్డి ఫ్యామిలీ దోచుకుంటున్నదని కెటిఆర్ అంటున్నాడు. అందరూ ఆయన కుటుంబం లాగానే వుంటారని, సీఎం ఫ్యామిలీ పై బురదజల్లేందుకు కెటిఆర్ విశ్వప్రయత్నాలు చేస్తున్నాడు. పదవులు ఎప్పటికీ శాశ్వతం కాదనీ, వ్యక్తిత్వమే శాశ్వతమని మంత్రి సురేఖ అన్నారు. ప్రతిపక్షంగా మీరిచ్చే సూచలను, సలహాలను తప్పక స్వీకరిస్తామని, అభివృద్ధి పనులను అడ్డుకుంటే మాత్రం సహించేది లేదని మంత్రి సురేఖ స్పష్టం చేశారు. కెటిఆర్ ఎక్కడికి పోయినా అన్ని వర్గాల ప్రజలు ఛీ కొడుతున్నారు. ప్రతిపక్షంగా వున్నప్పటికీ ప్రజలకు మీ పై నమ్మకం లేదనే విషయాన్ని తేటతెల్లమైందని మంత్రి పేర్కొన్నారు. మీరెన్ని కుట్రలు చేసినా, ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికైన కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఐదేళ్ళ కాలంపాటు సంపూర్ణంగా పాలించి రాష్ట్రాన్ని పురోగామి రాష్ట్రంగా తీర్చిదిద్దుతుందని మంత్రి సురేఖ స్పష్టం చేశారు.




విశ్వంభర
www.vishvambhara.com




# తొలి వన్డేలో భారత మహిళా జట్టుపై ఆసీస్ విజయం

**సిడ్నీ:** ఆస్ట్రేలియాతో జరిగిన తొలి వన్డేలో భారత మహిళా జట్టు ఓటమిపాలైంది. తొలుత బ్యాటింగ్ చేసిన టీమ్ఇండియా 100 పరుగులకు ఆలౌటైంది. అనంతరం లక్ష్య ఛేదనలో ఆసీస్ కూడా తడబాటుకు గురైంది. టార్గెట్ 101 పరుగులే కావడంతో.. వికెట్లు పడినా ఆసీస్ ఇబ్బంది పడలేదు. కేవలం 16.2 ఓవర్లలోనే ఐదు వికెట్లను కోల్పోయి ఆసీస్ విజయం సాధించింది. ఓపెనర్లు జార్జియా వోల్ (46), ఫోబ్ లిట్చ్‌ఫీల్డ్ (35) రాణించారు. భారత బౌలర్లలో రేణుకా ఠాకూర్ 3, ప్రియా మిశ్రా 2 వికెట్లు తీశారు.

**కుప్పకూలిన భారత్..**

కెరీర్‌లో తొలి వన్డే ఆడుతోన్న ఆసీస్ బౌలర్ మెగాన్ స్కట్ (5/19) ఐదు వికెట్ల ప్రదర్శనతో భారత్ బ్యాటర్లను బెంబేలెత్తించింది. భారత బ్యాటర్లలో జెమీమా రోడ్రిగ్స్ (23) టాప్ స్కోరర్. ఆమెతోపాటు హర్లీన్ డియోల్ (19), హర్మన్ ప్రీత్ కౌర్ (17), రిచా ఘోష్ (14) మాత్రమే రెండంకెల స్కోరు సాధించారు. ఓపెనర్లు ప్రియా పునియా 3, స్మృతీ మంధాన 8, దీప్తి శర్మ 1, సైమా ఠాకూర్ 4, టిటాస్ సధు 2 పరుగులు చేశారు. ఆసీస్ బౌలర్లలో స్కట్ 5 వికెట్లు.. కిమ్ గార్త్, గార్డెనర్, సదర్లాండ్, అలానా కింగ్ తలో వికెట్ తీశారు.

# రేపటి నుంచి రెండో టెస్టు.. ఆసీస్ జట్టులోకి బోలాండ్



**దిల్లీ:** భారత్‌తో అడిలైడ్‌లో శుక్రవారం నుంచి జరగనున్న రెండో టెస్టుకు ఆస్ట్రేలియా తుది జట్టును ప్రకటించింది. స్పీడ్ బౌలర్ స్కాట్ బోలాండ్‌కు స్థానం కల్పించారు. 18 నెలల బ్రేక్ తర్వాత అతను మళ్లీ జాతీయ జట్టుకు ఆడనున్నట్లు కెప్టెన్ ప్యాట్ కమ్మిన్స్ తెలిపాడు. అడిలైడ్‌లో డే అండ్ నైట్ టెస్టు కావడంతో.. బోలాండ్‌కు అవకాశం ఇచ్చినట్లు తెలుస్తోంది. తొలి టెస్టులో గాయపడ్డ జోష్ హేజిల్‌వుడ్ స్థానంలో అతన్ని తీసుకున్నారు. ఆల్‌రౌండర్ మార్ష్‌కు వెన్ను నొప్పి ఉన్నా.. అతన్ని రెండో టెస్టుకు కొనసాగిస్తున్నారు. కొన్ని రోజుల క్రితం మనూకా ఓవల్‌లో ప్రైమ్‌మినిస్టర్ లెవన్‌తో జరిగిన మ్యాచ్‌లో బోలాండ్ మెరుగ్గా బౌలింగ్ చేశాడు. వికెట్ తీసుకోకున్నా.. బ్యాటర్‌ను కట్టడి చేయగలిగాడు. బోర్డర్ గవాస్కర్ ట్రోఫీలో భాగంగా రెండు జట్ల మధ్య అయిదు టెస్టు మ్యాచ్‌లు జరగనున్నాయి. అయితే పెర్త్‌లో జరిగిన తొలి టెస్టులో 295 రన్స్ తేడాతో ఇండియా నెగ్గింది.

# నేను మిడిలార్డర్‌లో బ్యాటింగ్ చేస్తా

## బ్యాటింగ్ ఆర్డర్‌పై రోహిత్ శర్మ క్లారిటీ



తొలి టెస్టులో ఆస్ట్రేలియాపై జస్‌ప్రీత్ బుమ్రా సారథ్యంలో భారత్ విజయం సాధించింది. వ్యక్తిగత కారణాలతో మొదటి మ్యాచ్‌కు రెగ్యులర్ సారథి రోహిత్ అందుబాటులో లేని సంగతి తెలిసిందే. ఆ తర్వాత భారత జట్టుతో రోహిత్ చేరాడు. మొదటి టెస్టులో ఓపెనర్‌గా కేఎల్ రాహుల్ సక్సెస్ కావడంతో.. రోహిత్ బ్యాటింగ్ స్థానం ఎక్కడ? అనే ప్రశ్న తలెత్తింది. మాజీలు ఎవరికి తోచినవిధంగా వారు విశ్లేషణ చేశారు. అయితే, వాటికి ముగింపు చెబుతూ కెప్టెన్ రోహిత్ శర్మనే క్లారిటీ ఇచ్చేశాడు. అడిలైడ్ వేదికగా శుక్రవారం నుంచి పింక్‌బాల్ టెస్టు ప్రారంభం కానుంది. ఈ క్రమలో రోహిత్ ప్రెస్ కాన్ఫరెన్స్‌లో మాట్లాడాడు. కేఎల్ రాహుల్ ఓపెనర్‌గా వస్తాడని.. తాను మిడిలార్డర్‌లో బ్యాటింగ్ చేస్తానని వెల్లడించాడు. ''కేఎల్ రాహుల్ ఇన్నింగ్స్‌ను ప్రారంభిస్తాడు. నేను మిడిల్ ఆర్డర్‌లో ఏదొక ప్లేస్‌లో ఆడతా. బ్యాటర్‌గా ఇది నాకు అంత ఈజీ కాదు. కానీ, జట్టుకు ఇదే బెస్ట్ ఆప్షన్. ఎలాంటి నిర్ణయం తీసుకున్నా విజయం కోసం చేస్తాం. ఫలితం అనుకూలంగా రాబట్టేందుకు దేనికైనా సిద్ధమే. తొలి టెస్టులో యశస్వి - కేఎల్ అద్భుతంగా ఆడారు. ఆ సమయంలో నేను చిన్నారిని చేతుల్లో ఎత్తుకొని ఉన్నా. కేఎల్ రాహుల్ బ్యాటింగ్ చూశా. అతడి ఆటను చూడటం బాగుంది. అందుకే, బ్యాటింగ్ ఆర్డర్‌లో మార్పులు చేయాల్సిన అవసరం లేదనిపించింది. భవిష్యత్తు గురించి ఇప్పుడే చెప్పలేం. పరిస్థితులను బట్టి నిర్ణయాలు ఉంటాయి.కేఎల్ రాహుల్ విదేశీ గడ్డపై మెరుగైన ఆటతీరు ప్రదర్శిస్తాడు. ఇప్పుడు జట్టులో అతడు ఉండేందుకు పూర్తిగా అర్హుడు. తొలి టెస్టులో భారత్ విజయం సాధించడంలో కీలక పాత్ర పోషించాడు. జైస్వాల్‌తో (Yashasvi Jaiswal) కలిసి ద్విశతక భాగస్వామ్యం నిర్మించాడు. పెర్త్ వంటి పిచ్‌పై నిలకడగా ఆడటం తేలికైన విషయం కాదు. ఇలాంటప్పుడు జట్టు కూర్పును మార్చాల్సిన అవసరం లేదనిపించింది. కెప్టెన్‌గా నేను ఏ నిర్ణయం తీసుకున్నా జట్టుకు ఉపయుక్తంగా ఉండాలి'' అని రోహిత్ వెల్లడించాడు. పెర్త్ వేదికగా జరిగిన తొలి టెస్టులో (AUS vs IND) భారత్ 295 పరుగుల తేడాతో ఆసీస్‌ను చిత్తు చేసింది. ఓపెనర్‌గా వచ్చిన కేఎల్ తొలి ఇన్నింగ్స్‌లో స్వల్ప వ్యవధిలో వికెట్లు పడినా.. క్రీజ్‌లో పాతుకుపోయి మరీ 26 పరుగులు (74 బంతుల్లో) చేశాడు. ఈ ఇన్నింగ్స్‌లో టీమ్ఇండియా 150 పరుగులకే ఆలౌటైన సంగతి తెలిసిందే. అనంతరం రెండో ఇన్నింగ్స్‌లో కేఎల్ హాఫ్ సెంచరీ (77) చేయడంతోపాటు టీమ్ఇండియా భారీ స్కోరు సాధించడంలో కీలక పాత్ర పోషించాడు.

# టీ20ల్లో బరోడా వరల్డ్ రికార్డు..

## అత్యధిక సిక్సర్లు నమోదు

**ఇండోర్:** సయ్యద్ ముస్తాక్ అలీ ట్రోఫీ మ్యాచ్‌లో బరోడా జట్టు ప్రపంచ రికార్డు నమోదు చేసింది. టీ20ల్లో అత్యధిక స్కోరు చేసిన జట్టుగా నిలిచింది. సిక్కింతో జరిగిన మ్యాచ్‌లో ఫస్ట్ బ్యాటింగ్ చేసిన బరోడా జట్టు 5 వికెట్ల నష్టానికి 349 రన్స్ చేసింది. ఇండోర్‌లో జరుగుతున్న మ్యాచ్‌లో బరోడా బ్యాటర్ భాను పానియా 51 బంతుల్లో 134 రన్స్ చేశాడు. ఆ రైట్‌హ్యాండ్ బ్యాటర్ 15 సిక్సర్లు, 5 బౌండరీలు బాదాడు.



260 స్ట్రయిక్ రేట్‌తో అతను స్కోరింగ్ చేశాడు. శివాలిక్ శర్మ 17 బంతుల్లో 55, విష్ణు సోలాంకి 16 బంతుల్లో 50, అభిమన్యు సింగ్ 17 బంతుల్లో 53 రన్స్ చేశారు.టీ20 ఇన్నింగ్స్‌లో అత్యధిక సిక్సర్లు కొట్టిన రికార్డును బరోడా సొంతం చేసుకున్నది. ఈ మ్యాచ్‌లో 37 సిక్సర్లు బాదింది బరోడా. గతంలో గాంబియాతో జరిగిన మ్యాచ్‌లో జింబాబ్వే జట్టు 27 సిక్సర్లు కొట్టింది. టీ20ల్లో గతంలో ఓ సారి 300 స్కోరు దాటింది. 2023లో మంగోలియాతో జరిగిన టీ20 మ్యాచ్‌లో నేపాల్ 3 వికెట్ల నష్టానికి 314 రన్స్ చేసింది.

# సన్నీ వ్యాఖ్యలను ఎవరు పట్టించుకొంటారు: ట్రావిస్ హెడ్



**సిడ్నీ:** రెండో టెస్ట్‌కు ఆసీస్ జట్టులో సీమర్ జోష్ హేజిల్‌వుడ్ స్థానం కోల్పోనున్నాడని భారత మాజీ ఆటగాడు సునీల్ గావస్కర్ చేసిన వ్యాఖ్యలు దుమారం రేపాయి. దీనికి ఆతిథ్య జట్టు బ్యాటర్ ట్రావిస్ హెడ్ స్పందిస్తూ ఆ వ్యాఖ్యలను కొట్టిపారేశాడు. ఇటీవల ఓ పత్రికకు గావస్కర్ రాసిన వ్యాసంలో ''ఆసీస్ జట్టులో భయం అలముకుంది. అందుకే కొందరు సీనియర్లపై వేటు పడింది. తొలి టెస్ట్ మూడో రోజు హేజిల్‌వుడ్ మీడియా ఇంటర్వ్యూ సందర్భంగా బ్యాటర్లే ఇక ఏమైనా చేయాలంటూ వ్యాఖ్యానించాడు. తర్వాత ఆ జట్టులో బీటలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. ఇది జరిగిన కొన్నాళ్లకే అతడు రెండో టెస్టు జట్టులో స్థానం కోల్పోయాడు. సిరీస్ మొత్తానికి అతడిని బయట ఉంచే అవకాశం కూడా ఉంది. వాస్తవానికి హేజిల్‌వుడ్ మీడియా సమావేశంలో అతడు చేసిన వ్యాఖ్యల్లో ఎవరికీ తప్పు కనిపించలేదు. అంతా మిస్టరీగా ఉంది. గతంలో టీమ్ ఇండియాలో ఇలానే ఉండేది. ఇప్పుడు ఆసీస్‌లో అలా జరుగుతోంది'' అని పేర్కొన్నాడు. ఈ వ్యాఖ్యలపై ఆస్ట్రేలియా స్టార్ బ్యాటర్ ట్రావిస్ హెడ్ ఓ పాడ్‌కాస్ట్‌లో స్పందించాడు. సన్నీ వ్యాఖ్యలు చాలా హాస్యాస్పదంగా ఉన్నాయన్నాడు. హేజిల్‌వుడ్‌ను జట్టు నుంచి పక్కనపెట్టారన్న వ్యాఖ్యలను చూసి ఆశ్చర్యపోయాను. అయినా, వాటిని ఎవరు పట్టించుకొంటారు. ప్రతి ఒక్కరికీ అభిప్రాయం వ్యక్తం చేసుకునే హక్కుంటుందని వ్యాఖ్యానించాడు. ''ఇప్పుడు ఆయన వినోద పరిశ్రమలో ఉన్నారని కొన్ని జట్లు అంటున్నాయి. ప్రస్తుతం ఆయన వ్యాఖ్యాతల బృందంలో సభ్యుడు. అలాంటి వ్యాఖ్యాలను ఆయనకు వినోదాన్నిస్తే.. అదే కొనసాగించమనండి'' అని పేర్కొన్నాడు. మాజీ ఆసీస్ సారథి ఆరోన్ ఫించ్ కూడా సన్నీ వ్యాఖ్యలను కొట్టిపారేశాడు.

# ఛాంపియన్స్ ట్రోఫీపై పీసీబీ డిమాండ్లు!

## పాక్‌కు ధీటైన జవాబిచ్చిన బీసీసీఐ..!



ఇస్లామాబాద్‌: వచ్చే ఏడాది పాకిస్థాన్ వేదికగా ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ జరగాల్సి ఉన్నది. ఈ టోర్నీపై ఇంకా ప్రతిష్టంభన నెలకొన్నది. పీసీబీ, బీసీసీఐ మధ్య ఈ జరుగుతున్న చర్చలు ఇప్పట్లో కొలిక్కి వచ్చేలా కనిపించడం లేదు. పాక్‌కు టీమిండియాను పంపేది లేదని బీసీసీఐ స్పష్టం చేసింది. హైబ్రిడ్ మోడల్‌లో నిర్వహించాలని చెప్పింది. అయితే, హైబ్రిడ్ మోడల్‌లో నిర్వహించేందుకు అంగీకరించిన పాక్.. ఐసీసీ ఎదుట పలు డిమాండ్లను పెట్టింది. భారత్‌లో భవిష్యత్‌లో జరుగబోయే టోర్నీల్లో ఆడేందుకు తాము కూడా వెళ్లమని.. హైబ్రిడ్ మోడల్‌లోనే నిర్వహించాలని పట్టుబడుతున్నది.పాక్ డిమాండ్లను భారత క్రికెట్ బోర్డు తిరస్కరించింది. భద్రతా కారణాల దృష్ట్యా ఛాంపియన్స్ ట్రోఫీ కోసం భారత జట్టును పాక్‌కు పంపేందుకు నిరాకరిస్తున్నట్లు చెప్పింది. దేశంలో భద్రతాపరమైన ముప్పు లేనందున భారత్‌లో జరిగే ఐసీసీ ఈవెంట్స్‌కి హైబ్రిడ్ మోడల్‌ని అంగీకరించేది లేదంటూ పీసీబీ డిమాండ్‌ను బీసీసీఐ తోసిపుచ్చింది. ఈ విషయంలో ఐసీసీకి బీసీసీఐ స్పష్టమైన సందేశం పంపిందని టెలిగ్రాఫ్‌కు సంబంధిత వర్గాలు తెలిపాయి. దాంతో ఛాంపియన్స్ ట్రోఫీ నిర్వహణ వ్యవహారం ప్రస్తుతం ఐసీసీకి తలనొప్పి వ్యవహారంగా మారింది. రాబోయే కాలంలో భారత్ పలు ఐసీసీ టోర్నీలకు ఆతిథ్యం ఇవ్వబోతున్నది. శ్రీలంకతో కలిసి మహిళల వన్డే ప్రపంచకప్ 2025, 2026లో టీ20 వరల్డ్ కప్‌కి ఆతిథ్యం ఇవ్వనున్నది. 2029 ఛాంపియన్స్ ట్రోఫీ, 2031 వన్డే ప్రపంచకప్ భారత్‌లోనే జరగాల్సి ఉంది. ఈ క్రమంలో ప్రస్తుత సంక్షోభానికి ముగింపు పలికేందుకు సామరస్యపూర్వకమైన పరిష్కారాన్ని కనుగొనేందుకు సంబంధిత పక్షాలన్నీ పేర్కొన్నాయి. త్వరలోనే ఐసీసీతో బీసీసీఐ బోర్డ్ సమావేశం కానుందని ఓ నివేదిక పేర్కొంది. ఈ వ్యవహారంలో పాక్ మొండి వైఖరిని కొనసాగిస్తే వచ్చే ఏడాది జరిగే ఛాంపియన్స్ ట్రోఫీకి ఆతిథ్యం ఇచ్చే హక్కులను పాక్ బోర్డు కోల్పోయే అవకాశం ఉన్నది.



# సయ్యద్ ముస్తాక్ అలీ ట్రోఫీలో టీ20ల్లో బరోడా రికార్డు స్కోరు

**బరోడా:**

సయ్యద్ ముస్తాక్ అలీ ట్రోఫీలో రికార్డుల పరంపర కొనసాగుతోంది. ఇటీవల ఉర్విల్ పటేల్ వరుసగా అత్యల్ప బంతుల్లో సెంచరీలు సాధించిన బ్యాటర్‌గా నిలిచిన సంగతి తెలిసిందే. తాజాగా బరోడా జట్టు టీ20ల్లోనే అత్యధిక పరుగులు చేసిన తొలి జట్టుగా రికార్డు సృష్టించింది. ఇప్పటివరకు అత్యధిక స్కోరు చేసిన జట్టుగా జింబాబ్వే పేరిట రికార్డు ఉండేది. ఈ ఏడాది అక్టోబర్‌లో గాంబియాపై 344/4 స్కోరు చేసింది. ఇప్పుడు ఆ రికార్డును అధిగమిస్తూ బరోడా ఐదు వికెట్ల నష్టానికి 349 పరుగులు చేసింది. ఇప్పటివరకు ప్రపంచ టీ20 క్రికెట్‌లో ఇదే టాప్ స్కోర్.

**సిక్కింపై భారీ విజయం..**

సిక్కింతో జరిగిన మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన బరోడా 349/5 స్కోరు చేసింది. బరోడా బ్యాటర్లు భాను పానియా (134నాటౌట్: 51 బంతుల్లో 5 ఫోర్లు, 15 సిక్స్‌లు), శివాలిక్ శర్మ (55:17 బంతుల్లో), అభిమన్యు సింగ్ (53: 17 బంతుల్లో) సోలాంకి (50: 16 బంతుల్లో), షష్వాత్ రావత్ (43: 16 బంతుల్లో) చెలరేగిపోయారు. బంతిని ఎడాపెడా బాదేసి పరుగులు రాబట్టారు. అనంతరం భారీ లక్ష్య ఛేదనలో సిక్కిం ఏమాత్రం పోటీ ఇవ్వలేకపోయింది. నిర్ణీత 20 ఓవర్లలో సిక్కిం ఏడు వికెట్ల నష్టానికి 86 పరుగులే చేయగలిగింది. దీంతో 263 పరుగుల భారీ తేడాతో బరోడా విజయం సాధించింది. ఈ మ్యాచ్‌లో భారత స్టార్ ఆటగాడు హార్దిక్ పాండ్య ఆడలేదు. కెప్టెన్‌గా కృనాల్ పాండ్య వ్యవహరించాడు. టీ20 క్రికెట్‌లో పరుగులపరంగా అత్యధిక వ్యత్యాసంతో గెలిచిన నాలుగో జట్టుగా బరోడా నిలిచింది. జింబాబ్వే 290 పరుగుల తేడాతో గాంబియాను ఓడించగా.. నేపాల్ (మంగోలియాపై 273 పరుగులు), నైజీరియా (ఐవరీ కోస్ట్‌పై 264 పరుగులు) ఈ ఘనతను సాధించాయి.

# వరుస లాభాల్లో మార్కెట్లు

## 800 పాయింట్లకుపైగా పెరిగిన సెన్సెక్స్

**ముంబయి:** దేశీయ స్టాక్ మార్కెట్లు మళ్లీ లాభాల బాట పట్టాయి. గురువారం వరుసగా ఐదో సెషన్‌లో సూచీలు లాభాల్లో ముగిశాయి. త్వరలో ఆర్‌బీఐ ఎంపీసీ సమావేశం జరుగనున్న విషయం తెలిసిందే. వడ్డీ రేట్లపై కోత విధించే అవకాశం ఉన్నట్లు తెలుస్తున్నది. ఈ క్రమంలో మార్కెట్లలో ఉత్సాహం నింపినట్లయ్యింది. దానికి తోడు ప్రపంచ మార్కెట్లలోని సానుకూల పవనాలతో పాటు విదేశీ మదుపరులు కొనుగోళ్లకు దిగడంతో సూచీలు పెరిగాయి. కిత్రం సెషన్‌తో పోలిస్తే సెన్సెక్స్ 81,182.74 పాయింట్ల వద్ద లాభాల్లో మొదలైంది. ఇంట్రాడేలో 80,467.37 పాయింట్ల కనిష్ఠానికి చేరిన సెన్సెక్స్.. గరిష్ఠంగా 82,317.74 పాయింట్ల మార్క్‌ని తాకింది.చివరకు 809.53 పాయింట్లు పెరిగి.. 81,765.86 వద్ద స్థిరపడింది. నిఫ్టీ 240.95 పాయింట్లు పెరిగి 24,708.40 స్థిరపడింది. దాదాపు 2,050 షేర్లు పెరగ్గా.. 1758 షేర్లు పతనమయ్యాయి. నిఫ్టీలో టీసీఎస్, ఇన్ఫోసిస్, టైటాన్ కంపెనీ, ట్రెంట్, డాక్టర్ రెడ్డీస్ ల్యాబ్స్ అత్యధికంగా లాభపడ్డాయి. ఎస్‌బీఐ లైఫ్ ఇన్సూరెన్స్, బజాజ్ ఆటో, హెచ్‌డీఎఫ్‌సీ లైఫ్, ఎన్‌టీపీసీ, గ్రాసిమ్ ఇండస్ట్రీస్ నష్టపోయాయి. ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ ఇండెక్స్ 2శాతం పెరగ్గా.. రియాల్టీ, పీఎస్‌యూ బ్యాంక్ మినహా మిగిలిన అన్ని రంగాల సూచీలు లాభాల్లో ముగిశాయి. బీఎస్ఈ మిడ్‌క్యాప్, స్మాల్‌క్యాప్ సూచీలు స్వల్ప లాభాలతో ముగిశాయి.



# విశాల్ మెగామార్ట్ ₹8వేల కోట్ల ఐపీఓ

## డిసెంబర్ 11 నుంచి ప్రారంభం




**దిల్లీ:** గురుగ్రామ్ ప్రధాన కార్యాలయంగా దేశవ్యాప్తంగా సూపర్‌మార్ట్‌లను నిర్వహిస్తున్న విశాల్ మెగామార్ట్ తొలి పబ్లిక్ ఇష్యూకు రానుంది. మార్కెట్ నుంచి రూ.8 వేల కోట్లు సమీకరించేందుకు ఉద్దేశించిన ఈ ఐపీఓ డిసెంబర్ 11న ప్రారంభమై 13న ముగియనుంది. యాంకర్ ఇన్వెస్టర్లకు డిసెంబర్ 10న బిడ్డింగ్ విండో తెరుచుకోనుంది. ధరల శ్రేణి వివరాలు ఇంకా తెలియాల్సి ఉంది. ఈ ఐపీఓ పూర్తి ఆఫర్ ఫర్ సేల్ రూపంలో జరగనుంది. ప్రమోటర్ సంస్థ అయిన సమయత్ సర్వీసెస్ ఎల్ఎల్‌పీ.. ఇష్యూ ద్వారా తన వాటాలను విక్రయించనుంది. ప్రస్తుతం విశాల్ మెగామార్ట్‌లో ఆ సంస్థకు 96.55 శాతం వాటా ఉంది. తాజా షేర్లు జారీ చేయడం లేదు. అంటే మార్కెట్ నుంచి సమీకరించిన నిధులు మొత్తం వాటాదారులకే చేరనున్నాయి. పబ్లిక్ ఇష్యూ కోసం కాన్ఫిడెన్షియల్ మార్గంలో సెబీకి దరఖాస్తు చేసుకోగా.. సెప్టెంబర్ 25న గ్రీన్ సిగ్నల్ లభించింది.మధ్య, దిగువ మధ్యతరగతి వినియోగదారులే లక్ష్యంగా విశాల్ మెగామార్ట్ వివిధ నగరాల్లో నెలకొల్పింది. 2024 జూన్ 30 నాటికి దేశవ్యాప్తంగా 626 స్టోర్లు ఉన్నాయి. మొబైల్ యాప్, వెబ్‌సైట్ ద్వారానూ విక్రయాలు జరుపుతోంది. తమ రిటైల్ స్టోర్లలో ఇన్-హౌస్‌తో పాటు థర్డ్ పార్టీ బ్రాండ్లనూ విక్రయిస్తోంది. దుస్తులు, జనరల్ ఉత్పత్తులు, ఎఫ్ఎంసీజీ ఉత్పత్తులు ఈ స్టోర్లలో లభిస్తాయి. కోటక్ మహీంద్రా క్యాపిటల్ కంపెనీ, ఐసీఐసీఐ సెక్యూరిటీస్, ఇంటెన్సివ్ ఫిస్కల్ సర్వీసెస్, జెఫ్రీస్ ఇండియా, జేపీ మోర్గాన్ ఇండియా, మోర్గాన్ స్టాన్లీ ఇండియా ఈ పబ్లిక్ ఇష్యూకు బుక్ రన్నింగ్ లీడ్ మేనేజర్లుగా వ్యవహరిస్తున్నాయి.

# రూ.79వేల మార్క్ దాటిన బంగారం

**దిల్లీ:** దేశ రాజధాని ఢిల్లీలో గురువారం తులం బంగారం (24 క్యారెట్స్) ధర రూ.300 పెరిగి రూ.79 వేల మార్కును దాటేసి రూ.79,150 వద్ద స్థిర పడింది. బుధవారం 78,850 వద్ద ముగిసింది. రిటైలర్లు, జ్యువెల్లరీ ఆభరణాల తయారీ దారుల నుంచి గిరాకీ పెరగడంతో బంగారం ధరలు పుంజుకుంటున్నాయి. మరోవైపు కిలో వెండి ధర మూడో రోజు పెరిగింది. గురువారం కిలో వెండి ధర రూ.1,300 వృద్ధితో రూ.93,800 పలికింది. బుధవారం కిలో వెండి రూ.92,500 వద్ద స్థిర పడింది. మల్టీ కమోడిటీ ఎక్స్ఛేంజ్ (ఎంసీఎక్స్)లో ఫిబ్రవరి డెలివరీ బంగారం ధర రూ.160 తగ్గిపోయి రూ.76,932 వద్ద ముగిసింది. ఇంట్రా డే ట్రేడింగ్‌లో రూ.76,700-77,400 మధ్య తచ్చాడింది. కిలో వెండి మార్చి డెలివరీ ధర రూ.188 తగ్గి రూ.93,105 వద్ద ముగిసింది. అంతర్జాతీయ మార్కెట్లో కామెక్స్ గోల్డ్ ఫ్యూచర్స్‌లో ఔన్స్ బంగారం ధర 7.20 డాలర్లు వృద్ధి చెంది, 2,669 డాలర్లు పలికింది. ఔన్స్ వెండి ధర 0.27 శాతం తగ్గి 31.93 డాలర్లకు చేరుకున్నది.



# భారత్‌లో రూ.6 వేల కోట్ల పెట్టుబడి పెట్టనున్న వన్‌ప్లస్

**ముంబయి:** ప్రముఖ చైనీస్ స్మార్ట్‌ఫోన్ తయారీ సంస్థ వన్‌ప్లస్..భారత్‌లో తన వ్యాపారంలో వచ్చే మూడేళ్లలో రూ.6 వేల కోట్ల వరకు పెట్టుబడి పెట్టాలని యోచిస్తున్నట్లు గురువారం తెలిపింది. భారత్‌లో ఉత్పత్తి ఆవిష్కరణలను, సేవలను మెరుగుపర్చడానికి వచ్చే మూడేళ్ల పాటు ఏటా రూ.2 వేల కోట్ల పెట్టుబడి పెట్టాలని కంపెనీ యోచిస్తోంది. భారత్‌లో బ్రాండ్‌కు సంబంధించిన భవిష్యత్తు పెట్టుబడి కోసం వ్యూహాత్మకంగా 'ప్రాజెక్ట్ స్టార్‌లైట్' పేరుతో ఈ పెట్టుబడి ప్రణాళిక ప్రారంభిస్తున్నట్లు కంపెనీ ఒక ప్రకటనలో తెలిపింది. ప్రాజెక్ట్ స్టార్‌లైట్ పెట్టుబడి మూడు కీలక రంగాలపై దృష్టి సారిస్తుంది. మన్నికైన పరికారాలను తయారు చేయడం, మెరుగైన కస్టమర్ సేవలను అందించడం, నిర్దిష్ట ఫీచర్స్‌ను అభివృద్ధి చేయడంపై దృష్టి పెట్టాలని కంపెనీ భావిస్తున్నట్లు వన్‌ప్లస్ ఇండియా సీఈఓ రాబిన్ లియు తెలిపారు.



# విలనిజం తగ్గిన మాస్ జాతర

‘పుష్ప: ది రైజ్’లో అల్లు అర్జున్ వన్ మ్యాన్ షో

హీరోయిజం, భావోద్వేగాలు పతాక స్థాయిలో పండాయి

బన్నీ నటన అదుర్స్

పుష్ప పాత్ర బలం ముందు తేలిపోయిన షెకావత్

పుష్ప, షెకావత్ ఒకరికొకొరు వేసే ఎత్తులు పైఎత్తులు అసలు సిసలు డ్రామాని పండిస్తాయి

జాతర ఎపిసోడ్‌లో శ్రీవల్లి పాత్ర కూడా కీలకం

సాదాసీదాగా మంగళం శ్రీను, ద్రాక్షాయణి పాత్రలు

హీరోయిజం, భావోద్వేగాల పరంగా ఆయన తీసుకున్న జాగ్రత్తలు సినిమాకి ప్రధాన బలం

ప్రథమార్థం అంతా ఒకెత్తైతే, విరామానికి ముందు వచ్చే సన్నివేశాలు మరో ఎత్తు

రాజీపడకుండా సాగిన సుకుమార్ మేకింగ్...

నిర్మాణం ఉన్నతంగా ఉంది

ఆకట్టుకున్న శ్రీకాంత్ విస్సా మాటలు

కూబా కెమెరా పనితనం సినిమాకి ప్రధాన ఆకర్షణ

ఎడిటింగ్‌లోనే పదును లేదు



**ఓ పాత్ర బ్రాండ్‌లా మారిపోయిందన్నా... ఓ మేనరిజాన్ని ప్రపంచం మొత్తం అనుకరించిందన్నా అందుకు కారణం... ‘పుష్ప: ది రైజ్’. అల్లు అర్జున్ కథానాయకుడిగా, సుకుమార్ దర్శకత్వంలో రూపొందిన ఈ చిత్రం సంచలన విజయం సాధించింది. దానికి కొనసాగింపు చిత్రం ‘పుష్ప2: ది రూల్’ మొదలవ్వక ముందే అంచనాలు ఆకాశాన్ని తాకాయి. అందుకు దీటుగా ఈసారి నేషనల్ కాదు.. ఇంటర్నేషనల్.. ఫైర్ కాదు, వైల్డ్ ఫైర్ అంటూ ప్రేక్షకుల్ని ఊరిస్తున్నాడు పుష్పరాజ్. మరి ఈ చిత్రం ఎలా ఉంది? తొలి సినిమాకి దీటుగా ఉందా?**

**(కథేంటంటే):** శేషాచలం అడవుల్లో ఓ కూలీగా ప్రయాణం మొదలుపెట్టి ఎర్రచందనం స్మగ్లింగ్ సిండికేట్‌ను నడిపే నాయకుడిగా ఎదుగుతాడు పుష్ప అలియాస్ పుష్పరాజ్ (అల్లు అర్జున్). తన దారికి ఎవ్వరు ఎదురొచ్చినా సరే తగ్గేదేలే అంటూ ఢీ కొట్టడమే అతడికి తెలుసు. డబ్బంటే లెక్కలేదు, పవర్ అంటే భయం లేదు. తన పేరునే ఓ బ్రాండుగా మార్చేస్తాడు. ఎస్పీ భన్వర్‌సింగ్ షెకావత్ (ఫహద్ ఫాజిల్)తో వైరం పెరిగి పెద్దదవుతుంది. మరోవైపు తన వ్యాపార సామ్రాజ్యాన్ని విదేశాలకీ విస్తరించడంపై దృష్టిపెడతాడు. పుష్ప బయట ఫైర్ కానీ... ఇంట్లో మాత్రం పెళ్లాం శ్రీవల్లి (రష్మిక మందన్న) మాట జవదాటడు. తన భర్త సీఎంతో కలిసి ఫొటో తీసుకుంటే చూసుకోవాలనేది ఆమె ఆశ. కోట్లకు పడగలెత్తిన పుష్ప పెళ్లాం చెప్పింది కదాని.. ఎమ్మెల్యే సిద్ధప్పనాయుడు (రావు రమేష్)తో కలిసి సీఎం దగ్గరికి వెళతాడు. అక్కడికి వెళ్లాక ఏం జరిగింది?షెకావత్‌ని ఢీ కొంటూ తన వ్యాపార సామ్రాజ్యాన్ని ఎలా విస్తరించాడు? ఆ వ్యాపారం రాజకీయాల్ని ఎలా శాసించింది? కేంద్రమంత్రి వీర ప్రతాప్ రెడ్డి (జగపతిబాబు)కీ, పుష్పకీ సంబంధం ఏంటి? అది వైరంగా ఎలా మారింది? అన్నది తెలియాలంటే సినిమా చూడాల్సిందే!

**ఎలా ఉందంటే:** తొలి భాగంతో పోలిస్తే, దర్శకుడు సుకుమార్ ‘పుష్ప’ ప్రపంచాన్ని, కథ, మేకింగ్ పరిధినీ పెంచాడు. నేషనల్ కాదు... ఇంటర్నేషనల్.. ఫైర్ కాదు, వైల్డ్ ఫైర్ అన్నట్టుగానే అన్ని విషయాల్లోనూ పెరిగిన మోతాదు కనిపిస్తుంది. తొలి సినిమాలో అల్లు అర్జున్‌కు ఉన్న మాస్ ఇమేజ్‌నే నమ్ముకుని ఆయన పాత్ర, హీరోయిజంపైనే దృష్టిపెట్టిన సుకుమార్ ఈసారి తానూ ఛార్జ్ తీసుకున్నాడు. కథలో తన మార్క్ సైకలాజికల్ గేమ్‌ని మేళవించే ప్రయత్నం చేశాడు. దాంతో ఈసారి మరింత డ్రామా పండింది. దానికితోడు వైల్డ్ ఫైర్‌లాంటి పుష్పరాజ్ ఉండనే ఉన్నాడు. మరింత బలంగా తీర్చిదిద్దిన ఆ పాత్రపై అల్లు అర్జున్ పూర్తిస్థాయిలో ప్రభావం చూపించాడు. దాంతో ఈ సినిమా అభిమానులకు అసలు సిసలు సంబరమైతే, సాధారణ ప్రేక్షకులకూ ఓ మంచి మాస్ సినిమా చూసిన అనుభూతి కలుగుతుంది.

ఇంటర్నేషనల్ టచ్ ఇస్తూ సినిమాని ఆరంభించిన దర్శకుడు అడుగడుగునా ఎలివేషన్స్‌తో కట్టిపడేసే ప్రయత్నం చేశాడు. షెకావత్ పట్టుకున్న తన మనుషుల్ని పోలీస్ స్టేషన్‌కి వెళ్లి విడిపించడం, మొదలుకుని ముఖ్యమంత్రి దగ్గరికి వెళ్లి తన మార్క్ రాజకీయం చేయడం వరకూ సాగే సన్నివేశాలతో పుష్ప పాత్ర నైజం ఎలాంటిదో ఆవిష్కరించాడు దర్శకుడు. ఆ తర్వాత మాల్దీవుల్లో వ్యాపార ఒప్పందం, అక్కడ వంద కోట్లతో పుష్ప చేసే కొనుగోలు సినిమాలో ఉన్న మరో కీలకమైన ఎలివేషన్. ఇక పుష్ప, షెకావత్ ఒకరికొకొరు వేసే ఎత్తులు పైఎత్తులు అసలు సిసలు డ్రామాని పండిస్తాయి.ప్రథమార్థం అంతా ఒకెత్తైతే, విరామానికి ముందు వచ్చే సన్నివేశాలు మరో ఎత్తు. పుష్ప... షెకావత్‌కి ఊహించని రీతిలో ఝలక్ ఇవ్వడం ఆకట్టుకుంటుంది. అలాగని సినిమా పుష్ప వ్యాపారం చుట్టూనే సాగదు. కుటుంబ నేపథ్యంలో సాగే డ్రామా కూడా కీలకం. తన భార్య శ్రీవల్లి మాట జవదాటని భర్తగా పుష్ప నడుచుకునే తీరు, వాళ్లిద్దరి మధ్య ప్రేమ, ఫీలింగ్స్ సన్నివేశాలు గిలిగింతలు పెడతాయి. భర్త... భార్య మాట వింటే ఎలా ఉంటుందనే విషయాన్ని కథతోనూ లింక్ పెట్టిన తీరు ఆకట్టుకుంటుంది.

ద్వితీయార్థంలో గంగమ్మ జాతర ఎపిసోడ్ హైలైట్. అల్లు అర్జున్ చీర కట్టుకున్నప్పుడంతా థియేటర్ దద్దరిల్లిపోతుంది. జాతర ఎపిసోడ్‌లో హీరోయిజం, భావోద్వేగాలు పతాక స్థాయిలో పండాయి. ఇదే జాతర ఎపిసోడ్‌లో శ్రీవల్లి పాత్ర కూడా కీలకం అయ్యింది. ఆ తర్వాత రెండు వేల కోట్ల విలువ చేసే ఎర్రచందనాన్ని రాష్ట్రం, దేశం సరిహద్దుల్ని దాటించే ఎపిసోడ్ ఆకట్టుకుంటుంది. ద్వితీయార్థంలో చాలా వరకు కుటుంబం చుట్టూనే సన్నివేశాలు సాగాయి. ప్రి క్లైమాక్స్, క్లైమాక్స్ ఎపిసోడ్స్ అయితే అప్పటిదాకా సాగిన కథ నుంచి పూర్తిగా బయటికొచ్చినట్టుగా అనిపిస్తాయి. కథలోని అసలైన డ్రామా కట్ అయినట్టు అనిపించినా, పతాక సన్నివేశాల్లో భాగంగా వచ్చే పోరాట ఘట్టం, కుటుంబ భావోద్వేగాలు అలరిస్తాయి. పాటలకి మంచి టైమింగ్ కుదిరింది. ఫస్టాఫ్‌లో పీలింగ్ పాట మాస్‌తో విజిల్స్ వేయిస్తే, సెకండాఫ్‌లో సూసేకి, కిస్సిక్ పాటలు ఆ ఎనర్జీని మరోస్థాయికి తీసుకెళ్తాయి.

మరి సినిమాలో మైనస్‌లేవీ లేవా అంటే.. మూడు గంటల నిడివి ఉన్న ఈ సినిమాలో సాగదీత కూడా ఎక్కువే. ఆరంభంలో వచ్చే ఫైట్‌కీ, కథకీ సంబంధమేమీ ఉండదు. ద్వితీయార్థంలో షెకావత్‌కి పుష్ప ఓ బాక్స్‌లో పువ్వు పంపించడం, ఆ తర్వాత ఇద్దరూ సంజ్ఞలు చేసుకుంటూ సాగే ఎపిసోడ్ వృథా. సంభాషణలు పలికే విధానంలో కాస్త స్పష్టత కరవైంది. తొలి చిత్రం తరహాలోనే ఇందులోనూ బలమైన విలనిజం కనిపించలేదు. షెకావత్ పాత్రని పరిచయం చేయడంలో ఉన్నంత బిల్డప్ దాని ఎగ్జిక్యూట్ చేయడంలో లేదు. విలన్ పాత్ర కాస్త బలంగా ఉన్నప్పుడే హీరో పాత్ర ఎలివేట్ అవుతుంది. పుష్ప పాత్ర బలం ముందు షెకావత్ తేలిపోయాడు. మంగళం శ్రీను, ద్రాక్షాయణి పాత్రలు ఇందులో ఇంకా సాదాసీదాగా సాగుతాయి. ఓ ఆసక్తికర మలుపుతో ‘పుష్ప3’కు బాటలు వేశారు.

అల్లు అర్జున్ మరోసారి పుష్ప పాత్రలో ఒదిగిపోయాడు. యాస, హావభావాల విషయంలో ఈసారి ఇంకాస్త డోస్ పెంచి నటించాడు. పోరాట ఘట్టాలు, డ్యాన్స్‌లపైనా మరింత ప్రభావం చూపించాడు. జాతర ఎపిసోడ్‌లోనూ, పతాక సన్నివేశాల్లోనూ ఆయన నటన మరోస్థాయిలో ఉంది. జాతీయ అవార్డు విషయంలో ఉన్న అనుమానాలను జాతర ఎపిసోడ్‌లో తన నటనతో బన్ని పటాపంచలు చేశాడు.

రష్మికతో కెమిస్ట్రీ బాగా కుదిరింది. పీలింగ్స్, సూసేకి పాటల్లో ఇద్దరి జోడీ, వాళ్లు కలిసి చేసిన డ్యాన్సులు మెప్పిస్తాయి. రష్మిక ఈ సినిమాతో గ్లామర్ డోస్ కూడా పెంచింది. జాతర ఎపిసోడ్‌లోనూ ఆమె నటన బాగుంది. ‘కిస్సిక్’ పాటతో మెరిసిన శ్రీలీల డ్యాన్స్‌తో దుమ్మురేపింది. అందంతోనూ ఆకట్టుకుంది.

షెకావత్ పాత్రలో ఫహద్ ఫాజిల్ ఒదిగిపోయాడు. కానీ ఆ పాత్ర చాలా చోట్ల తేలిపోయింది. ఓ స్థాయిలో పరిచయమైన ఆ పాత్రలో సినిమా సాగుతున్న కొద్దీ సీరియస్‌నెస్ తగ్గిపోతూ వచ్చింది. ఆ పాత్ర ముగింపు కూడా లాజికల్‌గా అనిపించదు. రావు రమేష్ తప్ప సునీల్, అనసూయ తదితరుల పాత్రలకి పెద్దగా ప్రాధాన్యం లేదు. పతాక సన్నివేశాల్లో జగపతిబాబు, కన్నడ నటుడు తారక్ పొన్నప్ప భయపెడతారు. అల్లుఅర్జున్‌కి స్నేహితుడిగా జగదీష్ కీలక పాత్రలో కనిపిస్తాడు. ‘పుష్ప1’కథను కేశవ పాత్రతో చెప్పించారు. దానివల్ల కథనంలో ఓ మేజిక్ ఉంది. ఇందులో అది మిస్సయింది.

సాంకేతికంగా.. సినిమా ఉన్నతంగా ఉంది. ప్రతి విభాగం మంచి పనితీరుని ప్రదర్శించింది. దేవిశ్రీప్రసాద్ పాటలు, నేపథ్య సంగీతంతోనూ కట్టిపడేశాడు. మరో సంగీత దర్శకుడు సామ్ సీఎస్ కూడా నేపథ్య సంగీతంలో కీలక పాత్ర పోషించాడు. కూబా కెమెరా పనితనం సినిమాకి ప్రధాన ఆకర్షణ. కెమెరాతోపాటు, విజువల్ ఎఫెక్ట్స్, కళా విభాగం పనితీరుతో ప్రతి ఎపిసోడ్ గ్రాండియర్‌గా కనిపించింది. శ్రీకాంత్ విస్సా మాటలు ఆకట్టుకుంటాయి. ఎడిటింగ్‌లోనే పదును లేదు. సినిమా స్థాయి, అంచనాల మేరకు రాజీపడకుండా సాగిన సుకుమార్ మేకింగ్... హీరోయిజం, భావోద్వేగాల పరంగా ఆయన తీసుకున్న జాగ్రత్తలు సినిమాకి ప్రధాన బలం. ప్రతినాయక పాత్రల్ని డిజైన్ చేసిన విధానంలోనే లోపాలు కనిపిస్తాయి. మైత్రీ మూవీ మేకర్స్ నిర్మాణం ఉన్నతంగా ఉంది. ప్రతి సన్నివేశంలోనూ రిచ్‌నెస్ కనిపిస్తుంది,

**బలాలు**
+ అల్లు అర్జున్ నటన
+ మాస్ ఎలివేషన్స్
+ జాతర ఎపిసోడ్‌లో భావోద్వేగాలు
+ పాటలు, డ్యాన్స్

**బలహీనతలు**
- బలం లేని విలనిజం
- ద్వితీయార్థంలో కథ

**చివరిగా: పుష్ప2... థియేటర్లలో అల్లుఅర్జున్ రప్ప రప్పా**

# దీపక్ సరోజ్ కొత్త చిత్రం ప్రారంభం



ఎన్నో సినిమాలలో బాల నటుడిగా అలరించి సిద్ధార్థ రాయ్ సినిమాతో హీరోగా మారి ప్రేక్షకులను అలరించాడు దీపక్ సరోజ్. ఆయన హీరోగా రొమాంటిక్ కల్ట్ లవ్ స్టోరీ జానర్ సినిమా ప్రారంభమైంది. శ్రీ లక్ష్మీనరసింహ ఆర్ట్స్ ప్రొడక్షన్ నెంబర్ వన్ సినిమా నేడు పూజా కార్యక్రమాలతో వైభవంగా ప్రారంభమైంది. హరీష్ గదగాని దర్శకుడిగా పరిచయమవుతున్న ఈ చిత్రంతో తన్నీరు హరిబాబు నిర్మాతగా మారుతున్నారు. దీక్షిక, అనైరా హీరోయిన్లుగా నటిస్తున్న ఈ చిత్రంలో రఘుబాబు, హైపర్ ఆది, సత్య, యూట్యూబర్ పుంజు, యాదమ్మ రాజు, రచ్చ రవి వంటి వారు ఇతర కీలక పాత్రలలో నటిస్తున్నారు. ఈ రోజు అతిరథ మహారథుల సమక్షంలో ఈ చిత్రాన్ని సినిమా ఆఫీసులో వైభవంగా పూజా కార్యక్రమాలతో ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా దర్శకులు వేణు ఊడుగుల, ప్రదీప్ మద్దాలి, కమిటీ కుర్రాళ్ళు ఫేమ్ యదు వంశీ , క ఫేమ్ సుజిత్- సందీప్, సందీప్ సరోజ్, భరత్ పెద్దగాని, ఉదయ్ శర్మ, వంశీ చాగంటి, హైపర్ ఆది, రచ్చ రవి హాజరయ్యారు. పూజా కార్యక్రమాల అనంతరం ఈ సినిమా స్క్రిప్ట్ ని ప్రదీప్ మద్దాల, యదువంశీ అందించగా వేణు ఉడుగుల క్లాప్ కొట్టారు. సుజిత్ కెమెరా స్విచ్ ఆన్ చేయగా ఫస్ట్ షాట్ కి సందీప్ డైరెక్షన్ చేశారు.

డైరెక్టర్ మాట్లాడుతూ ఇది నా మొదటి సినిమా. కథ చెప్పగానే నిర్మాత వెంటనే మొదలుపెడదాం అన్నారు ఆయనకు జీవితాంతం రుణపడి ఉంటా. ఈ కథ ఒప్పుకున్నందుకు మా హీరో దీపక్ , హీరోయిన్ అనైరా ఇద్దరికీ థాంక్స్ చెబుతున్నాను. ఇక్కడికి వచ్చిన గెస్టులు వేణుకి, వంశీ గారికి, సందీప్ సుజిత్ గార్లకు, ప్రదీప్ గారికి చాలా థాంక్స్. ఇది కంప్లీట్ లవ్ జానర్ సినిమా. రొమాంటిక్ కాల్ టు లవ్ స్టోరీ గా ఈ సినిమాని ప్రేక్షకుల ముందుకు తీసుకొస్తున్నాం. జనవరిలో మొదలుపెట్టి ఏప్రిల్ లో ముగించాలని ప్లాన్ చేస్తున్నాము అన్నారు.

హీరో దీపక్ సరోజ్ మాట్లాడుతూ " నాన్నోయ్ రైలు తెమ్మన్నాను తెచ్చావా? అన్న ఆ అబ్బాయిని నేనే. సిద్ధార్థ రాయ్ సినిమాకి మంచి రిసెప్షన్ ఇచ్చారు.. నా పేరు దీపక్ సరోజ్.నాన్న రైలు డైలాగు ఎప్పుడూ ఎందుకు చెబుతానంటే.. నేను ఆ డైలాగ్ ద్వారానే తెలుగు ప్రేక్షకుల మనసుల్లో నిలిచిపోయాను. ఈ సినిమా డైరెక్టర్ హరీష్ గారు ఒక మంచి ప్రేమ కథతో వస్తున్నారు. నేను మంచి కథ కోసం చూస్తున్నప్పుడు ఈ కథ విన్నాను నేను కచ్చితంగా చెప్పాల్సిన కథ అనిపించింది. టీం కూడా చాలా మంచి టీం అనూప్ రూబెన్స్ సంగీతం అందిస్తున్నారు. అనూప్ రూబెన్స్ గారు ఇప్పటివరకు ఎంత మంచి సంగీతం ఇచ్చారో మనకు తెలుసు. ఆయన నా సినిమాకి సంగీతం అందించడం నా అదృష్టం. మా నిర్మాత హరిబాబు గారు ఇది మొదటి సినిమానే అయినా ఆయన చాలా కాలం ఇక్కడ ఉంటారని నాకు అనిపించింది. సినిమా కోసం ఏమైనా చేయడానికి సిద్ధమైన నిర్మాతలతో సినిమా చేయడం చాలా బాగుంటుంది. సినిమాటోగ్రాఫర్ సురేష్ ఎడిటర్ వరప్రసాద్ గారు ఇలా చెప్పుకుంటూ పోతే మంచి టీం సెట్ అయింది అన్నారు.

# ‘ఏ రోజైతే చూశానో నిన్ను’

మహేష్ బాబు, నాగార్జున, రవితేజ వంటి ప్రముఖ కథానాయకులతో ఎన్నో విజయవంతమైన సినిమాలను అందించిన ఇనావర్స్ సినిమా ఫ్యాక్టరీ మరియు రాస్ర ఎంటర్ టైన్మంట్ సంయుక్తంగా రూపొందిస్తున్నా నూతన చిత్రం ‘ఏ రోజైతే చూశానో నిన్ను’. ఈ చిత్రం ద్వారా ఇద్దరు బాల నటులు నూతన నాయకానాయికలు పరిచయమవుతుండటం విశేషం.స్క్రీన్ ప్లే మరియు విజువల్ ఎఫెక్ట్స్ లో సుపరిచితుడైన రాజు బొనగాని దర్శకత్వంలో తెరకెక్కుతోన్న ‘ఏ రోజైతే చూశానో నిన్ను’ చిత్రం ద్వారా చెక్, బుర్రకథ, రంగ రంగ వైభవంగా వంటి సినిమాల్లో చైల్డ్ హీరోగా నటించి మెప్పించిన భరత్ రామ్ హీరోగా పరిచయమవుతున్నాడు. అలాగే ఈ చిత్రం ద్వారా ఒక యువ ప్రతిభావంతురాలను హీరోయిన్ గా పరిచయం చేస్తున్నారు.చార్లీ 777, జాగ్వార్ లాంటి పలు కన్నడ చిత్రాల్లో నటించి బాలనటిగా మంచి గుర్తింపు తెచ్చుకున్న ఐశ్వర్య గౌడ ‘ఏ రోజైతే చూశానో నిన్ను’ చిత్రం ద్వారా తెలుగు తెరకు హీరోయిన్ గా పరిచయమవుతోంది. ఈ విషయాన్ని తాజాగా నిర్మాతలు అధికారికంగా ప్రకటించారు. ఈ డిసెంబర్ నెలలోనే ‘ఏ రోజైతే చూశానో నిన్ను’ షూటింగ్ ప్రారంభం కానుంది. భరత్ రామ్, ఐశ్వర్య గౌడ లను హీరోహీరోయిన్లుగా పరిచయం చేస్తూ రూపొందిస్తున్న ఈ చిత్రం, అన్ని వర్గాల ప్రేక్షకులు మెచ్చేలా ఉంటుందని చిత్ర బృందం తెలిపింది. ఈ చిత్రానికి సంబంధించిన మరిన్ని వివరాలను త్వరలో వెల్లడించనున్నారు.



## రిలీజ్‌కు సిద్ధమైన "డ్రింకర్ సాయి"

ధర్మ, ఐశ్వర్య శర్మ హీరో హీరోయిన్లుగా నటిస్తున్న సినిమా "డ్రింకర్ సాయి". బ్రాండ్ ఆఫ్ బ్యాడ్ బాయ్స్ అనేది ఈ చిత్ర ట్యాగ్ లైన్. ఈ చిత్రాన్ని ఎవరెస్ట్ సినిమాస్, స్మార్ట్ స్క్రీన్ ఎంటర్ టైన్ మెంట్స్ బ్యానర్స్ పై బసవరాజు శ్రీనివాస్, ఇస్మాయిల్ షేక్, బసవరాజు లహరిధర్ నిర్మిస్తున్నారు. కొన్ని వాస్తవ ఘటనల ఆధారంగా దర్శకుడు కిరణ్ తిరుమలశెట్టి ఈ చిత్రాన్ని రూపొందిస్తున్నారు. గురువారం "డ్రింకర్ సాయి" సినిమా రిలీజ్ డేట్ ను మూవీ మేకర్స్ అనౌన్స్ చేశారు. ఈ నెల 27న ఈ చిత్రాన్ని గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు తీసుకొస్తున్నట్లు ప్రకటించారు. "డ్రింకర్ సాయి" టీజర్ తో పాటు రీసెంట్ గా రిలీజ్ చేసిన 'బాగి బాగి..' లిరికల్ సాంగ్ కు హ్యూజ్ రెస్పాన్స్ వస్తోంది. "డ్రింకర్ సాయి" సినిమా యూత్ ఫుల్ లవ్ ఎంటర్ టైనర్ గా ప్రేక్షకుల్లో మంచి బజ్ క్రియేట్ చేస్తోంది.

నటీనటులు - ధర్మ, ఐశ్వర్య శర్మ, పోసాని కృష్ణమురళి, శ్రీకాంత్ అయ్యంగార్, సమీర్, ఎస్ఎస్ కాంచి, భద్రం, కిర్రాక్ సీత, రీతు చౌదరి, ఫన్ బకెట్ రాజేశ్, రాజ ప్రజ్వల్, తదితరులు. .టెక్నికల్ టీమ్. కాస్ట్యూమ్ డిజైనర్స్ - ఎస్ఎం రసూల్, జోగు బిందు శ్రీ, ఎస్ఎఫ్ఎక్స్ - రఘు, వీఎఫ్ఎక్స్ - సుమరం రెడ్డి.ఎన్, ఆర్ట్ - లావణ్య వేములపల్లి, కొరియోగ్రఫీ - భాను, మోయిన్, డీవోపీ - ప్రశాంత్ అంకిరెడ్డి, ఎడిటింగ్ - మార్తాండ్ కె వెంకటేష్, లైన్ ప్రొడ్యూసర్ - లక్ష్మీ మురారి, మ్యూజిక్ - శ్రీ వసంత్

# ఓటిటి యవనికపై లగ్గం విజయబావుటా..

సుబిషి ఎంటర్టైన్మెంట్స్ నిర్మించిన లగ్గం ఓటిటి లో విడుదలై పది రోజులు అవుతున్నా లగ్గం సందడి తగ్గలేదు. రెండు మనసులు ముడి పడడమే "లగ్గం" అంటే.. అనే థీమ్ తో వచ్చిన ఈ చిత్రం ఆహా, అమెజాన్ ప్రైమ్ లో టాప్ లో ట్రెండ్ అవుతోంది. తమ పెళ్లి క్యాసెట్ చూసుకున్నంత మురిపెంగా, సంబరంగా ప్రేక్షకులు ఈ చిత్రాన్ని చూస్తున్నారు. తడి ఆరని కన్నులతో తమ స్పందనల్ని సోషల్ మీడియా వేదికల మీద పంచుకుంటున్నారు. తెలంగాణ నేపథ్యంలో చెప్పిన ప్రతి తెలుగింటి కథ "లగ్గం".. అంటూ నీరాజనాలు పడుతున్నారు. ప్రవాసాంధ్రులైతే మరొక "పెళ్లి పుస్తకం" అని చెబుతున్నారు. ఈ స్పందనలన్నీ చూశాక.. "ఇదిగాక సౌభాగ్య మిదిగాక తపము మఱియిదిగాక వైభవం బిఁక నొకటి కలదా.." అనే అన్నమాచార్యుని ఆనందమే చిత్రబృందానిది. OTT లో హిట్ అయినా సందర్భంగా ఈరోజు రామానాయుడు స్టూడియోలో నటకిరిటి రాజేంద్రప్రసాద్, చిత్ర రచయిత & దర్శకుడు రమేశ్ చెప్పాల, చరణ్ అర్జున్, ఎడిటర్ నాగేశ్వర్ రెడ్డి, రచ్చ రవి, వడ్లమాని, వివా రెడ్డి ఇంకా ఈ చిత్రంలో నటించిన నటీనటులు, సాంకేతిక నిపుణులు పాల్గొని కేక్ కట్ చేసి విజయోత్సవాలు జరుపుకున్నారు. దర్శకుడు మాట్లాడుతూ "లగ్గం సినిమా నాకు దర్శకుడిగా మంచి గుర్తింపు తీసుకొచ్చింది. అన్ని వర్గాల ప్రేక్షకుల నుంచి అభినందనలు వస్తున్నాయి. ఇంకా చూడని వాళ్ళు అమెజాన్,ఆహాలో గాని తప్పకుండా చూడండి." అన్నారు. రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ" థియేటర్లో మంచి టాక్ తెచ్చుకున్న లగ్గం చిత్రం ఓటీటీలో నెంబర్ వన్ ట్రేండింగ్ లో ఉండడం సంతోషంగా ఉంది. "అన్నారు. ఈ చిత్రానికి కథ - మాటలు - స్క్రీన్ ప్లే- దర్శకత్వం రమేశ్ చెప్పాల, నిర్మాత: వేణుగోపాల్ రెడ్డి, నేపథ్య సంగీతం: మణిశర్మ, కెమెరామెన్: బాల్ రెడ్డి. సంగీతం:చరణ్ అర్జున్. ఎడిటర్: బొంతల నాగేశ్వర రెడ్డి. కొరియోగ్రఫీ: అజయ్ శివశంకర్.

రిపోర్టర్స్ కావలెను V3 NEWS లక్ష్యం సమాజహితం తెలుగు దినపత్రిక విశ్వంభర అక్షరం సాక్షిగా...
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో జిల్లాల వారిగా
V3 న్యూస్ ఛానల్ & విశ్వంభర తెలుగు దిన పత్రికలో
పనిచేయుటకు స్టాఫ్ రిపోర్టర్లు, మండల రిపోర్టర్స్,
కెమెరామెన్స్, సబ్-ఎడిటర్లు, మార్కెటింగ్ ఎక్జిక్యూటివ్స్ కావలెను.
Wanted Reporters & Marketing Executives
Contact: 9441222429 | 8885402108

Edited, Printed, Published & Owned by Dr. KACHAM SATYANARAYANA. Printed at DVM Multi Colour Offset Printers, Dilsukhnagar, Hyderabad - 500060. Telangana. Published at #204, 2nd Floor, Badam Complex, Opp. Metro Pillar No. 1560, Chaitanyapuri X Road, Hyderabad - 500060. Telangana.EDITOR: Dr. KACHAM SATYANARAYANA. Cell: 9441222429 | Email: vishwambhara.daily@gmail.com